

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 36, పేజీలు : 10+6 వెల : 6.50


**తీహార్ జైలులో తొలిరోజు సిసోడియా**

**నాగాలాండ్, మేఘాలయ కొత్త సిఎంల ప్రమాణం**

2లో



## లిక్కర్ స్కాంలో పిళ్లై అరెస్టు

### వారం రోజులు ఇడి కస్టడీ

### తాను కవిత బినామీ అని ఒప్పుకున్న పిళ్లై

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ కేసుకు సంబంధించి 17వ నిందితుడుగా వున్న హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని ఇడి అధికారులు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అరెస్టు ≫2

### పారిశ్రామికంగా

# ఇక ఎపి ముందంజ

## విశాఖ గ్లోబల్ సమ్మిట్ సక్సెస్

### మంత్రులు, అధికారులను అభినందించిన సిఎం జగన్



మంగళవారం సిఎం జగన్‌ను సత్కరించిన మంత్రులు అమర్నాథ్, బుగ్గన తదితరులు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో భవిష్యత్తులో పారిశ్రామికరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలవడం ఖాయమని సిఎం జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల స్థాపనకు, ఐటి రంగ అభివృద్ధికి మనం తీసుకుంటున్న చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరంశాల పట్ల దేశ,విదేశీ పెట్టుబడుదారులు స్వచ్ఛంధంగా ఆకర్షితులవుతున్నారన్నారు. విశాఖ గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అనంతరం పారిశ్రామికీకరణ పరంగా రాష్ట్రంలో అత్యంత ఆశాజనక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మనం చిత్తశుద్ధితో చేసే కృషికి తగిన ఫలితం లభిస్తోందన్నారు. ఈ,నెల 3,4 తేదిల్లో గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రెండురోజుల్లో రూ.13,41లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. 378 అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు.6.09 లక్షల మంది ఉపాధి లభించనున్నదన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైన సందర్భంలో ఆయన ఇందుకు పరిపూర్ణ స్థాయిలో కృషి చేసిన మంత్రులు,అధికారులను మంగళవారం సిఎం జగన్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారంతా సమ్మిట్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన ముఖ్యమంత్రిని ఘనంగా సత్కరించారు. ఆయనతో సదస్సు విజయవంతమైన సంతోషాన్ని పంచుకున్నారు.

సిఎం జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు.ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతివారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలన్నారు. సదస్సు ఉద్దేశాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేషంగా ప్రచారం చేయడంలో వారికృషి అభినంద నీయమన్నారు. మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిం ≫2



మీడియాతో మాట్లాడుతున్న సజ్జల

### నెలాఖరులోగా

# బకాయిల చెల్లింపు

## ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ హామీ

### ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రుల కమిటీ భేటీ

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం మంచికబురు చెప్పింది. మార్చి 31లోగా బకాయిలన్ని చెల్లిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించింది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రుల కమిటీ సమావేశమైంది.ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ, మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ప్రభుత్వ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఆర్) చిరంజీవి చౌదరి పాల్గొన్నారు. ఉద్యోగులు ప్రతి నెల వేతనాలు,పెన్షనులు చెల్లింపు,తమ జీపీఎఫ్‌ఖాతాల్లో నిధుల జమ,సరెండర్‌లీవ్,పాత పెన్షన్ విధానం అమలు తదితరంశాలపై తమ డిమాండ్లు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసారు.తమ విషయంలో చులకన భావంతో వ్యవహరించవద్దని తెలిపారు.తమ డిమాండ్లకు ప్రత్యామ్నయ అన్వేషణలు వద్దని ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి అన్ని డిమాండ్లు అమలు చేయాలని కోరారు.

సచివాలయాల ఉద్యోగుల బదిలీలు వంటి అంశాలపై మంత్రుల కమిటీ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఉద్యోగ సంఘాల నేతలు వెంకట్రామిరెడ్డి బండి శ్రీనివాసరావు,బొప్పరాజు వెంకటశ్వర్లుతో పాటు ఇతర సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాలతో బేటీ అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో పెండింగ్ సమస్యలపై చర్చించామన్నారు. ఉద్యోగులంతాప్రభుత్వంలో భాగ ≫2

## సమ్మిట్‌తో పెరిగిన జగన్ ఇమేజ్: రోజా

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ బ్రాండ్ ఇమేజ్ ఎంటో విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో అర్థమైందని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జీఐఎస్ సక్సెస్‌తో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అయిందన్నారు. రాష్ట్రానికి రూ.13,41లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. 6లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయన్నారు.పారిశ్రామిక దిగ్గజాలు రావడాన్ని చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. టిడిపి4 గ్లోబెల్స్ ప్రచారానికి ఈ సమ్మిట్‌తో సమాధానమిచ్చా మన్నారు. పర్యాటక శాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులు కోసం ఎంఒయూలు చేసామన్నారు. గ్రౌండింగ్ చేయడానికి రెండు కమిటీలు ఏర్పాటు చేసామన్నారు. పారిశ్రామిక దిగ్గజాలు రావడం ఈ ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్‌కి నిదర్శనం అన్నారు. అంబానీ, అదాని, దాల్మియా, జిందాల్ వంటి నేతలు సిఎం జగన్ పాలన గురించి చెప్పారు. సిఎం జగన్ పట్ల ఎంత విశ్వాసం ఉందో ఈ సమ్మిట్‌తో ≫2



## లోకేష్‌ను కలిసిన వంగవీటి రాధ

**కలికిరి, మార్చి 7 ప్రభాతవార్త :** పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో పాదయాత్ర నిర్వహిస్తున్న నారాలోకేష్‌ను విజయవాడకు చెందిన టిడిపి నాయకుడు వంగవీటిరాధ కలిశారు. కలికిరిలో నారాలోకేష్‌తో ప్రత్యేకంగా సమావేశమై కలికిరి నుండి చింతపర్తి వరకు మంగళవారం జరిగిన యువగళం పాదయాత్రలో నారాలోకేష్ వెంట పాల్గొన్నారు. వంటవీటి రాధ విజయవాడలో వైఎస్సార్సీ పార్టీలో చేరుతారని ఊహాగానాలు చర్చలు జరుగుతున్న తరుణంలో వంగవీటి రాధ కలికిరి మండలానికి వచ్చి యువగళం పాదయాత్రలో నారాలోకేష్‌ను కలవడంతో వంగవీటి రాధ వైఎస్సార్సీకి వెళతారన్న ప్రచారానికి ముగింపు పలికినట్లు అయ్యిందని పలువురు రాజకీయ నాయకులు, టిడిపి సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా నారా లోకేష్‌తో గంటపాటు చర్చలు జరిపి పాదయాత్రలో తరచూ పాల్గొంటానని వంగవీటి రాధ తెలిపారు.


MARUTI SUZUKI ARENA

Celebrate the festival of colours with joy.

*This Holi, drive home your favourite Maruti Suzuki Arena car with special festive offers.*




WAGONR SAVE UP TO ₹59 000* | SWIFT SAVE UP TO ₹44 100*

Scan to know more. SMART FINANCE AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION • Pre-approved loans • Multiple financiers • Custom generated loans • Loan status tracking

WAGONR SWIFT

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and corporate/ISL offer (wherever applicable). Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.



ముఖ్యమంత్రిగా ప్రాణం చేసినరియోను అభినందిస్తున్న ప్రధాని మోడీ

# నాగాలాండ్ సిఎంగా రియో ప్రమాణం

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, జెపి నడ్డా

**కోహిమా, మార్చి 7:** నాగాలాండ్ ముఖ్యమంత్రిగా ఎన్‌డిపిపి నేత నీఫియు రియో మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణం చేయడం ఇది ఐదోసారి. ఉపముఖ్యమంత్రులుగా టిఆర్ జెలియాంగ్ (ఎన్‌డిపిపి), యాన్‌తుంగో పాటన్(బిజెపి) ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర బిజెపి చీఫ్ టెమ్‌జెన్ ఇమ్నా అలోంగ్, నాగాలాండ్‌లో తొలిసారిగా ఎన్నికైన ఇద్దరు మహిళల్లో ఒకరైన సల్హౌతుయోనువో క్రూసేకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కోహిమాలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, అసోం సిఎం హిమంతబిశ్వశర్మ, నాగాలాండ్ గవర్నర్ గణేశన్ పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి, బిజెపి కూటమికి 37 స్థానాలు వచ్చాయి. ఆ రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాల సంఖ్య 60.

# తీహార్ జైలులో తొలిరోజు సిసోడియా

## సీనియర్ సిటిజన్స్ సెల్‌లో ఏర్పాటు

## పొరుగునే కరడుగట్టిన నేరస్తుల సెల్

**న్యూఢిల్లీ, మార్చి 7:** లిక్కర్ కుంభకోణంలో అరెస్టుచేసిన ఢిల్లీ మాజీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియాను తీహార్‌జైలులోని సీనియర్‌సిటిజన్ విభాగంలో ఉంచారు. 51 ఏళ్ల ఆప్ సీనియర్ నాయకుడు ఉన్న సెల్ పొరుగుననే కరుడుగట్టిన నేరస్తుల సెల్‌కూడా ఉందని తెలిందు. అయితే ఆయన్ను ఉంచిన సెల్‌ను 24 గంటలపాటు సిసిటివి నిఘాలో ఉంచారు. తీహార్ ఒకటో నెంబరు జైలులోని తొమ్మిదోనంబరు వార్డులో సిసిటివిలు దండిగా ఉన్న సెల్‌లో ఉంచారు. సమీపభవిష్యత్తులో ఆయన తన సెల్‌లో మరొకరిని కూడా జతచేస్తామని అన్నారు. అదేవార్డులో కొందరు కరడుగట్టిన నేరస్తులు కూడా ఉన్నారని ఆప్ నేతలు ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నమే మనీష్‌ను తీహార్‌జైలుకు తీసుకువచ్చారు. కొన్ని వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయన్ను సెల్‌కు తరలించారు. ఆయనకు స్పర్శ్‌కిట్‌ను అందచేసారు. ఆ కిట్‌లో టూత్‌పేస్టు, సోప్, టూత్‌బ్రష్ ఇతర రోజువారి అవసరాల ఉత్పత్తులు మాత్రమే ఉంటాయి. జైలులో మొదటిరోజు దినచర్యప్రకారం రాత్రి ఏడున్నర గంటలకు సిసోడియాకు చపాతి, అన్నం, ఆలూ క్రరీని అందించినట్లు జైలు అధికారులు తెలిపారు. జైలు నిబంధనావళిప్రకారం సిసోడియా ప్రస్తుతం విచారణ ఖైదీగానే కొనసాగుతారని, ఆయన తన వ్యక్తిగత దుస్తులు ధరించవచ్చని, మొదటిరోజు ఆయనకు అదనపు దుస్తులు కూడా అందచేసామన్నారు. సిసోడియా కుటుంబం కూడా ఆయన వ్యక్తిగత దుస్తులను తీసుకువచ్చి అందచేస్తామన్నారని తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు కూడా ఆయన్ను సంప్రదించవచ్చున్నారు. అయితే ఇడి అధికారులు తీహార్‌జైలులోనే ఢిల్లీ ఎక్సైజ్‌కేసుకు సంబంధించి ఆయన్ను మరోసారి విచారించారు. సిబిఐ అధికారులకు చెప్పిన మెడికో లీగల్‌కౌన్సిల్ ఇచ్చినవిధంగా మందులు కూడా తీసుకోవచ్చని అలాగే రెండుజతల కళ్లజోళ్లు, ఒక డెరీ, పెన్ను, గీతా పుస్తకాన్ని కూడా తీసుకెళ్లవచ్చని అధికారులు చెప్పారు. అలాగే సిసోడియాను విపాసన సెల్‌లో ఉంచాలని దీనివల్ల ధ్యానానికివీలుకలుగుతుందని కోర్టుసైతం అధికారులను ఆదేశించింది.

# ఇక ఏపి ముందంజ

≫ చాలన్నారు. విశ్వనగరంగా విశాఖ త్వరలోనే గుర్తింపులోకి వస్తుందన్నారు. ఈ సదస్సుపై సైతం కట్టు కథలు అల్లడానికి ప్రయత్నించిన విపక్షాలు, వాటి అనుకూల మాధ్యమాలు భంగపడ్డాయన్నారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో చేయలేని పనులు తాము చేసామన్నారు. మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలెవెన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా.జి. సృజన, ఎపి హై గ్రేడ్ స్టీల్స్ లిమిటెడ్ ఎండీ ఎస్, షన్మోహన్ పాల్గొన్నారు.

**మార్చి, ఏప్రిల్ నెలల్లో ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు అమలు తేదీలు**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సిఎంవో, అర్థికశాఖ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలు, మార్చి, ఏప్రిల్ నెలలో చేపట్టాల్సి కార్యక్రమాలు, అమలు చేయాల్సిన పథకాల తేదీలు ఖరారు చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగ నిలిచిన పలు కార్యక్రమాల తేది నిర్ణయించినందున తదనుగుణంగా సన్నాహకాలు ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఎన్నికల కోడ్‌తో సంబంధం లేని కారణంగా మార్చి 10 నుంచి మధ్యాహ్న భోజనంలో రాగి జావను అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మార్చి14 నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్‌ను అనుసరించి నిర్ణయం తీసుకున్నారు. బిఎసిలో సమావేశాల షెడ్యూలు ఖరారు చేస్తారు. మార్చి18న సంపూర్ణ ఫీజురీఎంబర్స్‌మెంట్ పథకం, జగనన్న విద్యాదీవెన లబ్దిదారుల ఖాతాల్లోకి డిబిటి పద్దతిలో నగదు జమచేస్తారు. మార్చి22 న ఉగాది రోజున ఉత్తమ సేవలందించిన వాలంటీర్ల పేర్లను ప్రకటిస్తారు. వీరికి ఏప్రిల్ 10న అవార్డులు, రివార్డులు ఇస్తారు. మార్చి23న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మార్చి25నుంచి వైఎస్సార్ ఆసరా, ఏప్రిల్5 వరకు కొనసాగనున్న కార్యక్రమం. మార్చి31 జగనన్న వసతి దీవెన, ఏప్రిల్ 6న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తారు. ఏప్రిల్ 10న వాలంటీర్లకు సన్మానం చేస్తారు. ఏప్రిల్ 18 ఇబిసి నేస్తం అమలు చేస్తారు. ఈ సమావేశంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన విధానాలు, ఆర్థిక ప్రణాళికలో ప్రతిపాదనలు తదితరంశాలపై సమగ్రంగా చర్చించారు.

## సిఎంకు చిరుధాన్యాల చిత్రపటాన్ని

# బహూకరించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి చిరుధాన్యాలతో ఉపయోగించి తయారుచేసిన చిత్రపటాన్ని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బహుకరించారు. ఇన్వెస్ట్మెంట్ సమిట్ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంత్రి గుడివాడ అమర్నాథ్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా విశాఖ నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ సిరిధాన్యాలను ఉపయోగించి తయారుచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని మంత్రి బహుకరించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ని యూఎన్‌ఓ ప్రకటించిందని దీన్ని పురస్కరించుకొని తీర్చిదిద్దిన ఈ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తిగా తిలకించి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్, పరిశ్రమల శాఖ కమిషనర్ జి సృజన ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, మార్చి7 ,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ట్విటరు వేదికగా ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సంక్షేమ. అభివృద్ధిరంగాల్లో మహిళలే అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. వారికి ఆరోగ్య భద్రతను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దిశచట్టాన్ని చేపట్టిందన్నారు. ఈ పరిధిలోని యాప్‌ను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు వీలుగా పలు సాంకేతికంశాలను చేర్చినట్లు తెలిపారు. మహిళలకు రక్షణ కల్పించడంతో పాటుగా వారు సామాజిక, ఆర్థిక రంగాల్లో నిలద్రొక్కునేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందాన్నారు. రాజకీయాల్లో 50శాతం ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు. స్దానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు. మహిళ అభ్యున్నతికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



సంగ్మా ప్రమాణోత్సవానికి హాజరైన ప్రధాని మోడీ

# మేఘాలయలో కొలువుతీరిన సంగ్మా సర్కార్

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా

**షిల్లాంగ్, మార్చి 7:** మేఘాలయలోనూ కొత్త సర్కార్ మంగళవారం కొలువుతీరింది. ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) చీఫ్ కాన్రాడ్ సంగ్మా ప్రమాణస్వీకారం చేశారు. షిల్లాంగ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు. కాన్రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది రెండోసారి. సంగ్మా మంత్రివర్గంలో ఎన్‌పిపికి చెందిన ప్రెస్టోన్ టిన్‌సాంగ్, ఎస్.ధర్‌లు ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. బిజెపికి చెందిన అలెగ్జాండర్ లాలూహెక్, యుడిపికి చెందిన పాల్ లింగ్డో, కిర్మెన్‌షిల్లా, హెచ్‌ఎస్‌పిడిపికి చెందిన షక్లియార్ వార్జ్రీ మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో ఆ రాష్ట్ర గవర్నర్ ఫాగు చౌహాన్ ప్రమాణం చేయించారు. 60 స్థానాలున్న మేఘాలయలో సంగ్మా పార్టీ ఎన్‌పిపి 26 స్థానాల్లో గెలవగా, 2 స్థానాలున్న బిజెపి, ఇద్దరు స్వతంత్రులు, 11 స్థానాలున్న యుడిపి, 2 స్థానాలున్న పిడిఎఫ్, హెచ్‌ఎస్‌పిడిపికి చెందిన ఇద్దరు సభ్యులు ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.

# జగన్ ఇమేజ్: రోజా

≫ అర్ధమైంది. మా టూరిజం శాఖలో ఎంఒయులు గ్రౌండ్ చేయడానికి రెండు కమిటీలు వేసామన్నారు. పర్యాటక శాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడుల కోసం ఎంఒయూలు చేసామన్నారు. ఓబేరాయ్ లాంటి సంస్థలు పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారన్నారు. ఏ నాడైనా ఇంత గొప్ప పారిశ్రామిక వెత్తలు చంద్రబాబు హయంలో సమ్మిట్‌లకు వచ్చారా? చంద్రబాబుకి చేతకానిది సిఎం జగన్ చేసి చూపించారు. సిఎం జగన్ క్రేజ్ ఎలా ఉంటుందో చంద్రబాబుకి అర్ధమైందన్నారు.

# ఎయిర్‌పోర్టులోనే పెర్ల్‌గ్రూప్ అధినేత హార్‌చంద్‌సింగ్ గిల్ అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 7:** కేంద్ర దర్యాప్తుసంస్థ జరుపుతున్న ఆకస్మికసోదాలు, దాడులు పారిశ్రామికవేత్తలను భయకంపితులనుచేస్తున్నాయి. పైగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే వివిధ దేశాలతో చేసుకున్న నేరస్తుల అప్పగింత కార్యక్రమంకింద విదేశాల్లో తలదాచుకున్న నిందితులను కూడా రప్పించేయత్నాలు ముమ్మరంచేయడంతో ఇపుడు ఎగవేతలు కొంత మేర కట్టడి అయినట్లే కనిపిస్తోంది. ఇందులోభాగంగానే ఫిజిలో తలదాచుకున్న పెర్ల్‌గ్రూపన అధినేత హార్‌చంద్‌సింగ్ గిల్‌ను సిబిఐ అధికారులు ఎయిర్‌పోర్టులోనే అరెస్టుచేసారు. కోట్లాదిరూపాయల ఉమ్మడి చిట్‌ఫండ్ కుంభకోణం నేపథ్యంలో గిల్ అరెస్టు అనివార్యం అవుతోంది. గిల్‌ను ఫిజీనుంచి సోమవారంరోజునే రప్పించారు. ఆపరేషన్ త్రిశూల్‌కింద ఆర్చిపెలాగోనుంచి తీసుకురాగానే సిబిఐ ఎయిర్‌పోర్టునుంచే నేరుగా తన అధీనంలోకి తీసుకుంది. సిబిఐ మొత్తం విదేశాల్లో తలదాచుకుంటున్న 30 మంది ఆర్థికనేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు ఫోకస్‌పెంచింది.

# బకాయిలు చెల్లింపు

≫ మన్నారు. ఉద్యోగుల సంక్షేమ కోసం ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామన్నారు. సుమారు రూ.3వేల కోట్ల మేర బకాయిల చెల్లింపులు ఈ నెలాఖరులోగా చెల్లిస్తామన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని నిర్ణయించామన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఉద్యోగులకు చెందిన పెండింగ్ క్లెయిమ్స్ మార్చి 31 నాటికి క్లియర్ చేస్తామన్నారు. ఉద్యోగుల .జీపీఎఫ్ బకాయిలు మార్చి31 లోపల చెల్లిస్తామన్నారు. అందరి ఉద్యోగులకు సంబంధించిన చెల్లింపులు చేస్తామన్నారు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, మెడికల్ ఎరియర్స్ అన్ని మార్చి 31 నాటికి క్లియర్ చేస్తామని వివరించారు.

# లిక్కర్ స్కాంలో పిళ్లై అరెస్టు

≫ చేశారు. మంగళవారం మధ్యాహ్నం పిళ్లైను ఇడి అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి వారం రోజుల కస్టడీకి కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఇదే సమయంలో ఈ కేసులో ఇడి అధికారులు పిళ్లై అరెస్టుకు సంబంధించి కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కవిత పేరును మరోసారి ప్రస్తావించారు. తాను కవితకు బినామిగా వున్నట్లు పిళ్లై అంగీకరించాడని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ అధికారుల అరెస్టుల పర్వం కొనసాగుతూనే వుంది, ఈ కేసుకు సంబంధించి ఇటీవలే ఎపికి చెందిన వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీ నివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిని ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఓవైపు రాఘవ రెడ్డి విచారణ కొనసాగుతుండగానే సోమవారం రాత్రి ఇడి అధికారులు హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లైని సుదీర్ఘ విచారణ తరువాత అరెస్టు చేశారు. ఇప్పటి వరకు పలు దఫాలుగా 39 సార్లు పిళ్లైను ఇడి అధికారులు విచారించగా సోమవారం సాయంత్రం 40వ సారి విచారణకు పిలిచి అర్ధరాత్రి సమయంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం వెంటవెంటనే చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఇడి అధికారులు భారీ భద్రత మధ్య పిళ్లైని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం పిళ్లై అరెస్టుకు సంబంధించిన రిమాండు రిపోర్టును కోర్టుకు సమర్పించి ఈ కేసులో అతన్ని మరింతగా విచారించాల్సి వున్నందున వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. కాగా పిళ్లై అరెస్టుకు సంబంధించి ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన 17 పేజీల రిమాండు రిపోర్టులో అనేక సంచలన విషయాలను వెల్లడించారు. బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏ కవితకు పిళ్లై బినామీగా వున్నాడని, ఈ విషయాన్ని అ తను అంగీకరించాడని అందులో ఈడీ అధికారులు వివరించారు. ఇండో స్పిరిట్ కంపె నీలో పిళ్లై భాగస్వామిగా వున్నాడని, ఢిల్లీ రాష్ట్ర లిక్కర్ పాలసీకి సంబంధించి జ రిగిన అన్ని సమావేశాల్లో అతను పాల్గొన్నాడని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కంపెనీలో పిళ్లై 3.5 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టినట్లు కాగితాలపై వుందని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఇలా చేయడం కవిత ఆదేశాల మేరకే జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. ఇందుకుగానూ ఈ స్కాంలో పిళ్లైకి కో టి రూపాయల నజరానాగా అందిందని ఈడీ అధికారులు తెలిపారు. నేరపూరిత ధన ప్రవాహం గురించి పిళ్లైని మరింతగా విచారించాల్సి వుందని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో హవాలా ద్వారా డబ్బుల పంపిణీ జరిగినట్లు తేలినందున ఈ కోణంలోనూ పిళ్లైని విచారించాల్సి వుందని ఇడి అధికారులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో తాను కవిత ప్రతినిధిగా వున్నట్లు పిళ్లై గతంలో అనేకసార్లు వెల్లడించాడని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. తాను కవిత ఆదేశాల మేరకే లిక్కర్ స్కాంలో పనిచేశానని పిళ్లై చెప్పినట్లు ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు సమీర్ మహేంద్రుతో కలిసి పిళ్లై సమావేశాలకు హాజరయ్యాడని, గోరంట్ల బుచ్చిబాబుతో పిళ్లై వాట్సాప్ చాట్‌లు నిర్వహించాడని ఇడి అధికారులు రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో కీలకమైన సౌత్ గ్రూప్ చెల్లించిన వంద కోట్ల రూపాయల కిక్ బ్యాక్ నిధుల పంపిణీలో పిళ్లై ప్రధాన పాత్ర వహించాడని ఇడి అధికారులు తెలిపారు. ఈ నిధులు ఆప్ నేతలకు అందిందని తమ విచారణలో తేలిందని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో బుచ్చిబాబు, పిళ్లైని ఏకకాలంలో విచారించాల్సిన అవసరం వుం దని రిమాండు రిపోర్టులో ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లైని ఇంతకు ముందు 39 రోజుల పాటు విచారణ జరిపినా అనేక విషయాలకు సంబంధించి అతను దాటవేత సమాధానాలు చెప్పాడని, తప్పించుకునే యత్నం చేశాడని ఇడి అధికారులు తెలిపారు. ఇడి అధికారుల రిమాండు రిపోర్టు సమర్పణ సమయంలో పిళ్లై తరపు న్యాయవాది కూడా కోర్టులో హాజరై తన వాదనలను వినిపించారు. పిళ్లై అరెస్టు పూర్తిగా అక్రమమని, ఇడి అధికారులు చెబుతున్నదంతా అబద్ధమని న్యాయవాది తెలిపారు. ఇడి అధికారుల విచారణకు తన క్లయింట్ పూర్తిగా సహకరించాడని, వీటిని రికార్డు కూడా చేశారని, ఇప్పుడు సహకరించలేదనడం నిజంకాదని పిళ్లై తరపు న్యాయ వాది తెలిపారు. తన క్లయింట్ థైరాయిడ్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్య లతో బాధపడుతున్నాడని, వైద్యం అందించాలని న్యాయవాది కోరారు. ఈ విషయంలో రౌస్ అవెన్యూ కోర్టు జోక్యం చేసుకుంటూ పిళ్లై అరెస్టులో ఎందుకు ఆలస్యం అయిందని ఇడిని ప్రశ్నించింది. ఈ ఆలస్యం కావాలని జరిగిందా..? మరేదైనా కారణం వుందా..? అని కోర్టు ప్రశ్నించింది. దీనికి ఇడి అధికారులు సమాధానం ఇస్తూ ఈ కేసులో పిళ్లై లావాదేవీలకు సంబంధించిన సాక్షాలు తమకు అందడంలో ఆలస్యం అయ్యిందని, ఈ కారణంతోనే పిళ్లై అరెస్టు జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లై నేరం చేసినట్లు ఆధారాలు వున్నట్లు తేలితే వెంటనే అరెస్టు చేయకుండా విచారణకు రోజుల తరబడి పిలవడం ఎందుకని కోర్టు ప్రశ్నించింది. పిళ్లైకి వైద్య సేవలు అందించాలని, న్యాయవా దులతో పాటు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతించాలని ఈడీ అధికారులను కోర్టు ఆదేశించింది. దీంతో పాటు భార్య, బావమరిదిని కలిసేందుకు కూడా కోర్టు అనుమతించింది. ఇదే సమయ ంలో పిళ్లై విచారణను పూర్తిగా వీడియో రికార్డు చేయాలని కోర్టు ఆదేశించింది. పిళ్లై అరెస్టుతో లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన వారి సంఖ్య 11కు చేరింది. కాగా లిక్కర్ స్కాంలో హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్టు తరువాత చోటుచేసు కున్న పరిణామాల నేపథ్యంలో ఈ కేసులో తెలంగాణకు చెందిన మ రింత మంది అరెస్టయ్యే వీలుందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ కేసులో అరెస్టయిన వారిలో తెలంగాణకు చెందిన వారే ఎక్కువగా వుండడం గమనార్హం. అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్‌చంద్రా రెడ్డిలు అరెస్టవగా వీరితో కలిసి గోల్‌మాల్ నిర్వహించిన ఢిల్లీ వాసులు సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్‌లు కూడా అరెస్టవడం తెలిసిందే. కాగా ఇంతకు ముందు పిళ్లైకి సంబంధించి నగర శివార్లలోని వట్టినాగులపల్లిలో గల 2.2 కోట్ల రూపాయల విలువైన భూమిని ఈడీ జప్తు చేసింది. ఆయన కార్యాలయంలో, ఇంట్లో అనేకసార్లు సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున పత్రాలను జప్తు చేసింది. పిళ్లై అరెస్టు సందర్భంగా ఈడీ అధికారులు బిఆర్‌ఎస్ ఎం ఎల్‌సి కవిత పేరును ప్రస్తావించడం గమనార్హం.

**వారం - వర్జ్యం**

**8-3-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర

పాద్యమి రా.07-03; ఉత్తర తె.03-54

వర్జ్యం ఉ.09-50 ల 11-33

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

**వార్తాఫలం**

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. స్త్రీలకు ఖర్చులధికం.

**వృషభం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

**సింహం:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**తుల:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు స్వల్ప సమస్యలుంటాయి.

**మీనం:** కొత్త రుణాలు చేసి పాత రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:07/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 177736
2nd Prize Rs.7000/- 30290
3rd Prize Rs.3500/-
13032 13618 36507 39668 47524
48584 52634 61568 65867 70200
4th Prize Rs.200/-
0042 0790 0969 2296 2914 2921 5722
5782 6451 9201
5th Prize Rs.100/-
0116 0372 1331 5633 7063 7551 7970
8296 8502 9184
6th Prize Rs.50/-
0169 1517 2908 4206 6079 7735 8962
0192 1608 2930 4356 6153 7764 9063
0360 1679 2974 4403 6273 7865 9151
0387 1719 2975 4522 6372 7988 9214
0643 1962 3116 4642 6550 8029 9349
0725 2175 3191 4683 6574 8030 9588
0864 2297 3195 4736 6645 8061 9769
0949 2389 3202 4749 6749 8127 9812
1023 2484 3309 4765 6831 8396 9880
1094 2562 3327 4984 7003 8507 9998
1109 2677 3528 4985 7025 8643
1250 2687 3813 5112 7198 8708
1265 2750 3940 5292 7288 8806
1424 2836 3963 5959 7326 8918
1480 2846 4133 6051 7720 8919

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 649542
2nd Prize Rs.7000/- 38438
3rd Prize Rs.3500/-
09106 17066 18712 20993 26705
32720 38646 58613 62012 80694
4th Prize Rs.200/-
0005 3527 5150 6119 6175 6696 6716
6748 7569 9837
5th Prize Rs.100/-
0110 1638 3882 4016 4221 7046 7328
7770 7878 9625
6th Prize Rs.50/-
0012 2090 4245 5181 6219 7825 8904
0136 2133 4260 5189 6222 7975 9065
0168 2360 4263 5228 6291 7981 9154
0634 2543 4305 5251 6411 8001 9178
0711 2808 4391 5377 6415 8045 9190
0820 2974 4418 5416 6538 8066 9240
0824 3332 4421 5428 6688 8154 9243
1061 3361 4515 5523 6784 8320 9261
1192 3539 4609 5550 6965 8356 9355
1194 3634 4712 5716 6969 8529 9885
1206 3665 4713 5800 7142 8583
1725 3766 4740 5853 7149 8676
1747 3919 4813 5885 7205 8774
1830 3945 4839 6184 7287 8857
1877 4206 5138 6212 7526 8890

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:07/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 412975
2nd Prize Rs.7000/- 11998
3rd Prize Rs.3500/-
01126 09574 15916 37683 49767
52131 66568 76009 90926 95503
4th Prize Rs.200/-
1541 2998 3497 3695 4629 4762 7160
7242 9023 9781
5th Prize Rs.100/-
1521 2339 3399 3600 6360 6479 7241
8254 9124 9702
6th Prize Rs.50/-
0138 1782 2967 3805 5404 6833 8588
0191 1800 3006 3861 5413 6965 8736
0234 1868 3036 3997 5560 7039 8973
0301 2006 3117 4211 5709 7167 8981
0354 2362 3125 4445 5726 7301 9266
0401 2383 3227 4489 5736 7415 9415
0419 2503 3230 4793 5737 7419 9433
0759 2508 3347 4860 5820 7936 9810
0812 2515 3427 5078 5920 8065 9828
1207 2627 3462 5109 6145 8222 9842
1244 2695 3504 5262 6167 8236
1267 2785 3615 5296 6226 8269
1444 2795 3666 5353 6228 8301
1454 2861 3760 5387 6343 8468
1780 2865 3804 5397 6561 8536

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 783398
2nd Prize Rs.7000/- 65666
3rd Prize Rs.3500/-
13319 15671 35988 37994 38263
42924 54142 55998 68625 98559
4th Prize Rs.200/-
3665 3832 4163 4576 4965 5082 6288
6694 7099 9438
5th Prize Rs.100/-
0188 0597 2965 3305 3668 3862 4275
6268 7410 9355
6th Prize Rs.50/-
0236 1347 2937 4482 6573 8154 9221
0277 1594 2997 4736 6652 8304 9241
0299 1828 3272 4829 6661 8780 9289
0337 1990 3275 5030 6863 8840 9337
0453 1992 3620 5089 7064 8859 9406
0535 2129 3870 5101 7170 8881 9762
0670 2188 3887 5155 7236 8883 9784
1086 2280 3936 5185 7265 8904 9851
1170 2343 4115 5492 7538 9048 9875
1243 2581 4168 5547 7619 9090 9984
1246 2654 4284 5561 7705 9091
1273 2830 4288 5627 7732 9112
1280 2845 4413 6419 7735 9129
1283 2849 4425 6475 7983 9132
1318 2928 4470 6558 8134 9173

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:07/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 539159
2nd Prize Rs.7000/- 89736
3rd Prize Rs.3500/-
07277 18714 25376 34881 47806
79937 81278 85259 91102 94278
4th Prize Rs.200/-
0093 1359 3281 3426 3894 5899 6487
7008 7184 8974
5th Prize Rs.100/-
0114 0116 0738 0871 3344 4134 4581
6586 6629 8559
6th Prize Rs.50/-
0052 1361 2857 3739 5314 7030 8624
0172 1457 2916 3750 5402 7049 8658
0468 1649 2964 3878 5428 7143 8865
0500 1682 3020 4037 5439 7320 8875
0582 1860 3067 4162 5445 7325 9207
0671 1959 3089 4412 5598 7364 9332
0688 2215 3197 4467 5897 7466 9378
0818 2255 3208 4574 5933 7538 9570
0945 2416 3222 4645 6078 7727 9606
0986 2557 3259 4878 6131 7978 9732
1083 2642 3303 4948 6365 8016
1135 2700 3368 4976 6497 8326
1207 2775 3410 5036 6511 8331
1270 2807 3664 5101 6742 8521
1323 2856 3696 5277 6958 8564

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 358247
2nd Prize Rs.7000/- 97613
3rd Prize Rs.3500/-
04793 18708 30604 44985 59109
73409 76784 78984 87954 90807
4th Prize Rs.200/-
0483 0986 1166 2356 3969 8208 8498
9477 9528 9843
5th Prize Rs.100/-
1159 1903 2448 2842 5120 6047 6959
7438 7669 8789
6th Prize Rs.50/-
0015 1720 3171 5209 6173 7505 9173
0116 1905 3248 5482 6223 7671 9205
0362 1958 3253 5530 6420 8166 9237
0502 1981 3330 5588 6482 8172 9362
0632 2061 3365 5596 6688 8218 9409
0767 2346 3598 5705 6696 8513 9468
0890 2410 3664 5708 6703 8543 9514
0944 2424 3783 5726 6711 8596 9620
1037 2669 3821 5733 6924 8693 9665
1142 2827 4188 5918 6946 8783 9746
1274 2957 4413 5935 7265 8828
1459 2982 4685 6033 7295 8894
1489 2990 4820 6049 7303 9051
1672 3000 5016 6075 7434 9133
1689 3152 5074 6114 7445 9172

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:07/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 354913
2nd Prize Rs.7000/- 17328
3rd Prize Rs.3500/-
04051 21357 29558 43331 46325
54517 64758 69910 74922 94960
4th Prize Rs.200/-
0531 0608 1224 1708 4813 5480 6105
6778 7638 8603
5th Prize Rs.100/-
0914 2372 3111 4232 4563 5034 5740
7618 7997 9196
6th Prize Rs.50/-
0044 1873 3355 4639 6293 7909 9388
0222 2052 3367 4658 6341 8081 9401
0332 2100 3607 4667 6425 8110 9568
0493 2297 3628 4999 6544 8125 9641
0748 2545 3638 5094 6776 8141 9663
1231 2571 3650 5369 6867 8251 9738
1253 2647 3743 5378 7016 8312 9750
1259 2769 3925 5496 7128 8343 9765
1276 2773 3936 5549 7361 8537 9945
1424 2860 3954 5624 7520 8662 9995
1505 2958 3986 5760 7606 8710
1512 3130 4255 5830 7688 8753
1553 3273 4283 5988 7708 8898
1695 3303 4323 6194 7721 9116
1870 3329 4409 6207 7861 9208

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 682803
2nd Prize Rs.7000/- 45220
3rd Prize Rs.3500/-
16901 19010 25628 54405 56642
61074 61248 76296 87665 90993
4th Prize Rs.200/-
2752 4649 4826 5363 6722 6928 7426
8179 8784 9921
5th Prize Rs.100/-
1469 2233 2682 3064 3230 5470 6802
7135 8249 8481
6th Prize Rs.50/-
0025 1398 2921 4364 6230 7441 9165
0052 1505 3013 4493 6232 7920 9315
0102 1610 3058 4496 6979 7976 9461
0139 1614 3168 4715 6998 8008 9499
0275 1725 3384 5024 7008 8079 9528
0531 1825 3390 5340 7100 8254 9620
0736 1927 3444 5357 7110 8255 9680
0791 2289 3710 5393 7174 8305 9699
0823 2409 3774 5504 7186 8330 9748
0916 2518 3801 5627 7187 8510 9924
1083 2568 3829 5652 7203 8580
1115 2614 3869 5694 7255 8825
1208 2728 4066 5931 7327 8874
1291 2822 4089 6053 7356 9114
1321 2881 4138 6113 7414 9127

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:07/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 448330
2nd Prize Rs.7000/- 37790
3rd Prize Rs.3500/-
03800 17227 21282 24874 26865
32207 36769 57739 65351 78811
4th Prize Rs.200/-
0471 0592 1028 5139 6755 7137 8053
8355 9656 9825
5th Prize Rs.100/-
0319 0758 1549 2172 2640 2855 2926
6300 6800 9492
6th Prize Rs.50/-
0000 1265 3175 4727 5952 7488 8731
0016 1303 3196 4789 6069 7510 9028
0024 1554 3240 4961 6172 7600 9278
0028 1765 3412 5095 6221 7695 9310
0114 1798 3533 5159 6234 7717 9402
0244 1866 3669 5176 6652 7782 9418
0428 2034 3881 5228 6712 7926 9508
0512 2176 3949 5321 6772 8012 9578
0734 2327 4031 5426 6799 8051 9780
0764 2523 4170 5470 7078 8069 9854
0907 2586 4208 5621 7263 8185
0950 2656 4255 5643 7291 8331
0967 2831 4341 5757 7300 8369
1005 2950 4475 5855 7357 8471
1247 3000 4526 5898 7440 8473

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 752448
2nd Prize Rs.7000/- 37371
3rd Prize Rs.3500/-
09102 22322 26127 27100 32105
35351 36216 48564 81807 96714
4th Prize Rs.200/-
0110 0720 0770 1485 1591 5192 5205
7049 7862 8551
5th Prize Rs.100/-
0041 1445 1903 3708 3820 6426 6792
6923 7891 7951
6th Prize Rs.50/-
0129 1030 2842 4344 5909 7777 9040
0152 1469 2864 4491 5999 7810 9131
0178 1503 2928 4538 6044 7901 9169
0192 1714 3575 4696 6055 8052 9497
0258 1773 3654 4706 6209 8165 9627
0410 1922 3672 4838 6224 8203 9700
0431 2143 3746 4879 6229 8297 9715
0629 2377 3782 4894 6295 8560 9778
0702 2419 3995 5057 6562 8755 9882
0714 2440 4115 5104 6868 8760 9991
0802 2476 4138 5191 6985 8851
0879 2488 4154 5250 7127 8963
0978 2512 4216 5386 7295 8964
0981 2517 4232 5583 7437 9001
1007 2554 4262 5882 7442 9004

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:07/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 514940
2nd Prize Rs.7000/- 47117
3rd Prize Rs.3500/-
14626 25705 36530 47829 58423
69746 71286 82304 93444 93926
4th Prize Rs.200/-
0495 3148 3335 3570 4237 4965 7251
8043 8568 8788
5th Prize Rs.100/-
0835 1231 1332 1727 2627 3424 5824
5980 6255 7763
6th Prize Rs.50/-
0074 1285 2522 4147 5633 7744 9092
0266 1345 2546 4203 5766 7747 9117
0298 1372 2560 4205 6056 7793 9181
0318 1500 2597 4290 6763 7854 9460
0360 1537 2653 4337 6779 7907 9552
0402 1591 2760 4547 6940 7997 9565
0456 1693 2891 4578 7042 8002 9687
0555 1879 2911 4647 7290 8215 9768
0756 1882 2945 4731 7386 8498 9908
0775 1941 2994 4831 7548 8582 9986
0817 2003 3089 4863 7549 8642
1039 2404 3162 5384 7551 8678
1067 2466 3377 5492 7566 8681
1138 2475 3723 5494 7580 8750
1259 2479 4127 5540 7582 9083

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 946349
2nd Prize Rs.7000/- 13730
3rd Prize Rs.3500/-
13204 24449 35252 46452 57174
57992 68540 79926 81891 92519
4th Prize Rs.200/-
0118 1345 1548 2093 2617 3839 4021
4903 5133 5403
5th Prize Rs.100/-
0067 0462 1826 2654 6431 7655 8039
8942 9238 9662
6th Prize Rs.50/-
0108 1237 3297 4983 5894 6965 8853
0128 1417 3308 5120 5926 6983 8897
0183 1456 3496 5167 6003 7316 9041
0334 1740 3830 5225 6121 7614 9045
0589 2142 3900 5354 6347 7615 9172
0644 2153 3908 5417 6355 7653 9464
0730 2230 4125 5608 6464 7784 9525
0772 2232 4139 5611 6541 7844 9579
0945 2387 4219 5622 6585 7911 9882
0969 2610 4276 5641 6590 7969 9984
0973 2621 4415 5667 6620 7978
1056 2666 4429 5717 6717 8108
1084 2752 4512 5847 6719 8237
1120 2822 4588 5855 6905 8349
1189 3146 4910 5876 6920 8612

08-03Pg3exHMNWJQEPR:Layout 1 3/8/23 12:18 AM Page 1



# టిటిడి ఇచ్చిన స్థలం అనుకూలం కాదు!



## ఆర్టీసి యాజమాన్యం నిరాకరణ

## కొండపై ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం ఇంకా జాప్యం?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో ప్రస్తుతం 40వరకు ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో) బస్సులు తిరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ బస్సుల సంఖ్య పెరిగి, వీటిని ఆపేందుకు, విద్యుత్‌ఛార్జింగ్‌కు వీలుగా తిరుమల కొండపైనే విద్యుత్ బస్‌స్టేషన్ నిర్మించాల్సిన అవసరాన్ని కూడా గుర్తించారు. ఇందుకు అనుగుణంగా ఆర్టీసి యాజమాన్యం నుంచి టిటిడికి అందిన ప్రతిపాదనలతో తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2.86 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2022 ఏప్రిల్ 30వతేదీ టిటిడి పాలకమండలి తీర్మానం చేసింది. దాదాపు పదినెలలకాలం స్తబ్ధుగా ఉంటూ వచ్చిన ఆర్టీసి రెండు నెలలక్రిందట ఆ స్థలాన్ని పరిశీలించి, అనుకూలంగా లేదని తేల్చడంతో కొత్త సమస్య ఎదురైంది.

శేషాచలంకొండల్లోని సప్తగిరులపై పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్యనియంత్రణకు అమలు చేస్తున్న కార్యాచరణలో విద్యుత్‌తో నడిచే బస్సులను ఆర్టీసి యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చి నడుపుతోంది. మొదటిదశలో 50 బస్సులు తిరుమలకు తీసుకువచ్చేందుకు గత ఏడాది ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించినా, ఆచరణలో 10బస్సులతో మొదలుపెట్టింది. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటగా పది బస్సులు భక్తుల రవాణాకు సమకూరాయి. ప్రస్తుతం 40 బస్సులు తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో సురక్షితంగా సాఫీగా తిరుగుతున్నాయి.

ఈ బస్సుల సామర్థ్యం 32మంది ప్రయాణీకులు మాత్రమే కూర్చునే వీలుంది. మరో వారం రోజుల్లో మొత్తం మొదటిదశలో తిరుమల- తిరుపతి మధ్య నడిచే ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 50కి చేరుకోనున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేకంగా తిరుమలకొండపై ఇప్పటికీ విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాలేదు. తిరుమలను కాలుష్యరహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడంలో తిరుమల తిరుపతి దేవస్థానం 2020వ సంవత్సరంలోనే కొన్ని కఠిన చర్యలు అమలుచేయ డానికి సిద్ధమైంది. అందులో తొలుత ప్లాస్టిక్ సంచులు, తాగునీటి సీసాలు, ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ నిషేధం అమలులో టిటిడి అధికారులు విజయం సాధించారు. ఇదే సమయంలో తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సులు కూడా పూర్తిగా ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో) నడిచేవి ప్రవేశపెట్టాలని ఆర్టీసి యాజమాన్యానికి టిటిడి పాలకమండలి ప్రతిపాదనలు పంపింది. అందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించింది.

**స్థలం చిక్కుతో ఆర్టీసికి కొత్తసమస్య!**

ఏడాది కాలంనుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. రోజుకు సరాసరి లక్షమందివరకు వస్తుండగా రోజువారీగా 80వేల మంది భక్తులకు దర్శనం చేయిస్తున్నారు. వీరిలో 50వేలమంది భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 352వరకు డీజిల్‌తో నడిచే బస్సులు , 40వరకు విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో బాటు విద్యుత్ బస్సులకు ఆదరణ కూడా పెరిగింది. డీజిల్ బస్సు ఛార్జీ తిరుమలకు 90 రూపాయలుగా వసూలుచేస్తున్నారు.

తిరుగుప్రయాణంలోనూ ఇదే ఛార్జీ ఉంది. తిరుగు ప్రయాణం తీసుకున్న భక్తులకు 20 రూపాయలు తగ్గించి 160 రూపాయలు టిక్కెట్ ఛార్జీ చేస్తున్నారు. ఇక విద్యుత్‌బస్సులో 110 రూపాయలు లెక్కన ఛార్జిగా నిర్ణయించారు. తిరుగు ప్రయాణం తీసుకున్న భక్తులకు 20 రూపాయలు తగ్గించి 200 రూపాయలు ఛార్జీ వసూలు చేస్తున్నారు. తిరుమలలో రాంభగీచా బస్టాండుకు 35వరకు బస్సులు, ప్రధాన బాలాజీ బస్టాండ్‌కు 5బస్సులు నడుస్తున్నాయి. ఇవి ఎంతో అనుకూలంగా, సాఫీగా ఉండటంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు అత్యధికంగా విద్యుత్ బస్సుల్లోనే ప్రయాణించడానికి సుముఖత చూపుతున్నారు. ప్రస్తుతానికి తిరుపతి అలిపిరి డిపోలో మాత్రమే విద్యుత్ బస్సులు ఉన్నాయి. తిరుమల డిపోకు విద్యుత్ బస్సులు కేటాయిస్తే ఛార్జింగ్ సమస్య, బస్‌స్టేషన్ సమస్య తలెత్తేఅవకాశం ఉంది. ఇందుకు ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం విషయంలో రెండునెలల క్రిందట ఆర్టీసి ఎండి ద్వారకతిరుమల రావు, అధికారులు తిరుమలలో స్థలం పరిశీలించి నిర్మాణానికి అనుకూలంగా లేదని నిర్ధారించారు. ఆ స్థలంలో కనీసం తవ్వకాలు చేసినా ప్రమాదమేనని గుర్తించారు. దీంతో గతఏడాది కేటాయించిన 2.86 ఎకరాల స్థలాన్ని టిటిడికి అప్పగిస్తూ మరోచోట కేటాయించేందుకు చూడాలని ప్రతిపాదనలు ఇచ్చారు. ఇప్పుడు విద్యుత్ బస్‌స్టేషన్ కొండపై నిర్మాణం సమస్య మొదటికొచ్చింది. కొండపై ఆలయానికి వచ్చివెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకుని, సౌకర్యవంతంగానే స్థలం కేటాయిస్తే విద్యుత్ బస్‌స్టేషన్ నిర్మించేందుకు అవకాశం కలుగుతుంద నేది ఆర్టీసి వర్గాల విజ్ఞప్తి.



## వేడుకగా ముగిసిన మలయప్ప తెప్పోత్సవాలు

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండల్లోని వేలకోట్ల తీర్థాలతో సమ్మిళితమైన పవిత్ర స్వామిపుష్కరిణిలో ఐదురోజుల పాటు నిర్వహించిన సాలకట్ల తెప్పోత్సవాలు మంగళవారంరాత్రి ముగిశాయి. చివరగా ఏడుకొండల దేవుడు ఉభయ నాంచారులతో కలసి తెప్పపై ఏడుచుట్లు తిరిగారు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి అలంకారంలో ఆలయం వద్ద నుంచి మాఢవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. భక్తుల గోవిందనామస్మరణలతో వేడుకగాముగిశాయి. ఈతెప్పోత్సవంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్ రెడ్డి,అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

## గోరుముద్ద కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీదేవి

### నాణ్యత ఉండడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని నిర్వాహకులపై ఆగ్రహం

**తుళ్లూరు, మార్చి7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని మంగళవారం తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తనిఖీ చేశారు. తాడికొండ మండల పరిధిలోని పొన్నెకళ్లు పాఠశాలలో ఆమె స్వయంగా పిల్లలకు భోజనంవడ్డించి.. వారితోకూర్చుని భోజనం చేశారు. పలువురు విద్యార్థులు భోజనం నాణ్యత లేదని ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే శ్రీదేవి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలకి ఇళ్లలోకూడా నాణ్యత లేకుండా వండుతారా అంటూ మండిపడ్డారు. పేద పిల్లల భోజనం నాణ్యత విషయంలో రాజీ పడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా గోరుముద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పాఠశాలకు త్రీఫేస్ కరెంటు కావాలని ఎమ్మెల్యేకు తెలపగా వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా గ్రామంలోని ఎస్సీ కాలనీ విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా రావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సదరు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే కౌన్సిలింగ్ చేశారు. విద్యార్థులు పాఠశాలకు తీసుకొచ్చే భాధ్యత ఉపాధ్యాయులపై కూడా ఉంటుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా ఉన్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. సొంత ఊరులో చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.



## టిటిడి మహిళా ఉద్యోగినుల రక్తదానం

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగినులు రక్తదానం చేశారు. తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తెలిపారు. అత్యవసర సమయంలో బాధితులకు ప్రాణాలు కాపాడటంలో ఈ రక్తం వినియోగించుకునేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఎంఒ డాక్టర్ మురళీధర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలత, ఆర్ఎంఒ డాక్టర్ నర్మద, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రజల ముందుకు టిటిడి శోభకృత్ పంచాంగం

### 15నుంచి ఇతర ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పరిస్థితులు,రోజులు, తిథి,వార,నక్షత్ర వివరాలతో రూపొందించిన తిరుమల తిరుపతి దేవస్థానం శోభకృత్ నామ సంవత్సరం పంచాంగాన్ని మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విడుదల చేశారు. ప్రతి ఏడాదిలాగే రాబోయే నూతన తెలుగుసంవత్సరానికి సంబంధించి పంచాంగం ముద్రించడం జరిగిందన్నారు. ఈ పంచాంగం వెల 75రూపాయలుగా నిర్ణయించారు. నేటినుంచి తిరుమలలో భక్తులకు అందుబాటులోకి రానుండగా మిగిలిన ప్రాంతాల్లో 13 లేదా 15వతేదీ నుంచి అందుబాటులోకి రానుంది. అందరికీ అర్థమయ్యే రీతిలో ఈపంచాంగం ముద్రించడం జరిగిందన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికల్లో దొంగ ఓటర్ల భరతం పడతాం

### ఓట్లు కొనేందుకు వైఎస్సార్సీ కుట్ర

**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** అధికార వైసిపి నేతలు ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఓటర్లు టిడిపి అభ్యర్థులకే పట్టంకట్టడం ఖాయమని టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు దొంగ ఓట్లు వేయడానికి వస్తే భరతం పడతామని, ఆధారాలతో అడ్డుకుంటామన్నారు. వైఎస్సార్సీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా పట్టభద్రులు టిడిపికి అండగా నిలుస్తారని అన్నారు. నాలుగేళ్ళ జగన్ పాలనవల్ల నష్టపోయిన ఉద్యోగులు,టీచర్లు ,నిరుద్యోగులు టిడిపికి అండగా ఉన్నారన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు, ఇసుకమాఫియా రంగంలోకి దిగి ఓట్లను కొనడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# దౌర్జన్యం, రౌడీయిజంతోనే వైఎస్సార్సీ గెలుపు



ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అచ్చెన్నాయుడు

### అన్ని చోట్లా అభ్యర్థులను నిలబెట్టాం
### ఎమ్మెల్సీ స్థానాలు మూడు గెలిస్తే చాలు
### సార్వత్రిక ఎన్నికల్లో అధికారం మనదే
### నెల్లూరులో కింజరపు అచ్చెన్నాయుడు

ధ్వజమెత్తారు. పేర్కొన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కింజెరపు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి రెండు, మూడుసార్లు తప్ప మరెప్పుడూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదని, తొలిసారిగా అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టామని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయు3 ఎమ్మెల్సీ స్థానాల్లో మనం గెలిస్తే, 2024 ఎన్నికల్లో సునాయాసంగా మనం అధికారంలోకి వస్తామని వివరించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించాలన్నారు. ఒక్క అవకాశం అని గద్దెనెక్కిన జగన్ ఒక్క స్థానిక సంస్థ ఎన్నికను కూడా ప్రజల మద్దతు గెలవలేదని ఆయన ఆరోపించారు. దౌర్జన్యాలు, రౌడీయిజాలతో అక్రమంగా గెలిచాడని ఆరోపించారు. ప్రస్తుతం ఎన్నికల్లో అక్రమంగా గెలవడానికి దొంగ ఓట్లను చేర్చారని ఆయన ఆరోపించారు. చదువుకుని ఒంటరి మహిళగా జీవించే ఇంటి నంబరుపై 15 దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. దొంగ ఓట్లు వేయకుండా నాయకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకు 4రోజులు గడువు ఉందని, ఈ నాలుగురోజుల్లో ప్రతి ఓటర్‌ను కలవాలన్నారు. ఉద్యోగస్తులు జగన్‌పై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. ఉపాధ్యాయులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వక తీవ్ర అవస్థలకు గురైయ్యారన్నారు. నిరుద్యోగులకు 4లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి, కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

జగన్ అక్రమంగా లక్షల కోట్లు సంపాదిస్తే, స్థానిక ఎమ్మెల్యేలు ఆయనకి ధీటుగా దోచుకున్నారని విమర్శించాడు. పక్క రాష్ట్రాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న యువత, చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌పై అన్ని వర్గాల్లో వ్యతిరేకత వచ్చిందని, శ్రీకాంత్‌ని గెలిపించి ఆ వ్యతిరేకతకు కార్యరూపం చూపాలన్నారు. పట్టభద్రుల అందరినీ టిడిపి నేతలు మూడుసార్లు కలవాలని, ఎంత కష్టపడి పనిచేస్తేనే కంచర్లను గెలిపించుకోగలమన్నారు. ఎన్నికల్లో సరిగా పనిచేయకపోతే పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. టిడిపి గెలవబోతోందనే ఆలోచనతో ప్రజల దృష్టి మరల్చడానికి చంద్రబాబుపై అవినీతి మరకలు వేస్తున్నారని ఆరోపించారు.

## జాతి నిర్మాణంలో మహిళామణులదే కీలక భూమిక

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మాద్



**విజయవాడ.మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** జాతినిర్మాణంలో మహిళలదే కీలక భూమికని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ మ్మద్వ్యాఖ్యానించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మంగళవారం రాష్ట్రంలో మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఆ మేరకు రాజభవన్ నుంచి ఆయన ఒక ప్రకటనను విడుదల చేసారు. మహిళలు దేశ నిర్మాణం, జాతీయ సమగ్రత,శాంతి సామరస్యాలను పెంపొందించడంలో ఎల్లప్పుడు కీలక భూమికను పోషిస్తూ వస్తున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్ ప్రశంసించారు. ఎప్పుడు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కరోనాపై పోరులోసైతం ముందువరుసలో ఉన్నారని ప్రస్తుతించారు.భారత సామాజిక స్థితిగతులు మేరకు సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్న వారు ఎంతో సహనంతో తమ కుటుంబాల బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు.

# టిడిపికి మైనారిటీలే పట్టుకొమ్మలు



మైనారిటీ సోదరులతో సమావేశమైన నారాలోకేష్

### ఎస్సీ,ఎస్టీ, బీసీలు పార్టీకి నాలుగు స్తంభాలు
### పీలేరు మైనారిటీ సోదరుల సమావేశంలో నారాలోకేష్

యువగళం పాదయాత్రలో భాగంగా 37వ రోజు పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న విడిది కేంద్రంలో ఆయన మైనారిటీలతో సమావేశమై తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చేదోడు అందించడంతోనే పార్టీ ముందుకు వెళుతుందని ఆయన గుర్తు చేశారు. వారి సేవలను గుర్తించి టిడిపి ప్రభుత్వ పరిపాలనలో సిఎంగా పనిచేసిన నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబునాయడులు సైతం ఎస్సీల కోసం ఎస్సీ కార్పోరేషన్ల ద్వారా వివిధ రకాల రుణాలు మంజూరు చేసి భూమి లేని నిరుపేదలకు భూములు కూడా పంపిణీ చేయడం జరిగిందని అలాగే బిసిల కోసం కార్పోరేషన్ ద్వారా రైతులకు పనిముట్లు బిసి సోదరులకు అనేక రకాల సబ్సిడీలతో పాటు సబ్సిడీ రుణాలను పంపిణీ చేశామని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఎస్టీ సోదరులకు సైతం గూడు లేని నిరుపేదలను గుర్తించి గూడు కల్పించడమే కాకుండా వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించి కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేశామని ఆయన గుర్తుచేశారు. మైనారిటీ సోదరులకు అనేక పథకాలులో భాగంగా షాదీఖానాలకు డబ్బులు ఇవ్వడమే కాకుండా మౌలాలకు జీతాలు, కరబసానుల అభివద్దిలతో పాటు మైనారిటీ కార్పోరేషన్‌లద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించామని ఆయన తెలిపారు. ముస్లీం మైనారిటీలకు అభివద్ధికి పెద్ద పీఠ వేసే బాధ్యత నాదే- రాబోయే కాలంలో పార్టీ అధికారంలోకి రాగానే ముస్లీం మైనారిటీల మిలాఖత్ తో పాటు వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తానని అందుకు నేనే బాధ్యత తీసుకుంటానని లోకేష్ అన్నారు. ఈసమావేశంలో ముస్లీం మతపెద్దలు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లీం మైనారిటీలకు వారి సంక్షేమానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించబోతున్నారని ప్రశ్నించగా దానికి లోకేష్ జవాబిస్తూ గతంలో మౌజాన్, ఇమామ్‌లకు వేతనాలు ఇచ్చామని, హాజ్ యాత్రీకులకు సబ్సిడీ కల్పించి సహాయ సహకారాలు అందించామని కొత్తగా అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీలు మైనారిటీలకు ఏం చేశారో వారు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

టిడిపి పాలిచ్చే ఆవుతో పోలుస్తూ వైఎస్సార్సీని దున్నపోతుతో పోల్చినట్లు పలువురు తెలుపుతున్నారన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా ఇస్లామిక్ బ్యాంకు ద్వారా రుణ సదుపాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మైనారిటీల అభివద్ధికి అండగా ఉంటామని ఆయన హామీఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో మారుతున్న రాజ కీయ సమీకరణాలలో భాగంగా నారాలోకేష్ పాదయాత్రలో విజయవాడ టిడిపి నేత వంగవీటి రాథ పాల్గొనడంతో పలువురు చర్చించుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన పాదయాత్రలో పాల్గొనడంతో పార్టీలో మరింత ఉత్సాహంగా పలువురు నేతలు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో పీలేరు మండలంలో బీసీలతో సమావేశం, కలికిరిలో మైనారిటీలతో సమావేశం, వాల్మీకిపురంలో ఎస్టీలు,రైతులతో సమావేశం కావడం పార్టీకి శుభసూచకం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమా లలో పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు వంగవీటి రాథ, పుంగనూరు పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తో పాటు నియోజకవర్గంలోని పలువురు రైతులు మైనారిటీ సోదరులతో పాటు జిల్లా యువనేత హనీఫ్, నిజాముద్దీన్‌లతో పాటు పలువురు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నిర్ణయాత్మక శక్తిగా మహిళ

### మంత్రి విడదల రజనీ

### విజయవాడలో 'మహిళా సాధికారత, సమానత్వం' అంశంపై సదస్సు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి విడదల రజనీ, వాసిరెడ్డి పద్మ,రెహనా తదితరులు

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ అన్నారు.మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మహిళా సాధికారత, సమానత్వం' అంశంపై సదస్సు జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విడదల రజని మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు.ప్రతి అడుగులోను సిఎం జగన్ మహిళలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో మహిళకు ప్రాధాన్యత పెరగడానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఒక కారణ మన్నారు. నవరత్నాలు ద్వారా అమలు చేస్తున్న ప్రతి పథకం మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిందే అన్నారు.మహిళలక అన్ని స్థాయిల్లో మేలుచేస్తున్నాం కాబటేక్ట తమ రాష్ట్రంలో మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు.ఏపీ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని మహిళాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు.మహిళల కోసం సమస్త యంత్రాంగం, వ్యవస్థ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళను నిర్ణయాత్మక శక్తిగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలజీ ప్రిన్సిపల్, బహుజన కవయిత్రి చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ మహిళా సాధికారత సాధనకు సీఎం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ చర్యల కారణగా ఆంధ్రప్రదేశ్‌లో హింసా ప్రవృత్తి తగ్గుముఖం పట్టందన్నారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు,మహిళలకు చేరడం సంతోషించదగ్గ పరిణామన్నారు. గతంలో కన్నా ఆర్థిక, రాజకీయ స్వాలంబన మెరుగవడం సంతోషకరమన్నారు.ఉమెన్ ప్రొటెక్షన్‌సెల్ ఎస్పీ కెజీవీ సరిత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు చేయూతనందిస్తుందన్నారు.మార్పు ట్రస్ట్ డైరెక్టర్ రావూరి సూయిజ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. జర్నలిస్టు రెహానా మాట్లాడుతూ మహిళలు సమాన హక్కులు కాదు సమాన విజయాలు సాధించాలన్నారు.

8-3Pg4 :Layout 1 3/8/23 12:20 AM Page 1



వార్త

మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.

-అంబేద్కర్

# మాటల్లోనే మహిళా సంక్షేమం!

భారతదేశం సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళా రక్షణవిషయంలో చెప్తున్న మాటలకు ఇస్తున్న హామీలకు ఆచరణలో పొంతన లేకుండాపోతున్నది. రానురాను మహిళల భద్రత విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అలాంటి చట్టం తమను ఏమీచేయలేదనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ విజ్ఞానం ఆర్జించేకొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. మంచి ఏదో చెడు ఏదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెంపొందాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. ఒకపక్క దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల సంఖ్య పెరుగుతుంటే మరొకపక్క రానురాను చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం తగ్గిపోతున్నది. లోక్‌సభ, శాసనసభల్లో ముప్పైమూడు శాతం సీట్లను మహిళలకు కేటాయించడానికి ఉద్దేశించిన బిల్లును హెచ్.డి దేవగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 1996లో లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల కాలంలో కూడా ఈబిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు అనేక ఒత్తిళ్ల మేరకు 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లో ఉండిపోయింది. 2014లో లోక్‌సభ రద్దు కావడంతో ఇక ఆబిల్లు ఎప్పటికి చట్టరూపం దాలుస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుత లోక్‌సభలో మహిళా సభ్యుల వాటా కేవలం 14.94శాతం మాత్రమే. ఇక రాజ్యసభలో 14.05 శాతానికే పరిమితమయింది. మొన్న జరిగిన గుజరాత్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధుల్లో మహిళల వాటా 8.2 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక మహిళా ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. తెలుగు రాష్ట్రాలతోసహా పంతొమ్మిది రాష్ట్రాల శాసన సభల్లో మహిళా ప్రతినిధుల వాటాశాతం పదిశాతంలోపే. కానీ దేశంలో అనేక రాష్ట్రాల్లో ఓటువేసే మహిళల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా చట్టసభల్లో వారి వాటా పెరగకపోవడం దురదృష్టకరం. 1962లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటువేసిన మహిళలు 46.7శాతంకాగా, 2019 ఎన్నికల నాటికి 67.18 శాతానికి పెరిగారు. అదే సమయంలో పురుషుల ఓటర్ల సంఖ్య కేవలం ఐదు శాతం మాత్రమే పెరిగింది. మహిళలు అభ్యున్నతే తమ ధ్యేయమని, సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకునే పాలకులు ఈ బిల్లు విషయానికి వచ్చేసరికి ఏదో ఒక కారణంతో వెనుకంజ వేస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లు ఆమోదింప చేయడం పెద్ద సమస్యకాకపోవచ్చు. ఇక మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు తదితర నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఆత్మహత్యలు కూడా తక్కువేమీ జరగడం లేదు. కొవిడ్ తర్వాత సమస్యలు మరింత పెరిగినట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అనేక ఆత్మహత్యలు రికార్డుల్లోకి ఎక్కడం లేదు. గృహహింసకు సంబంధించి సమస్యలపై మహిళలు స్వయంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే పరిస్థితులు నేటికీ ఏర్పడలేదనే చెప్పొచ్చు. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా దేశాల్లో మహిళల ఆత్మహత్యలకు సంబంధించిన సమాచారనిర్వహణ సమగ్రంగా లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవలే వెల్లడించింది. ఇక కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం ఒకపక్క జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు,కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ మహిళా హత్యలు జరుగుతున్నాయి. కన్నతల్లిదండ్రులే ఈ హత్యలకు పాల్పడుతున్నారు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా ప్రేమించి పెళ్లిచేసుకోవడం నచ్చక కన్నకూతుళ్లనే తల్లిదండ్రులే చంపుతున్న సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. ఇక తమ ప్రేమవివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతులు ఎందరో ఉన్నారు. మరొకపక్క ప్రేమ వివాహం పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీకావు. ఇక వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసు రికార్డులే అద్దంపడుతున్నాయి. చాలావరకు ఇవి పోలీసురికార్డులకు ఎక్కే అవకాశంలేదు. ఏయువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసం చేయడం లేదు. పోలీసు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువుచేయడం సాధ్యమయ్యేపని కాదు. ఒకవేళ అన్ని సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు తగ్గిపోతాయని ఏ ఆడపిల్ల నమ్మే పరిస్థితిలో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అందుకే అవి చాలావరకు వెలుగుచూడడం లేదు. అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడివేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అలాని పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకు నియంత్రించవచ్చునని ఆశించారు. కానీ నిరాశే మిగిలింది. ఆ తర్వాత కూడా ఈ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. బాధ్యులైన వారికి కఠిన శిక్షలు పడేలా చేయాలి. అప్పుడే పాలకులు మహిళారక్షణ విషయంలో చెప్తున్న మాటలకు, హామీలకు ఒక అర్థం ఉంటుంది.

# మహిళా సాధికారత కాగితాల్లోనేనా?

**స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యూఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదే నింగీ నీదే అని నినాదాలు ఇస్తే సరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి, మహిళ మేధను, నిష్ఠాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు. తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది.**




రుద్రరాజు

అవనిలోసగం, ఆకాశంలో సగం నువ్వూ నేను చెరి సగం.ఇలా ఎన్నో తాయిలాల మాటలతో అనాదిగా స్త్రీలనుకొలుస్తున్నాం. అన్నింటిలో సగం మాట పక్కన పెడితే స్త్రీల అస్తిత్వానికే సవాలుగా మారిన పరిస్థితులు ఎన్నో కళ్ల ముందు కనిపిస్తున్నాయి. ఆది నుంచి స్త్రీ అంటే గౌరవంగా చెప్పడంలో మనం ఏమాత్రం తక్కువ కాదు.'యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా:' అని మనుస్మృతిలో చెప్పుకున్నాం. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారని, స్త్రీ లేని పురుషుడు అసంపూర్ణుడు' అని మరోచోట స్త్రీని గురించి ఎన్నో గౌరవ ప్రస్తావనలు చేశాం. స్వతంత్ర భారతదేశాన్ని కూడా 'భారత మాత'గా కొనియాడుతూ, గౌరవిస్తూ, పూజిస్తూ ఉన్నాం.అయితే అతివలు అన్నిరంగాల్లో రాణించాలనే మాటలు కేవలం ఉపన్యాసాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా అతివలకు అవమానాల్లో నిరంతరం అత్యాచారాల్లో భయం అనేది నేటి పరిస్థితి.మహిళలపై యేటేటా వేధింపులు పెరుగుతూనే ఉన్నాయి. అమ్మగా, చెల్లిగా, భార్యగా, వదినగా నిత్యం ఇంట్లో స్త్రీలను కొలుస్తూనే బయట మాత్రం చులకనగా చూస్తున్న దృశ్యాలు నిత్యకృత్యం అయిపోయాయి.నిత్యం బలవన్మరణాలు, ప్రేమపేరుతో మోసాలు, వరకట్న వేధింపులు, రెండో పెళ్లిళ్లు, హత్యలు, అత్యాచారాలు, అపహరణలు యాసిడ్‌దాడులు తదితరాలు రోజూ ఏదొక మూల జరుగుతూనే ఉన్నాయి. అటు ఆకతాయిలు, ఇటు ఇంట్లో భర్తలు, పనిచేసే చోట సాటిమగ ఉద్యోగులు ఇలా అంతటా స్త్రీకి అభద్రత భావమే. సృష్టికి మూలం ఆమె అని చెప్పుకుంటూనే ఆమెను తల్లి గర్భం నుంచి బయటకు రాకుండానే చిదిమేస్తున్నాం. నవ నాగరికులం అని చెప్పుకుంటూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని భ్రూణహత్యలు చేయడానికి ఉపయోగిస్తున్నాం. కూతురిగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, ఇలా తమ జీవితంలో ఎన్నో పాత్రలను పోషిస్తున్నారు మహిళలు. వృత్తిపరంగానూ రాణిస్తూ అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. అయితే ఆర్థిక విషయాల్లో మాత్రం వారికి అవకాశం లేకుండా సాధికారత అనేది అందని ద్రాక్షలా చేస్తున్నాం. అయితే మన రాజ్యాంగం స్త్రీ పురుషులను సమానంగా గుర్తించింది. ఆర్టికల్ 15(3) ప్రకారం మహిళల అభివృద్ధి, ఉన్నతికి రాజ్యం ప్రత్యేక చట్టాలు చేయవచ్చు.ఆర్టికల్ 39(బి) ప్రకారం పురుషులతో సమానంగా మహిళలకూ వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39(ఎ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన జీవనఉపాధి కల్పించాలి. 15ఏ (ఈ) ప్రకారం స్త్రీ గౌరవ పరిరక్షణకు ప్రతిపౌరుడు కృషి చేయాలి. కానీ ఎవరు పాటిస్తున్నారు. చివరికి చట్టసభల్లోనూ వారి సంఖ్య తక్కువే. స్త్రీ పురుషుల మధ్య అసమానతల విషయంలో భారత్ పరిస్థితి మరీ దారుణం. భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అని గర్వంగా చెప్పుకుంటాం. కానీ లోక్‌సభలో 11 శాతం,రాజ్యసభలో 10.8 శాతం మాత్రమే మహిళలున్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి నోచుకోలేక మూలన పడేశాం. భారతదేశ చట్టాల్లో మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం చేసినవిఎన్నో ఉన్నాయి. ఇన్ని పకడ్బందీ చట్టాలు చేసినట్లు పైకి కనిపిస్తున్నా వీటి ద్వారా శిక్షకు గురైనవారి సంఖ్య ఇలాంటి నేరాలకుపాల్పడే వారి సంఖ్యతో పోలిస్తే చాలా తక్కువనే చెప్పాలి. దానికి కారణం ఆయా చట్టాల్లోనే లొసుగులు అనే చెప్పవచ్చు. దీనికి కారణం చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లేకపోతే వారి రక్షణ కోసం రూపొందించే చట్టాల్లో లోపాలు అలాగే ఉంటాయన్నది వారి అభిప్రాయం. అయితే చట్టాలే అన్నింటికీ పరిష్కారం కాదన్నది సత్యం. ఆలోచనల్లోనే మార్పురావాలి. అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వారి పురోగతిని అణచివేసే పరిస్థితులు ప్రతీచోట కనిపిస్తున్నాయి. ప్రతీ ఇంట కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో స్త్రీ పురుష సంతానంలో వివక్షత చూపే వాళ్లు అనేకులు.




తమ ఇద్దరి పిల్లల్లో మంచి విద్య అందించాలంటే మగ సంతానానికే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చేవాళ్లు లేకపోలేదు. ఆహారం అందించే విషయంలో కూడా స్పష్టమైన వివక్షతచూపే వాళ్లఉన్నారు. వివాహ ఎంపిక విషయంలో కూడా ఆడ పిల్లలకు స్వేచ్ఛ లేదు. 18 సంవత్సరాల నిండకుండానే నేటికీ వివాహాలు చేసేస్తున్నారు. వారి భవిష్యత్ వ్యూహాన్ని వాళ్లు నిర్ణయించుకునే స్వేచ్ఛలేని వాళ్లు ఎందరో. ఫలితంగా ప్రతిభ ఉండి కూడా ఎన్నో ఉన్నత అవకాశాలను వదులుకున్న మహిళలు ఎందరోఉన్నారు. ఎందుకంటే స్త్రీలు బాల్యంలో తండ్రిపై, యవ్వనంలో భర్తపై వృద్ధాప్యంలో కుమారులపై ఆధారపడి జీవిస్తున్నారు. దీని నుండి స్త్రీలు బయటపడిన రోజే స్త్రీజాతి విముక్తిని సాధిస్తుంది. స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిన నాడే దేశం అభివృద్ధిని సాధిస్తుంది. లేనియెడల ఆ దేశం వెనుకబడిపోతుంది. ఎందుకంటే ఇంటికి దీపం ఇల్లాలు. ఎలాగో దేశానికి వెలుగు స్త్రీజాతి అన్ని గ్రహించవలసిన అవసరం ఎంతో ఉంది.అవకాశాలు కల్పించడంలో ఎన్నో వివక్షతలు చూపుతున్నా కూడా మహిళలు చాలా రంగాల్లో దూసుకెళ్తున్నారు. పురుషులు తప్ప మహిళలు నిర్వహించలేరు అనే వృత్తులను కూడా సవాలుగా స్వీకరించి అద్భుతంగా నిర్వహిస్తున్నారు. ఓవైపు గృహిణిగా, మరోవైపు ఉద్యోగినిగా కుటుంబ, కెరీర్‌కు సంబంధించిన అన్ని రకాల బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు.ఇన్ని చేసినా ఆర్థిక వ్యవహారాల్లో మాత్రం పురుషులతో సమానంగా మహిళలు పోటీపడే అవకాశాలు కలిగించడం లేదు.ఆకాశంలో సగం అంటూనే అవకాశాలలో సగం అవకాశాలు అందించడం లేదు.అవకాశాలు కల్పిస్తే వారిసామర్థ్యం తప్పక నిరూపించుకుంటారు. ఈ అవకాశాల కోసంచట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి. అప్పుడే పకడ్బందీ చట్టాలు ఏర్పాటుకు అవకాశం కలుగుతుంది. మనదేశంలోనే కాదు.చాలా దేశాల్లోను అదేపరిస్థితి. మహిళలకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇచ్చిగెలిపిస్తున్నా,వాళ్లు గెలిచాక, పదవులు చేపట్టాక పెత్తనం భర్తదో, కుమారుడిదో, మరిదిదో కావటం విచారకరం.దీనికి మహిళల ఆత్మన్యూనత, పురుషులపై ఆధారపడటం కూడా కొంతకారణంగా చెప్పవచ్చు. స్త్రీలుబాగా చదువుకున్నా,తమ పేరిట ఆస్తిపాస్తులున్నా, పురుషుల ఆధీనంలో పని చేయడం, సొంత వ్యక్తిత్వాన్ని అణచివేసుకోవడం అనేక రంగాల్లో చూస్తున్నాం. ఉద్యోగినులుగా ఆర్థిక స్వాతంత్ర్యం గల స్త్రీలు తమ ఉద్యోగ విధులలో భర్తప్రమేయాన్ని నిరోధించలేక పోవడం గమనార్హం. అంతర్జాతీయంగా వివిధదేశాలలో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం సగటు 22 శాతం. మనదేశంలో సగటు ప్రాతినిధ్యం కేవలం 12 శాతంమాత్రమే. రువాండా లాంటి చిన్నదేశంలో చట్టసభల్లో63.8శాతం సీట్లను మహిళలకు రిజర్వుచేశారు. ఈ కోణంలో ఈ చిన్నదేశం రువాండా ప్రపంచంలో అనేక పెద్దదేశాల కంటే ఎంతో బెటర్‌గా కనిపిస్తోంది.అదే సమయంలో చట్టసభల్లో మహిళల సగటు ప్రాతినిధ్యంలో భారతదేశం 103వస్థానంలో ఉండడం ఒకింత విచారించాల్సిన విషయం. ఈవిషయంలో ఆసియాఖండంలో మనస్థానం 13.సార్క్ దేశాల్లో 5వస్థానం కాగా బ్రిక్స్ దేశాల్లో 4వస్థానంలో హిందుస్తాన్ ఉంది.అల్జీరియా,దక్షిణ సుడాన్,లిబియా వంటి దేశాల్లో భారత్‌కంటే మెరుగ్గా మహిళలకు స్థానం కల్పిస్తున్నారు. సౌదీ అరేబియా, ఇతర మధ్య-తూర్పు దేశాల్లో కూడా మహిళలకు చట్టసభల్లో గణనీయ మైన ప్రాతినిధ్యం లభిస్తోంది. నేపాల్, అఫ్ఘానిస్థాన్, ఫిలిప్పీన్స్,సింగపూర్, వియత్నాం, చైనా, పాకిస్థాన్, కంబోడియా, బంగ్లాదేశ్ కూడా మహిళా ప్రాతినిధ్యంలో ముందంజలో ఉన్నాయి.ప్రపంచంలో ఏదేశం చూసినారాజ్యాంగం, చట్టాలు అన్ని మహిళలకు సమాన గుర్తింపు ఇస్తూ వారికి హక్కు, రక్షణ కల్పించాలనే నినాదంతో ముందుకు వెళ్తున్నాయి. కానీ ఆచరణ విషయానికి వచ్చేసరికి మాత్రం అంతరం చాలానే ఉంది. నేటికి వారి పట్ల వివక్ష పోవడంలేదు. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితేసమానత్వం కోసం మహిళలు వందేళ్లు నిరీక్షించాలట. అంతేకాదు స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యు ఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదేనింగి నీదే అని నినాదాలు ఇస్తేసరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి,మహిళ మేధను, నిష్ఠాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు.తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది. ●

> బలహీనతను ఎదుర్కొనడానికి మార్గం దానిని గురించి విచారించడంకాక, బలాన్ని గురించి ఆలోచించడమే.
>
> స్వామి వివేకానంద



> బాధ్యతలను గుర్తించి వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.
>
> మహాత్మాగాంధీ



# యుద్ధాన్ని ఎగదోస్తున్న అమెరికా!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఇది దీర్ఘకాలం కొనసాగినా కొనసాగవచ్చు. రెండు దేశాల వైఖరిని చూస్తుంటే ఎవరు తగ్గేటట్లు కనిపించడం లేదు. పైగా ఉక్రెయిన్‌లో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం రష్యాకు ఆగ్రహం తెప్పించినట్లు అయింది. ఉక్రెయిన్, అమెరికా సహాయం కోరడం, దానికి బైడెన్ వేనువెంటనే ఆమోదం చేయడం జరిగింది. ఈనేపథ్యంలోనే ఉక్రెయిన్‌కు అమెరికా యుద్ధ విమానాలను పంపించడం జరిగింది.ఉక్రెయిన్ భారీ సహాయం కోరితే బైడెన్ ఎందుకు అంగీకరించినట్లు. ఒక అమెరికా నుండే కాక ఉక్రెయిన్‌కు ఫ్రాన్స్‌నుంచి కూడా సహాయం అందుతోంది. అందుకే యుద్ధం సమాప్తి కాలేదు. ఉక్రెయిన్ కూడా ఇప్పుడు బాగా పుంజుకుంది. రాటుతేలింది. ఇదే రష్యాకు మింగుడుపడని విషయంగా పరిణమించింది.అసలు యుద్ధం ఎలా ముగించాలో రష్యాకు అర్థం కాకుండా ఉన్నట్లు ఉంది. పశ్చిమ దేశాలు సైతం ఉక్రెయిన్ పక్షం ఉన్నాయి. పైగా అమెరికా నుంచి భారీ సైనిక సహాయం,యుద్ధ విమానాలు, 'కీవ్'కు చేరుతుండడం చూస్తుంటే ఇది ఇప్పట్లో సద్దుమణిగేటట్లు కనిపించడం లేదు. శాంతి సంస్థ అయిన ఐక్యరాజ్యసమితి కూడా ఏమి చేయలేని స్థితిలో ఉంది. అలాంటప్పుడు దానికి శాంతి అని పేరుఎందుకు? దాని ఆశయాలు ఏమి? ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో పేర్కొన్న విధంగా యుద్ధభయాన్ని తొలగించాలి. దేశాల మధ్య సయోధ్యకు ఐక్యరాజ్య సమితి శక్తివంచన లేకుండా కృషిచేయాలి.సహకారం, మైత్రి దేశాల మధ్య పెంపొందించాలి అనేవి ఐక్యరాజ్య సమితి సూత్రాలు. వాటికోసం కృషిచేస్తేనే శాంతిసంస్థ అనిపించుకుంటుంది. మరి ఎందుకో రష్యా, ఉక్రెయిన్ విషయంలో ఐక్యరాజ్య సమితి మౌనంగా ఉండటం, ఎటువంటి శాంతిచర్యలు చేపట్టకపోవడం పలు దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. అటువంటప్పుడు ఐక్యరాజ్యసమితి ఉండి ఏమి ప్రయోజనం? వాటి నిర్వహణ ఖర్చులు దండగ.అసలు ఐక్యరాజ్యసమితి కార్యాలయమే వృథా. దానికొక సెక్రటరీ. ఎందుకింత బిల్డప్. ఐక్యరాజ్యసమితి అన్ని బేరీజు వేసుకుంటే ఐక్యరాజ్యసమితి అంతా అగ్రరాజ్య కనుసన్నలలో మెలగుతోంది.అగ్రదేశం భారీగా నిధులు ఇస్తోంది. అందుకే ఐక్యరాజ్యసమితి చేసే ఏ చర్యలుసఫలం కావడంలేదు. గతంలో సమితి సమర్థవంతంగా పనిచేసినా, కొన్ని యుద్ధ పరిణామాలను విజయవంతంగా పరిష్కరించినాఇప్పుడు దాదాపు ఒక యేడాది నుంచి జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపే విషయంలో పూర్తిగా విఫలం అయిందనే చెప్పాలి. సమితికి సొంత సైనిక శక్తిలేకపోవడం ప్రధానలోపం.అందుకే అగ్రరాజ్యం ఏదిచెబితే అదే జరగాలి అనే ధోరణిలో సమితి పనితీరు ఉంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే అమెరికా సరైన దౌత్యం చేస్తే ముగుస్తుంది. కాని అమెరికా, రష్యాను అణగద్రొక్కాలనే ప్రయత్నంలో ఉంది. పైకి మంచి సంబంధాలే అంటున్నా, వాస్తవానికి ఆ దిశలో సంబంధాలు లేవు. రష్యా, అమెరికా రెండు దేశాలు బలగంలో సమానమైనవే. అయితే అమెరికాతో పోల్చుకుంటే రష్యా అణుశక్తిలోనూ, సైనిక పాటవంలోను తక్కువే.అది గ్రహించే అమెరికా, ఉక్రెయిన్‌కు సహాయసహకారాలు అందిస్తోంది. అమెరికాను చూసి ఉక్రెయిన్ రెచ్చిపోతోంది. వాస్తవంలో ఇదే జరుగుతోంది. భారత్ శాంతి చర్యలే శరణ్యం అని ఎన్ని మార్లుచెప్పినా మారడం లేదు. భారత్, అమెరికా కల్పించుకుని శాంతి పరిష్కారమార్గాలు కనుగొంటే యుద్ధం ఆగిపోతుంది.కాని ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ రెండు దేశాలు ముందుకు వచ్చినా అమెరికా చెప్పే దౌత్యం రష్యా అంగీకరించదు.శాంతిమార్గాలు మూసుకుపోతాయి. అమెరికా, ఉక్రెయిన్‌కు అనుకూలమైన దౌత్యంచేస్తుంది అని రష్యాకు తెలుసు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికా దౌత్యం రష్యా అంగీకరించదు. ఏదైనా సాధిస్తే అది భారత్‌కే సాధ్యమవుతుంది. భారత్ ఇప్పటికే రెండు దేశాల ఆమోదయోగ్యమైన శాంతి పరిష్కారం ఏ దేశమైన చూపగలదా అనే సూటి ప్రశ్న సంధించింది. దీనికి ఏ దేశం స్పందించలేదు.ప్రస్తుత కాలం యుద్ధకాలంకాదు.యుగమూ కాదు అని భారత్ పలుమార్లు చెబుతూనేవస్తోంది.కాని యుద్ధం ఆగిపోయే వాతావరణం కనిపించడంలేదు. ఉక్రెయిన్‌కు అమెరికా సహాయం చేస్తున్నంతవరకూ ఈ యుద్ధం ఆగదు. ●

# ప్రజావాక్కు



## ఎందుకీ ఉత్తరకుమార ప్రగల్భాలు?

**రాష్ట్రంలో** రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయి.అయినా నేరస్తులకు శిక్షలు పడిన దాఖలాలు మృగ్యం.అయినా ముఖ్యమంత్రిగారు అసలు చట్టమే కాని దిశ పకడ్బందీగా అమలు చేస్తామని మూడు సంవత్సరాల ఉంచి ఊదరగొడుతున్నారు. హడావిడిగా 2019 వ సంవత్సరంలో ప్రచారం కోసం తీసుకువచ్చిన బిల్లులో అనేక లోపాలు ఉండడంతో కేంద్రం ఆమోదించలేదు. ఆ తర్వాత ఆ బిల్లుని పట్టించుకోకుండా వదిలేసి, లేని చట్టాన్ని అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదం. బాధ్యతారాహిత్యం కూడా. ఎంతో మంది సలహాదారులు ఉన్నారు. ఇలాంటి ప్రకటనలతో విశ్వసనీయత పోతుందని చెప్పలేరా? లేక వారికి కూడా బుద్ధి మాంద్యమా?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మరమ్మతులు చేపట్టాలి

**శ్రీకాకుళంజిల్లా** మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాతకాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈరహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.సముద్రతీరంలో ఉన్న ఈపంచాయతీ పరిధిలో గ్రామాలకు వంశధార నది ఉంచి వరద ముప్పుతోపాటు సముద్రంలో తుఫాన్లు ఏర్పడినప్పుడు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడేళ్ల కిందట వరదలకు ఈ బీచ్ చాలా వరకు కోతకు గురైన విషయం విదితమే. అధికారులు స్పందించి ఈ భవనాన్ని తుఫాన్ షెల్టర్‌గా నిర్మించి వినియోగంలోకి తీసుకువస్తే ప్రయోజనంగా ఉంటుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తనిఖీలు చేయాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులో వాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రతఅధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకు నిదర్శనం. ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతిపాల సేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

## కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

**ప్రాథమిక** విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలో తప్ప వాసిలో ఎంతో వెనుకబడిన దృశ్యమే మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థాగత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడంలేదు. ప్రైవేట్‌స్కూళ్లలో చదివే పేద పిల్లలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు మధ్యాహ్న భోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## సందర్శకులకు కనువిందు

**దేశవ్యాప్తంగా** గల మూడురాష్ట్రపతి నిలయాలలో సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం ఒకటి. ఘనమైన చరిత్ర కలిగిన ఈ చారిత్రక కట్టడం ఇక నుంచి సందర్శకులకు కనువిందు చేయనుంది.సాధారణంగా ఈనిలయాన్ని సందర్శించడానికి 15 రోజులు మాత్రమే అవుతుంది. ఈ నియమాన్ని మారుస్తూ ప్రభుత్వసెలవు దినాలు,సోమవారం రోజు మినహా అన్ని రోజులలో ఏడాదంతా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులు చూసే విధంగా రాష్ట్రపతి భవన్ అనుమతించింది. ఇక్కడి విశాలమైన పచ్చిక బయళ్లు, ఉద్యానవనాలు,పండ్లతోటలు సందర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించనున్నాయి. మార్చి 14 నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ.50 చెల్లించి టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## న్యాయం జరిగేనా?

దేశంలో హింసావాదం పెచ్చుమీరిపోతోంది. దానితో సమాజంలో భయం, వణుకు పుట్టుకొస్తున్నాయి. బతుకులకు భద్రత కరవైపోయింది.ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియకుండాపోతోంది.కొందరు పైశాచికంగా వ్యవహరిస్తుండడం, నేరం చేయడానికి కాని, శిక్షలు అనుభవించడానికి నెరవకపోవడం ఆందోళన కలిగిస్తుంది. క్రూరమైన నేరాలు చేసే నేరగాళ్లకు నిజంగా శిక్షలు పడతాయా?

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

# పోడు గోడు తీరేదాకా పోరాటమేనా?



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రంలో నిర్విరామంగా గిరిపుత్రుల పోడు పోరాటం కొనసాగుతుంది. మరోవైపు ధరణిపై కూడా ఉద్యమం పెద్దఎత్తున సాగుతున్నది. భూముల పోరాటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. పోడు భూములపై ప్రభుత్వ ఉక్కుపాదం మోపితే ప్రతిపక్ష పార్టీలు వారికి బాసటగా నిలిచి భరోసాగా నిలుస్తున్నాయి. గిరిపుత్రులు, గిరిజనులకు అండగా పోరాటాన్ని ప్రకటించి వారివద్ద నుండే పాదయాత్ర ప్రారంభించిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి,ఆర్‌ఎస్‌ప్రవీణ్ కుమార్, వైఎస్ షర్మిల వంటివారు వారి వెంట పోరాడుతుండటం స్వాగతనీయం. దీంతో గిరిజనులు పోడు భూముల వ్యవహారంలో ప్రతిపక్షాలు గిరిజనుల, పేదల పక్షాన నిలుస్తుండటంతో అధికార బిఆర్‌ఎస్‌కు దిమ్మతిరిగింది.అదే కారుపార్టీలో కలవరానికి కారణమైంది. దీంతో పోడుభూముల విషయంలో కాంగ్రెస్‌ను అనుసరించాలని నిర్ణయించి గిరిపుత్రులను తమవైపు తిప్పుకునేందుకు కొత్త ఎత్తులకు తెరలేపుతుంది. 2007 అటవీ హక్కుల చట్టం ప్రకారం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, కొమరంభీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి,ఖమ్మం, నిర్మల్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ వంటి 12 జిల్లాల్లో 87 శాతం గిరిపుత్రులున్న 2,845 గ్రామ పంచాయతీలలో 8,09,059 ఎకరాల పోడు భూముల పట్టాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది. కానీ 2015లో ముఖ్యమంత్రి కెసిఆర్ ధూలపల్లిలోని ఫారెస్ట్ అకాడమీలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇకపై పోడు పట్టాలు ఇవ్వబోమని,తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. దీంతో పోడు భూములలో వ్యవసాయంపై ఆధారపడిన గిరిపుత్రులు ఉపాధి లేక ప్రభుత్వంపై నిరసనలు చేయడం మొదలు పెట్టారు. ఈ విషయమై 2019జులై 19 అసెంబ్లీలో సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించగా, దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పోడు పట్టాలపై సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తామని బూటకపు హామీలు ఇచ్చి కాలయాపన చేయడమే కాకుండా గిరిపుత్రుల జీవనోపాధిపై కక్షకట్టారు. దీంతో గిరిపుత్రులు, పోడుభూములపై ఆధారపడిన గిరిజనులు ప్రభుత్వంపై మండిపడ్డారు. దీంతో ప్రభుత్వం పోడు భూముల సమస్యను హరితహారం పేరుతో అటవీఅధికారులు, గిరిపుత్రుల నడుమ చిచ్చుపెట్టే పథకంగా మార్చింది. అటవీ అధికారులకు 19.5 కోట్లను మంజూరు చేసిన ప్రభుత్వం గిరిపుత్రుల నుంచి పోడు భూములను లాక్కోవటంతోపాటు వారిని అటవీ ప్రాంతం నుండి తరిమివేసే కుట్రకు శ్రీకారం చుట్టింది. దీనిపై



కాంగ్రెస్ మండిపడింది. పోడుభూముల విషయంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమనే సంకేతాన్ని ఇచ్చిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గిరిపుత్రుల్లో ధైర్యాన్ని నింపారు. వాస్తవానికి 2014-2015 కాలం నుండి అటవీ భూముల వివరాలను గణాంకాలతో సహా వెలువరచ్చాల్సిన ఫ్యాక్ట్ అండ్ ఫిగర్స్,యాన్యువల్ అడ్మిస్ట్రేషన్ రిపోర్ట్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. గతకొన్నేళ్లుగా అటవీ భూములకు సంబంధించిన ఏ వివరాలనూ ఆశాఖ ప్రకటించడం లేదు. తద్వారా గిరిపుత్రుల్లో ఆగ్రహావేశాలు, ప్రభుత్వ వ్యతిరేకత అధికమైంది.దీంతో గిరిజనులకు అండగా,వారికి మద్దతుగాకాంగ్రెస్ పోరాటాలతో నడుం బిగించింది.అటవీ అధికారులు పోడు భూములను గిరిపుత్రుల నుండి స్వాధీనం చేసుకునే ప్రక్రియలో పెద్ద యుద్ధమే జరుగుతుండగా వారిపక్షానకాంగ్రెస్ ఎప్పుడూ ఉంటూనే ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇప్పటివరకు తెలంగాణలో జులై 2022 నాటికి అటవీ భూమిపై 97,434 మందిగిరిజనులకు హక్కుల పట్టాలున్నాయి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఆయా పట్టాలను మంజూరుచేసింది. తదనంతరం తొమ్మిదేళ్ల టిఆర్‌ఎస్ పాలనలో గిరిజనుల ఓటు బ్యాంకు కోసం పోడు పట్టాలంటూ మభ్యపెట్టడం తప్ప ఒక్క ఎకరాకూడా వారికి అందించింది లేదు. ఇప్పటికీ రెండు లక్షలకుపైగా గిరిజనులుదరఖాస్తులు అటవీ భూమి పట్టాలు కోరుతూ గ్రామసభల ముందున్నాయి. పోడు పట్టాలపై ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అన్న చందంగా మారటంతో తమకు చెందిన పోడు భూములపై గిరిజనులు రణానికి సిద్ధమయ్యారు.వారికి తోడుగా కాంగ్రెస్‌నడుం బిగించడంతో ప్రభుత్వంపై బహిరంగ పోరు మొదలైంది. వాస్తవానికి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతో పకడ్బందీగా రూపొందించిన అటవీ చట్టాలను బేఖాతర్ చేస్తూప్రస్తుతం అధికారంలోఉన్న కొందరు నేతల మద్దతుతో స్థానికంగాఉండే భూస్వాములు వారి బినామీలు యధేచ్ఛగా వేలాదిఎకరాల భూములను కబ్జాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత అనధికార లెక్కల ప్రకారం దాదాపు లక్షన్నర ఎకరాలకు మించిన అటవీ భూములపై అనర్హులైన వ్యక్తులే దొడ్డిదారిన హక్కులుపొందారని,అందులోనూ రిజర్వు అడవులు మధ్యలో రెవెన్యూ పట్టాలు ఎలాజారీ చేశారోతమకే అర్థంకావడం లేదని గిరిపుత్రులు అటవీశాఖ అధికారులు నివ్వెరపోతున్నారు. తెలంగాణలో 66లక్షల ఎకరాల విస్తీర్ణంలోనున్న అడవుల్లో ఇదివరకే 8లక్షల ఎకరాల అడవులు కబ్జాలతో కనుమరుగైతే మరో 10లక్షల ఎకరాల అడవులు నేడుకబ్జాకోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్నాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన పోడు పోరాటం, ఆ తర్వాత మహిళలను జైలుకు పంపడంవంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. అంతేకాకుండా అటవీ అధికారులు పంటలనునాశనం చేయడమే కాకుండా వారిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. గిరిజన సంఘాలకు చెందిన తుడుందెబ్బ నేతృత్వంలో వందలాది గిరిజనులు పోడు భూముల పట్టాలను తక్షణమే అందించాలని డిమాండ్‌చేస్తూ ఉట్నూరులోని ఐడిడిఏ కార్యాలయం ముట్టడించడం జరిగింది. వారికి కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతివ్వడంతో ప్రభుత్వం వారిపై కేసులకు వెను కంజ వేసేలా చేసింది. మరి పోడుభూముల విషయంలో గిరిపుత్రులు ఎవరి వాదనతో ముందుకుసాగుతారో వేచి చూడాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 8 మార్చి 2023


## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్ గొలగాని



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నగర మహిళా మణులకు నగర ప్రధమ పౌరురాలు గొలగాని హరివెంకట కుమారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని ఈ వేడుకలను ప్రతిఏటా మార్చి 8వ తేదీన జరుపుకుంటామని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు





13లో

## రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎంఎస్ఎంఈల్లో రాణిస్తున్న మహిళలు

### -ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ అందించడంలో దేశంలోనే ఏపీ టాప్

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో రాష్ట్రంలో మహిళలు ఎంఎస్ఎంఈ ల్లో అద్భుతంగా రాణిస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదకగా మంగళవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థిక సాధికారిత, స్వావలంబన సాదించేందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు కార్యక్రమాలు, సత్ఫలితాల నిస్తున్నాయని అన్నారు. మహిళల యాజమాన్యంలో నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ అందించడంతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రధమ స్థానంలో ఉందని అన్నారు. గడిచిన మూడేళ్ల లో 2.21 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈ లకు క్రెడిట్ గ్యారెంట్ అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆయా సంస్థలకు 1181.14 కోట్లు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 19.59 లక్షల మందికి ఎంఎస్ఎంఈల ద్వారా ఉపాధి లభిస్తోందని అన్నారు.

### వైద్య సేవలకు ఫ్యామిలి డాక్టర్లు రెడీ

రాష్ట్రంలో ఫ్యామిలి డాక్టర్ విధానం ట్రయల్ రన్ సూపర్ సక్సెస్ రావడంతో ఈనెల 15 తరువాత పూర్తిస్థాయిలో సేవలందించేందుకు సిద్ధమవుతున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 1142 పీహెచ్ సీల్లో పూర్తిస్థాయి లో వైద్యులను భర్తీ చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ రిఫరల్ సేవలకు ఫ్యామిలీ డాక్టర్ విధుల్లో చేర్చాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డికి చిరుధాన్యాల చిత్రపటాన్ని బహుకరించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిరు ధాన్యాలతో ఉపయోగించి తయారుచేసిన చిత్రపటాన్ని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ బహుకరించారు. ఇన్వెస్ట్మెంట్ సమిట్ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంత్రి గుడివాడ అమర్నాధ్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా విశాఖ నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ సిరిధాన్యాలను ఉపయోగించి తయారుచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని మంత్రి బహుకరించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ని యూఎన్ఓ ప్రకటించిందని దీన్ని పురస్కరించుకొని తీర్చిదిద్దిన ఈ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తిగా తిలకించి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్, పరిశ్రమల శాఖ కమిషనర్ జి సృజన ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు తరపున ప్రచారంలో పాల్గొన్న కాయల



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతమరాజు సుధాకర్‌కి మద్దతుగా మంగళవారం వేమన సంక్షేమ సంఘం, రెడ్డి సంక్షేమ సంఘం, గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా టీటీడీ చైర్మన్, మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి ఈనెల 13న జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును సీతంరాజు సుధాకర్‌కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయానికి ప్రతి ఒక్కరు పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని గిఫ్టుగా ఇవ్వాలని వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, గుడ్ల కార్పొరేటర్లు విజయసత్యారెడ్డి, తిప్పల వంశీరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ బాకీ శ్యామ్ కుమార్‌రెడ్డి, ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరెడ్డి వేమన సంక్షేమ సంఘం అధ్యక్షులు డి నారాయణరెడ్డి, కార్యదర్శి సత్తిరామక్రిష్ణరెడ్డి, సత్తి నాగేశ్వరరెడ్డి, సత్తి సుబ్బిరెడ్డి, బుల్లయ్య కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ మధు కుమార్, రిటైర్డ్ లేబర్ ఆఫీస్ జేసీఎల్ వరహాలు రెడ్డి, గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు సూరెడ్డి, కార్యదర్శి వీర రాఘవ రెడ్డి కార్యవర్గ సభ్యులు రెడ్డి సోదరి సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికి సరైన గుర్తింపు గ్లోబల్ సమ్మిట్

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికీ సరైన గుర్తింపు గ్లోబల్ సమ్మిట్ అని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావడంతో ప్రతిపక్షాలు కూడా హరిస్తున్నాయి. ఇది జగన్‌మార్క్ పనితనానికి నిదర్శనం అని డిప్యూటీ సీఎం అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలు వల్ల పారిశ్రామికంగా ఉన్నత స్థాయికి చేరుతుందనీ మంత్రి అన్నారు. సమ్మిట్‌లో మొత్తం 352 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడంతో 13 లక్షల కోట్లకు రూపాయలకు పైగా పెట్టుబడులకు 20 రంగాల్లో దాదాపు ఆరు లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమైందన్నారు. సుస్థిరార్థిక అభివృద్ధి ఉద్యోగ కల్పన సాంఘిక సంక్షేమంపై ముఖ్యమంత్రి సారించి దేశంలోని అత్యంత ఆకర్షణమైన పెట్టుబడులకు కేంద్రంగా సీఎం జగన్ ధ్యేయం అని అన్నారు. సమ్మిట్‌లో సీఎం జగన్ ప్రసంగం అనంతరం పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ప్రభుత్వంపై వారికున్న నమ్మకాన్ని తెలియజేస్తుందనీ ఆయన అన్నారు. యువతకు బంగారు బాట వేయడానికి సీఎం జగన్ కాంక్ష అని అన్నారు. సమ్మిట్ ద్వారా నేరవుతుందని ఇంత ఉన్నతమైన ఆలోచన దృక్పధం మిగతా 7లో

## పట్టభద్రుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాంబిల్లి మండలం దారి భోగాపురం వద్ద ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) పాల్గొని ఎమ్మెల్సీ ఓటర్లను ప్రైవేటు ఉద్యోగులను తమ మొదటి ప్రాధాన్యత ఓటును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరించిన సీతంరాజు సుధాకర్‌ని తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగ సర్వసభ్య సమావేశం నిర్వహణ





విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

సీతమ్మధార క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగ సర్వసభ్య సమావేశంలో యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధంను మిగతా 7లో

## అనకాపల్లిలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ సక్సెస్ మీట్

### -జగన్మోహన్‌రెడ్డి, అమర్నాథ్ కృషిని ప్రశంసించిన నేతలు-అమర్నాథ్ నాయకత్వాన్ని తిరిగి బలపరచాలన్న పెద్దలు-ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని విజ్ఞప్తి



అనకాపల్లి, మార్చి 7, ప్రభాతవార్త

విశాఖలో రెండురోజులపాటు నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ విజయవంతంకావడంతో పార్టీ శ్రేణులు విజయోత్సవాలు జరుపుకుంటున్నారు. మంగళవారం వివిధ ప్రాంతాల్లో సమ్మిట్ సక్సెస్ మీట్‌లు జరిగాయి. అనకాపల్లి పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దలీలీప్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశచరిత్రలో ఇప్పటివరకు ఎక్కడా జరగని విధంగా విశాఖలో ఈ సమ్మిట్ జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం, కొరవ మంత్రి అమర్నాధ్‌కో ఆర్గనేషన్‌తో సదస్సు భారీ విజయం సాదించిందన్నారు. ఈ సదస్సుద్వారా ఎవరూ ఊహించనంత విధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, అమర్నాధ్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఇంత విజయవంతమైన సమ్మిట్‌పై విమర్శలుచేసే వారికి ఇది చెంపపెట్టుఅన్నారు. దీనిపై ప్రతిపక్షాలు చేస్తున్నవిమర్శలను తిప్పికొట్టాలని విజ్ఞప్తిచేశారు. సిఎం ఆదేశాల మేరకుమంత్రి అమర్నాధ్‌పలు రాష్ట్రాలలో పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించారన్నారు. పెద్దపెద్ద నగరాల్లో రోడ్‌షో నిర్వహించి, విశాఖ సమ్మిట్‌కు అధికసంఖ్యలో అతిధులువచ్చేలా చేశారని దిలీప్‌కుమార్ అన్నారు. టిడిపి హయాంలో జరిగిన సమ్మిట్లుచెప్పుకోతగినవి కావన్నారు. ఈ సదస్సుద్వారా అనకాపల్లి జిల్లాకు సుమారు లక్షఇరవై ఇక్క వేల కోట్లపెట్టుబడితో పర్శిమలను తీసుకువస్తున్న మిగతా7లో

## క్రీడలతో ప్రపంచాన్ని జయించవచ్చు

### ప్రేమ సమాజం అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

క్రీడలతో ప్రపంచాన్ని జయించవచ్చునని ప్రేమ సమాజం అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం డాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలో అనాధ బాలబాలికలకు వివిధ క్రీడలకు చెందిన అనాధ బాలబాలికలకు వివిధ క్రీడలకు చెందిన క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అనాధ పిల్లలతో రోటరీ క్లబ్ సభ్యులు సమయాన్ని కేటాయించి వారికి కావలసిన క్రీడా సామాగ్రిని అందజేయడం స్ఫూర్తిదాయకమన్నారు. ఆర్‌టిఎన్ కంచర్ల రాంప్రసాద్ మిగతా 7లో

## గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ సక్సెస్ అయినందుకు సీఎంకు అభినందనలు

### -మార్చి 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు మద్దతుగా విస్తృత ప్రచారం-టీటీడీ చైర్మన్, మూడు జిల్లా ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి





విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

ఈనెలలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అయినందుకు చాలా సంతోషంగా వుందని ఈ సమ్మిట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఒక ప్రముఖ హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సాక్షిగా దేశమంతటా ఆశ్చర్యపోయేవిధంగా నిర్వహించబడిందని అన్నారు. ఈ సమ్మిట్ ఫలితాలను చూసి ప్రతిపక్షాల నోటివెంట మిగతా 7లో

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ సతీమణి విజయలక్ష్మి



12లో

# వైసిపి జోనల్ ఇన్‌చార్జిగా డాక్టర్ తమర్భ నరసింగరావు నియామకం



పాడేరు, మార్చి 7,(ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం జోనల్ ఇన్‌చార్జిగా ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావును నియమిస్తూ వైసిపి పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింగరావు మాట్లాడుతూ తనను జోనల్ ఇన్‌చార్జిగా నియమించిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు,మార్చి 7,(ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు, ముఖ్యంగా గిరిజన ఆదివాసీ మహిళలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు.ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని మహిళలు అంతా సంతోషంగా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలకు ప్రత్యేకం అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా అభివృద్ధి చెందిన నాడే మహిళా సాధికారత అని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మహిళలు అంటే అపారమైన గౌరవం సోదరి భావంతో ఉంటూ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళా రక్షణకై ప్రత్యేక దిశ చట్టాన్ని నిర్వయ చట్టాలను తీసుకువచ్చి అమలు చేస్తూ మహిళా రక్షణకై పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.అంతేకాకుండా రాష్ట్రంలో మహిళలు రక్షణ కోసం దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి ప్రత్యేక దిశ యాప్ను రూపొందించి మహిళలు రక్షణ కోసం కృషి చేస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అలాంటి వ్యక్తిసారధ్యంలో తాను ఎమ్మెల్యేగా పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.


# ఘనంగా ముగిసిన పైడిమాంబ అమ్మవారి పండుగ



పరవాడ, మార్చి 7, ప్రభాతవార్త

గ్రామ ప్రజల ఇలవేల్పు, ఆరాధ్య దైవం పైడిమాంబ అమ్మవారి పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే అమ్మవారి ఆలయంలో భక్తులు పెద్దఎత్తున పూజలు చేసి దర్శనాలు చేసుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద కొండరు దాతలు ప్రసాదం, మజ్జిగ ప్రసాదాలు పంపిణీ చేశారు. సర్పంచ్ సిరుపురపు అప్పలనాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావులు, గ్రామపెద్దలు అమ్మవారి ఆలయం వద్ద భక్తుల కోసం వివిధ ఏర్పాట్లు చేసారు.అమ్మవారిని తెలుగుదేశం నాయకులు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి దంపతులు స్థానిక టిడిపి నాయకులతో కలసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజల్లో పాల్గొని దర్శనం చేసుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపుగా గ్రామంలో అంతటా అయిన తరువాత అమ్మవారి ఆలయంకు చేరుకున్న ఘటాలు, అమ్మవారి గ్రామ తరుపున మొక్కులు తీర్చుకున్న తరువాత అమ్మవారి పండుగ కార్యక్రమం ముగింపు చేస్తారు. అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ భాణాసంచా ఆహుతులను అలరించింది. అమ్మవారి పండుగ సందర్భంగా గ్రామంలో ప్రజలతో పాటు అనేక ప్రాంతాల నుండి వచ్చిన భందువులు, స్నేహితులతో పరవాడ గ్రామం సందడిగా మారింది.మంగళవారం రాత్రి కూడా గ్రామంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.పండుగ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాట్లు ను సిఐ ఈశ్వరరావు చేశారు.

# ఫార్మా రాంకీలో మహిళా దినోత్సవ వేడుకలు



పరవాడ, మార్చి 7, ప్రభాతవార్త

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని విశాఖఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ లాల్ కృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫార్మా దవలపర్ రాంకీ హాల్‌లో మహిళా దినోత్సవ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామి కవేత్తలను రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ లాల్ కృష్ణ, రాంకీ ఫౌండే షన్‌డిప్యూటి హెడ్ శ్రీకాంత్, మ్యాక్స్ అధ్యక్షులు రాజేశ్వర, జెసిత్ ఇంజనీరింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వింధ్య,సెంటర్ ఫర్ మహిళా స్టడీస్ డైరెక్టర్ ఉషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాణాంలో వైభవంగా పరదేశిమాంబ అమ్మవారి పండుగ



పరవాడ, మార్చి 7, ప్రభాతవార్త

తాణాం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం పరదేశిమాంబ పండుగ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పండుగ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సహాయసహకారాలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే మూడు రోజుల పండుగ ఆదివారం ప్రారంభమై మంగళవారంతో ముగింపు అయ్యింది. పండుగ సందర్భంగా గ్రామంలో వివిధ చోట్ల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామంలో రంగురంగుల విద్యుత్ దీప అలంకరణలు, పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మందుగుండు సామగ్రి వెలుగులు ఆహుతులను అలరించాయి. పండగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశార.

# ఘనంగా అప్పన్న డోలోత్సవం

## నయనానందంగా వసంతోత్సవం



సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి డోలోత్సవం (బోట్టినడుగు పున్నమి) వసంతోత్సవం, చూర్ణోత్సవం ఘనంగా జరిగింది. కొండ కిందనున్న పుష్కరిణి సత్రంలో ఉన్న మండపంలో స్వామివారికి కార్యనిర్వహణాధికారి త్రినాథ్‌రావు, ట్రస్టు సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఊంజల్ సేవలు, చూర్ణోత్సవం (రంగుల హోలి), కోలాటాల మధ్య స్వామివారు సింహగిరీశుని వార్షిక తిరు కల్యాణమహోత్సవాల్లో భాగంగా తొలి ఉత్సవం డోలోత్సవం జరిపించుకున్నారు. బుధవారం స్వామివారికి ఉదయాన్నే ఆరాధనతో మేలు కోలుపి వివిధ పూజా కార్యక్రమాలు, బాలభోగం, మంగళశాసనం మొదలైన ప్రత్యేక కార్యక్రమాలు జరిపి అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులకు గోవిందరాజుల అవతారంలో ముస్తాబై కొండకింద కొలువై ఉన్న అడవివరం గ్రామదేవత, అప్పన్న సోదరి అయిన పైడితల్లిమ్మ వారి వద్దకు మంది మార్బలంతో బయలుదేరి వెళ్లారు. సోదరి నీ కుమార్తెను మేము వివాహమాడుటకు నిర్ణయించితిమి మీకు సమ్మతమేనా అని స్వామివారి తరుపున అర్చకులు అడుగుగా ఇప్పుడే ఏమితోందర అని పైడితల్లిమ్మ వారు స్వామితో అనగా అలిగి పుష్కరిణి సత్రం వద్ద ఉన్న మండపంనకు వెళ్లారు. కొద్ది సేపటి తరువాత తిరిగి తన సోదరి వద్దకు వెళ్లి నీ కుమార్తెతో వివాహం చేస్తావా చెయ్యావా అని స్వామి అడుగగా సరే అని అమ్మవారు వివాహంనకు ఒప్పుకున్నారు. తన సోదరి వివాహం నాకు సమ్మతించగా స్వామి ఆనందంతో మంది మార్బలంతో పుష్కరిణి సత్రం వద్ద తన మండపానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేయించుకుని తన అభయ హస్తాలతో భక్తులకు రంగులు పూసే కార్యక్రమం (వసంతోత్సవం)లో రంగులు పూసుకోవడంలో తెలియాడారు. నేటి నుండి స్వామివారి వార్షిక తిరుకల్యాణం పనులను ప్రారంభించటం జరుగుతుంది. భక్తులు తన్మయంతో నారాయణా, గోవిందా పాండురంగా అని కీర్తించారు. అనంతరం భక్తులకు దేవస్థానం వారు ప్రసాదాలు ,పానకం పంచిపెట్టారు.స్వామివారి తరుపున అర్చకస్వాములు డోలోత్సవం (బోట్టినడుగు పున్నమి) అనే ఉత్సవం చేయటం ఆచారం. తరువాత పుష్కరిణి సత్రం నుండి స్వామివారి గ్రామతిరువీధి చేస్తుండగా ఆలయగ్రామతిరువీధిలో స్వామివారికి భక్తులు పానకాలు, ప్రసాదాలు నైవేద్యం సమర్పించారు. అనంతరం స్వామవాఇర కోండపై తన మందిరానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు, దేవస్థానం అధికారలు తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌టవర్ కల.. సర్పంచ్ నెరవేర్చెనిలా..

## నిర్మాణం పూర్తయిన బాలారం 'ఎయిర్‌టెల్' టవర్



కొయ్యూరు, మార్చి 7, ప్రభాతవార్త

ఎట్టకేలకు ఆ ప్రాంతప్రజల అభిలాషను సర్పంచ్ ప్రత్యేకశ్రద్ధవహించి నెరవేర్చారు. మండలంలోని బాలారం పరిసరగ్రామాల్లో సెల్‌టవర్ లేక వినియోగదారులు ఇబ్బందులు పడేవారు. తమ ప్రాంతానికి ఒక సెల్‌టవర్ ఉంటే సమాచారరాకపోకల సౌకర్యం కలుగుతుందని కలలుకనేవారు. దీనిని గుర్తించిన సర్పంచ్ అప్పన అప్పలనరస ప్రత్యేకశ్రద్ధవహించి సంబంధిత జిల్లాకలెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడి, లిఖితపూర్వకంగా విన్నపాలుచేసి ఎట్టకేలకు ఎయిర్‌టెల్ సెల్‌టవర్ మంజూరుకు కృషి చేయడమేగాక, టవర్ నిర్మాణానికి కూడా సర్పంచ్ అప్పలనరస తన సొంతస్థలాన్ని కేటాయించారు.. అటుపై టవర్‌నిర్మాణానికి శంకుస్థాపనచేసి బాలారం, కొమ్మిక, కంఠారం, ఆడాకుల తదితర గ్రామాల ప్రజలకు ఆశకల్పించారు. ఈ నేపథ్యంలో సెల్‌టవర్ నిర్మాణం పూర్తవడంతో ఈ ప్రాంతప్రజల సెల్ కల నెరవేరనుంది. మొత్తం మీద సెల్‌టవర్ నిర్మాణానికి ప్రత్యేకశ్రద్ధ చూపిన సర్పంచ్ అప్పన అప్పలనరసకు ఈ ప్రాంతప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఆదివాసీలకు వరంగా దొరికిన స్వాతి...ముత్యం

## ఆదివాసీలకు తమవంతు సహాయం చేయడంలోనే ఆనందం అంటున్న డా. కంటాస్వాతి





రంపచోడవరం మార్చి 7. ప్రభాతవార్త

రంపచోడవరం ఎత్తైన కొండలు, లోతైన జలపాతాలు, అక్కడక్కడ విసిరేసినట్టుండే గ్రామాలు తూర్పు కనుమలలో ఆదివాసీలు నివసించే గ్రామాలకు ఇప్పటికీ మౌళిక వసతులు లేవు. ఇప్పటికి పసిబిడ్డల ప్రాణాలు కాపాడుకోవాలన్నా గర్భిణీలను ఆసుపత్రులకు తీసుకువెళ్ళాలన్నా కాలినడకే శరణ్యం. ఇలాంటి ఆదివాసీల సమస్యలు తెలుసుకుని వారి అవసరాలు తీరుస్తూ ఏ ఆసరాలేని అడవి బిడ్డల సేవలో తన ఆనందాన్ని వెతుక్కుంటున్నారు రాజమండ్రికి చెందిన డా. కంటా స్వాతి. పుట్టి పెరిగింది పాడేరు ఏజెన్సీ... ఆంధ్రా యూనివర్సిటీలో మానవ శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. భర్త ప్రముఖ సర్జన్ డా. రవీంద్ర అండదండలతో ఏజెన్సీ లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాలినడకన మాత్రమే రెండు మూడు గంటలు నడిచి చేరుకోగలిగే లోతట్టు గ్రామాలలో నివసించే గిరిజనుల అవసరాలు గుర్తించి తమ సొంత ఆధాయం నుంచే వాటిని సమకూరుస్తున్నారు. అధికారులు సైతం కన్నెత్తి చూడలేని గ్రామాలకు కాలినడకన వెళ్ళి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. అవసరమైన ఔషధాలు పంపిణీ చేస్తున్నారు. కరెంటు నోచుకోని గ్రామాల్లో సోలార్ లైట్లు పంపిణీ చేస్తున్నారు. పాఠశాలలో విధ్యార్ధులకు అవసరమైన బెంచీలు, నల్లబల్లలు, దుస్తులు బ్యాగులు, పుస్తకాలు అందజేస్తున్నారు. లోతట్టున కాకులు దూరని కారడివి లాంటి ప్రాంతంలో ఉన్న గ్రామాలను ఎంపిక చేసుకుని డా. కంటాస్వాతి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంతో ఆదివాసీలకు ఆత్మంధువు అయ్యారు. అడవి అందాలు, అక్కడ ఆదివాసీలు, పసిబిడ్డలు అంటే తనకు ఎంతో ఇష్టమని చెబుతారామె. కొండలు ఎక్కి దిగి కాలువలు దాటి తమకోసం ఎంత దూరమైన వెనుకాడక వచ్చే డా. కంటా స్వాతి అంటే ఆదివాసీలు అంతే ప్రేమ చూపెడతారు. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫిలో తలమునకలై ఉండే డా. రవీంద్ర సైతం ఎప్పుడు ఇక్కడ ఏజెన్సీలోని పక్షులను తన కెమెరాలో బంధిస్తూ ఉంటారు. ఆదివాసి గ్రామాల్లో అడవి బిడ్డల మధ్య సేవా కార్యక్రమాలలో గడిపే తన భార్య డా. కంటా స్వాతికి వెన్నుదన్నుగా ఉండి ప్రోత్సహిస్తారు. ఎటువంటి పబ్లిసిటీ, హంగు ఆర్భాటం లేకుండా అల్లూరి జిల్లాలో ఆదివాసీలతో మమేకమై సేవా కార్యక్రమాలు చేస్తున్న డా. కంటాస్వాతి అంతర్జాతీయ మహిళా దినోత్సవరం రోజున అంది అభినందనలకు అర్హురాలు...

# దళితయువకుడు నాగేంద్ర హత్యకేసులో పోలీసుల విచారణ వేగవంతం



పాయకరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పదాలవానిల క్ష్మీపురం గ్రామంలో హత్యకు గురైననాగేంద్ర అనే దళితయువకుడి కేసు విచారణ పోలీసులు వేగవంతం చేస్తున్నారు.హత్యజరిగి 8రోజులు అయినప్పటికీ పోలీసులు నిందుతులను అరెస్టుచేసే విషయంలో తాత్సారం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. అదేవిధంగకుటుంభసభ్యులు అనుమానిస్తున్న నిందుతులు తప్పించాలని ప్రయత్నం ఆరోపణవెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. దళితసంఘాలు పెద్దఎత్తున ఉద్యమాలచేయడంతో పోలీసులకు అనుమానం ఉన్న వ్యక్తులతో పాటు కుటుంబ సభ్యులు దళితసంఘాలు ఆరోపిస్తున్న మరికొంతమంది వ్యక్తులను సైతం పోలీస్‌స్టేషన్‌కుతీసుకువచ్చి విచారణ నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ పోలీసుల దర్యాప్తుపై అనుమానంగాఉన్న దళితసంఘాలు నిందుతులను అరెస్టుచేసే విషయంలో పోలీసులు జాప్యంచేయకుండా బాదితులను తక్షణం అరెస్టుచేయాలని డిమాండ్‌చేస్తూ సోమవారం అనకాపల్లిజిల్లాకలెక్టర్ రవిసుభాష్‌కు, జిల్లా ఎస్పీకు దళితసంఘాలు హత్యగురైన నాగేంద్ర తలిపిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి, హోంశాఖామంత్రానేటివనిత, ఐజి, డిఐజి తదితరులకు జిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుకాఫీలను వారికి కూడాపంపించారు. అదేవిధంగా ప్రభుత్వం కూడా బాదిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లింఆదుకోవాలని దళితసంఘాలు డిమాండ్‌చేశాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీల ఆదేశాలతోహత్యకేసులో విచారణ మరింత వేగవంతంగా చేస్తున్నట్లు తెలిసింది. చట్టంలో ఉన్న రూలుఅన్నీ ఫాలోఅవుతూ ఇప్పుడున్న టెక్నాలజీ ప్రకారం నిందుతులను పట్టుకునే ప్రయత్నం పోలీసులు చురుకుగా చేస్తున్నారు. దళితసంఘాలు పోలీసులు కేసు నీరుకారేప్రయత్నం చేస్తున్నారని తక్షణమే భాద్యులపై చర్య తీసుకోవాలని పోలీసులపై విమర్శలచేస్తున్నాయి. ఇదిలా ఉండగా హత్యకేసులో పోలీసులకు పక్కాప్రూఫ్ దొరికిందనిఒకటి రెండు రోజుల్లో హత్యచేసిన వ్యక్తులను అరెస్టుచేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారజరుగుతోంది. ఏది ఏమైనా దళితయువకుడు హత్య కేసు విషయంలో దళితసంఘాలన్నీఒక్కటై రాజకీయాలకు అతీతంగా ఒకే త్రాటిపై వచ్చి పోరాటంచేయడంలో దళితులు విజయవంతం అయినట్లే చెప్పవచ్చు.

# ఉత్తరాంధ్రా రైతు విభాగం జోనల్ ఇంచార్జిగా చిక్కాల రామారావు

## అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తల్లో ఆనందోత్సవాలు



పాయకరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా రైతు విభాగం జోనల్ ఇన్చార్జిగా పాయకరావుపేట మండలం పెంటకోటగ్రామానికిచెందిన చిక్కాల రామారావు నియమితులయ్యారు. చిక్కాల రామారావు ఉమ్మడి విశాఖ జిల్లాలవ్యవసాయ అభివృద్ధి సలహా మండలి కమిటీచైర్మన్‌గానూ అలాగే విశాఖ జిల్లాలోని ఉత్తరనియోజకవర్గ కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. 2014లో పాయకరావుపేట జెడ్పీటీసీగా చిక్కాల రామారావుపనిచేసారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్లబాబూరావు విజయానికి ఎంతో కృషచేసారు. పాయకరావుపేట మండలం గ్రామీణప్రాంతాల్లో చిక్కాల రామారావుకు మంచిపట్టు ఉందినియోజకవర్గంలో కార్యకర్తలు ప్రజలతో ఎప్పుడూ సన్నిహితంగా ఉండే చిక్కాల రామారావునరాష్ట్రప్రభుత్వం గుర్తించింది. రామారావుకు ఐటిశాఖామంత్రి గుడివాడఅమర్నాద్, డిప్యూటీసీ ఎబూడిదముత్యాలనాయుడు తదితరుల మంత్రులతో మంచి సత్సంభందాలు ఉన్నాయిపార్టీకోసం నిరంతరం పనిచేసే రామారావుకు పార్టీపదవులు ఒకదానివెనుక మరొకటిగారాష్ట్రప్రభుత్వం గుర్తించి ఇస్తున్నాయి. ఇప్పటికే విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఇన్చారిఅలాగే ఉమ్మడిజిల్లాల వ్యవసాయసలహామండలి అభివృద్ధి చైర్మన్‌గా పదవీభాధ్యతలనిర్వహిస్తున్న రామారావును మళ్ళీ అధిష్టానం గుర్తించి ఉత్తరాంధ్రా రైతువిభాగం జోనల్ఇన్చార్జిగా నియమించడం పట్ల ఆయన వర్గీయుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి.చిక్కాల రామారావుకు పదవిరావడం పట్ల ఆయనకు అత్యంతసన్నిహితుడైన వైఎస్ఆర్‌సిఎజిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా అభినందనలు వ్యక్తం చేశారు. అదేవిధంగమండలంలోని అనేకమంది అభిమానులు, నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. తనకు ఈ పదవిరావడానికి కారణమైన ప్రతిఒక్కరికీ చిక్కాల రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 126 మద్యం సీసాలు సీజ్- వ్యక్తి అరెస్ట్



పాయకరావుపేట రూరల్, మార్చి 7 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పాల్‌మన్‌పేట గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా పాన్‌షాపులో మద్యంవిక్రయి స్తున్న ఒకవ్యక్తిని అదుపులోనికి తీసుకుని ఆవ్యక్తి వద్ద నుండి 126 మద్యం సీసాలను స్వాధీనంచేసుకున్నట్లు ఎస్ హెచ్ఓ ఎస్ఇబి సిఐ తేజోవెంకటకుమార్ మంగళవారం తెలియజేశారు పట్టుకున్న మద్యంసీసాలు పాండిచ్చేరి సరు కుగా గుర్తించడం జరిగిందన్నారు సరుకును సప్లయ్‌చేస్తున్న ఈస్టుగోదావరిజిల్లా ప్రాంతానికి చెందిన వ్యక్తిపై ఆరా తీస్తున్నామన్నారు. ఈ కేసుకు సంభందించి అదుపులోనికి తీసుకున్న వ్యక్తిని అరెస్టుచేసి రిమాండకు తరలించినట్టు సిఐ తేజోవెంకటకుమార్ తెలియజేశారు.

# ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలి -డాక్టర్ స్వరాజ్యం



పాయకరావుపేట రూరల్, మార్చి 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్సు కంట్రోల్ సొసైటీఅలాగే జిల్లా ఎయిడ్సు నియంత్రణ సంస్థ ఆదేశాలమేరకు ఇండియా లింక్‌వర్కర్సు స్కీం సీడ్‌మొబైల్ ఐసిటిసి ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్సు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్‌ఆఫీసర్ డిస్వరాజ్యం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 45 మందికి ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఎస్ అప్పలనర్స, హెచ్ఎస్శ్రీను, ఎమ్ఎల్‌హెచ్‌పిదుర్గ, ఏఎన్ఎం తులసి, సీడ్ ఎల్‌టి కిషోర్, లింక్‌వర్కర్ జిసిహెచ్‌నర్సింగరావు అలాగే ఆశా కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ళ ఉచ్చులో పడి మృత్యువుతో పోరాడిన వన్యప్రాణి మృతి



రాజవొమ్మంగి, మార్చి 7, ప్రభాతవార్త

వేటగాళ్ళ ఉచ్చులోపడి నడుమప్రాంతంలో తీవ్రంగా కోసుకునిపోయి నడవలేని స్థితిలో ఉన్న వన్యప్రాణి (దుప్పి)ని సోమవారం అటవీశాఖ సిబ్బంది వైద్యసేవలకు తరలించి అనంతరం అటవీశాఖ అధికారుల సంరక్షణలో ఉంచారు. మంగళవారం ఆవన్యప్రాణి మృత్యువుతో పోరాడి చివరకు ప్రాణాలను విడిచింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గ్రామ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాల ఎదురుగా సోమవారం మధ్యాహ్నం 516 ఈ జాతీయ రహదారి పక్కనే వేటగాళ్ళ ఉచ్చు వైర్లు వలన తీవ్రంగా కోసుకొని పోయి నడవలేని స్థితిలో ఉన్న వన్యప్రాణిని అటవీశాఖ సిబ్బంది జెడ్డంగి పశువైద్యశాలకు తరలించారు. వైద్యసేవలు తదుపరి ఉర్లాకులపాడు అటవీ నర్సరీ వద్ద దుప్పిని అటవీశాఖ సిబ్బంది సంరక్షణలో ఉంచారు. మంగళవారం ఉదయం వన్యప్రాణి చనిపోయింది. దుప్పి మృతదేహానికి రాజవొమ్మంగి మండల పశువైద్యాధికారి డా.సిహెచ్.తరుణ్ పోస్ట్‌మార్టమ్ చేశారు. తీవ్రంగా రక్తం పోవడంతో షాక్‌కు గురై దుప్పి చనిపోయిందని డా.సిహెచ్. తరుణ్ తెలిపారు. సెక్షన్ ఆఫీసరు బాలాజీ శవపంచనామాను నిర్వహించారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం దుప్పి మృతదేహాన్ని అటవీ ప్రొడక్షన్ సిబ్బంది అటవీనర్సరీ ప్రక్కనే ఖననం చేసారు. వన్యప్రాణి మృతిని అనుమానాస్పదంగా (యుడిఓఆర్) రంపచోడవరం డివిజనల్ అటవీశాఖాధికారి నరేంద్రకు నివేదికను ఇస్తున్నట్లు రాజవొమ్మంగి రేంజర్ మడకం అబ్బాయిదొర ప్రభాతవార్తకు తెలిపారు. అధికారులు ఆదేశాలు ప్రకారం వన్యప్రాణి మృతిపై విచారణ జరుపుతామని రేంజర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసరు బాలాజీ, డా.సిహెచ్.తరుణ్, బీట్ ఆఫీసరు కె.అప్పారావు, తోలాటి దుర్గాప్రసాద్, ప్రొడక్షన్ సిబ్బంది చిట్టిబోయిన కుమార్, వీరంరెడ్డి కాశీ, మిరియాల శ్రీను, బోనెం కృష్ణ, కె.భూలోకం తదితరులు విధులను నిర్వహించారు.

# అందరికీ హామీ.. మరి వారి మనస్సులో ఉన్నదేమి?

## ఎమ్మెల్సీ ఎన్నికలవేళ అంతుచిక్కని పట్టభద్రుల అంతరంగం



కొయ్యూరు, మార్చి 7, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికలవేళ పట్టభద్రుల అంతరంగం ఎవరికీ అవతుచిక్కడంలేదు. నొప్పింపక తానొవ్వక చందంగా తమ దగ్గరకువచ్చి ఓటు అభ్యర్ధించిన అందరిని పట్టభద్రులు సంతోషపెడుతున్నారు. తమ మొదటిప్రాధాన్యతాఓటు తమ మీ అభ్యర్థికే నంటూ హామీ ఇస్తున్నారు. ఈనెల 13 న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో మండలంలోని అధికార వైసిపి, ప్రతి పక్ష టిడిపి, పిడిఎఫ్, బిజెపి అభ్యర్థుల మద్దతుదారులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసిపిఅభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మండలంలోని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎస్టీకమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరాజు, ఎంపిపి బదుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, ఇతర వైసిపినేతలు ముమ్మరప్రచారం నిర్వహిస్తుండగా, టిడిపి అభ్యర్థి చిరంజీవిరావుకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, జిసిసి మాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, లోతాభీమరాజు, తోటదొరబాబు, గొలిసింగి సత్యనారాయణ, కొర్రరామమూర్తి తదితరులు ప్రచారం చేస్తున్నారు. బిజెపి అభ్యర్థి మాధవ్‌కు మద్దతుగా ఆపార్టీనేతలు మురుకుర్తిఅప్పలరాజు, కాకరాపల్లిసుబ్రమణ్యం, అరిమెల రాజులతో పాటు నియోజకవర్గ స్థాయినేతలు కూడా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక పిడిఎఫ్అభ్యర్థి రమాప్రభకు మద్దతుగా వామపక్షాల నేతలు మరింత ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. తమవద్దకు వచ్చి అభ్యర్ధించిన అన్నిపార్టీలవారికి పట్టభద్రులు హామీఇస్తున్నారు తప్పా, నిజంగా వారి మనస్సులో ఏముందో? బయటపడం లేదు. వీరిలో ఉద్యోగులైన కొంతమంది పట్టభద్రులు తమ మద్దతు ఎవరికో చెప్పక మరింత గోప్యంగా వ్యవహరిస్తున్నారు. వైసిపిప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధిపాలనను చూసి తమకే ఓటువేస్తారని వైసిపినేతలు భావిస్తుండగా, ప్రభుత్వంపై ఉన్నవ్యతిరేకతతో తమకే ఓటువేస్తారంటూ టిడిపినేతలు ధీమావ్యక్తంచేస్తుండగా, సమర్ధురాలైన పిడిఎఫ్ అభ్యర్థికే అధికమంది ఓటర్లు మొగ్గుచూపుతారంటూ వామపక్షాలనేతలు అభిప్రాయ పడుతున్నారు. మరి పట్టభద్రుల అంతరంగం తెలియాలంటే కొద్దిరోజులు వేచిచూడాల్సిందే.


# జెడ్డంగిలో ఘనంగా మండలస్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమం



రాజవొమ్మంగి, మార్చి 7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలో గల మహిళా ప్రజాప్రతినిధులు, విద్య, వైద్య, గ్రామసమైఖ్య లీడర్లు, మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లుకు సన్మానాలను మహిళా ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా జరిగాయి. మహిళలు రక్షణకు అనేక చట్టాలు అమలుల్లోకి వచ్చాయని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మహిళ లేనిదే సృష్టి లేదని యంపిటిసి లోవలక్ష్మి వెల్లడించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధికి హక్కులు కల్పించబడ్డాయని జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. ఉత్సాహంగా ఆటలు పోటీలు జరిగాయి. మహిళా ప్రజాప్రతినిధులు కూడా పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. గెలుపొందిన వారికి బహుమతులను మహిళా ప్రజాప్రతినిధులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, ఎస్ఐలు షరీప్, తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు బొర్రా బుజ్జమ్మ, కించు వెంకటలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదిరాజు, కూంద్రు కాంతం, యంపిటిసిలు కానెం అచ్చియ్యమ్మ, కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ లోతా దుర్గ, పిహెచ్‌సి డా.సుజి, డా.యామిని ప్రియదర్శిని, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, సప్పా ప్రసాద్, శింగిరెడ్డి రవి, కనిగిరి వీరబాబు, జుర్రా జాన్‌బాబు, దొంగర శ్రీను, శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు పావని, శిరీష, నాగూర్‌వల్లీ సచివాలయాల వలంటీర్లు, ఎఎన్ఎమ్‌లు, వార్డుమెంబర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మర్రిపాలెంలో పొలంబడి కార్యక్రమం



రాజవొమ్మంగి, మార్చి 7, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో మంగళవారం వై.యస్.ఆర్ పొలంబడి కార్యక్రమం జరిగింది. రబీలో వరి ఆకుల తొలగింపు, పిలకలు కత్తిరింపు వంటి కార్యక్రమాలు చేయడం వలన వరి నాటిన 30 రోజులు వరకూ ఏవిధమైన పురుగుల మందుల వాడవలసిన పని లేదని మండల వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు అన్నారు. శత్రు, మిత్ర పురుగులను బట్టి పురుగుమందులు వినియోగించాలని రైతుల పొలంలో ప్రయోగం ద్వారా ఏఓ సచివాలయ అగ్రికల్చర్ సిబ్బంది చేసి చూసారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్, కోటేశ్వరరావు, శివకుమార్, రాజేశ్వరి, భవాని, ప్రసాద్, నూకరత్నం, భరద్వాజ్, రామరాజు, రైతులు పాల్గొన్నారు

# రెండు గోడలు మధ్య ఇరుక్కుపోయిన ఆవు



రాజవొమ్మంగి, మార్చి 7, ప్రభాతవార్త

మంగళవారం రాజవొమ్మంగి గ్రామ వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో రెండు గోడలు మధ్య ఆవు ఇరుక్కుపోవడంతో జరిగింది. నక్కా ప్రసాద్, గౌరెడ్డి రాము వాళ్ళ ఇళ్ళ మధ్య గోడల్లో కదలలేని స్థితిలో ఉన్న ఆవుని యువకులు గోడ బద్ధలు కొట్టి ఆవుని బయటకు తీసారు. యువకులు మూగ జీవాన్ని ప్రాణంతో కాపాడారు.

# జీడిమామిడితోటల రైతులకు అప్రమత్తత అవసరం

## బాధితరైతులను పరామర్శించిన కొయ్యూరు సిఐ స్వామినాయుడు



కొయ్యూరు, మార్చి7, ప్రభాతవార్త

వేసవిసీజన్‌లో అగ్నిపమాదాలు పొంచిఉన్నందున జీడిమామిడితోటల రైతులకు అప్రమత్తత ఎంతైనా అవసరమని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు అభిప్రాయపడ్డారు. ఇటీవల మండలంలోని పలుగ్రామాల్లో జీడిమామిడితోటలు దగ్ధమై రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం విధితమే. జీడిమామిడితోటలు దగ్ధమవడంవలన రైతులు ఆర్ధికంగా నష్టపోవడమేకాకుండా, వారుపడిన శారీరకశ్రమ కూడా వృధా అవుతోంది. పంటచేతికొచ్చే సమయంలో జరుగుతున్న ఈ అగ్నిప్రమాదాల కారణంగా జీడిమామిడిరైతులు కుదేలైపోతున్నారు. ఇటీవల మండలంలోని మూలపేట, ఎద్దుమామిడి, చుట్టుబంద, భీమవరం, మర్రివాడ, వైఎన్‌పాకలు తదితరగ్రామాల్లో జీడిమామిడితోటలు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మంగళవారం కొయ్యూరు సిఐ స్వామినాయుడు చుట్టుబంద, భీమవరం గ్రామాల్లో పర్యటించారు. రైతులతోకలిసి కాలిపోయిన జీడిమామిడితోటలను పరిశీలించారు.ప్రమాదాలు జరుగుతున్నతీరును అడిగితెలుసుకున్నారు. అగ్నిప్రమాదాలు జరక్కుండా ముందస్తుచర్యలుచేపట్టి అప్రమత్తంగా ఉండాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, పలువురు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# శరవేగంగా నిర్మాణం పూర్తిచేసుకున్న నూకాలమ్మ ఆలయం

## ఈనెల 15న అమ్మవారి విగ్రహాప్రతిష్ఠ



గొలుగొండ మార్చి 7, ప్రభాతవార్త

మండలంలో ప్రతీష్ఠాతంగా పిలవబడుతన్న లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం పునర్‌నిర్మాణం శరవేగంగా పూర్తి చేశారు. మార్చి 15న అగమ శాస్త్రం ప్రకారం వేదపండతుల యాగాలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేస్తున్నట్లు ఆలయం కమిటీ చైర్మన్ బొందల నూకత్నం, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు, పూజారి గొలకొండ త్రీమూర్తులు తెలిపారు. ఏళ్ళకాలం నాటి అలయంలో ఇప్పటివరకు కొత్త అమావాస్య పండగ, ఉత్సవాలు నిర్వహిస్తు వస్తున్నామని అన్నారు. శిధిలావస్థలో ఉన్న ఆలయం పునర్‌నిర్మాణంకు దేవదాయ ధర్మదయ శాఖ ద్వారా 6లక్షలు నదగు చెల్లిస్తే 26 లక్షలు మంజూరు చేశారని పూజారి తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలు కొత్త ఆలయంలో జరిగేలా ఏంతో శ్రద్దతో ఆలయం పునర్ నిర్మాణం చేపట్టి పూర్తి చేశామన్నారు. కొత్త అమావాస్యకు ఏంతో ప్రాముఖ్యత కల్గిన నూకాలమ్మ అమ్మవారి పండగ మరింత వైభవంగా జరిపించేందకు సిద్ధం చేస్తున్నామన్నారు. విగ్రహ ప్రతిష్ఠ మార్చి 13, 14, 15 తేదీలో అగమ శాస్త్రం ప్రకారం అనకాపల్లి జిల్లా కసిమికోట పురోహితులు సహస్రాధిక దేవాలయ ప్రతిష్ఠాపకులు ఉభయాగం ప్రవీణ, మూహూర్తవాస్తు జ్యోతిష్యులు మార్తాండ అంధ్రప్రదేశ్ అవార్డు గ్రహీత హనేమాన్ ఉపాసుకులు శ్రీమాన్ రేజేటి శ్రీరామా చార్యులు సర్యవేక్షణలో శ్రీరేగేటి సీతారామాచార్యులు అధ్వర్యంలో మత్రోచ్చారణ మద్య మూడు రోజులు యజ్ఞ యాగాలు చేసి 15వ తేదీ ఉదయం 9 గంటల 30 నిమిషాలకు శ్రీ నూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభంగా నిర్వహిచబడుతుదన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏంతో భక్తి శ్రద్దలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆలయం వద్ద యాగశాల నిర్మాణం చేశామన్నారు. అలయం నిర్మాణానికి 30 లక్షలు ఖర్చు అవుతుదని అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్ కృషితో దేవదాయ శాఖ ద్వారా నిధులు మంజూరుకు పాటు పడ్డారని పూజారి త్రీమూర్తులు తెలిపారు. ఈ ఆలయం గొలుగొండ కొయ్యూరు మండలాలతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు ఏంతో నమ్మకంతో కొత్త అమావాస్య పండగ తీర్థంకు తరలివచ్చి మొక్కులు సమర్పిస్తారు.

# మార్చి 16 నుంచి గీతం ఎక్సలెన్స్ మీట్-23



రుషికొండ, మార్చి 7, ప్రభాతవార్త

వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా సాంస్కృతి నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ ఈనెల 16వ తేదీ నుంచి మూడు రోజుల పాటు గీతం ఎక్సలెన్స్ మీట్-23 (జెమ్)ను నిర్వహించ నున్నదని కార్యక్రమ సిఇఓ ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ షేక్ షంషుద్దీన్ తెలిపారు. జెమ్-23 సన్నాహాలలో భాగంగా గీతం ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ పోటీలను గీతం క్రికెట్ స్టేడియంలో బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా రాష్ట్రాల నుంచి వివిధ విద్యాసంస్థలకు చెందిన 26 జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయని జెమ్ సిఇఓ డాక్టర్ షేక్ షంషుద్దీన్ తెలిపారు క్రికెట్ పోటీలతో పాటు వాలీబాల్, త్రోబాల్, బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ వరకు జరిగేజెమ్ ఉత్సవంలో వాణిజ్య అంశాలపై వర్క్‌షాపులు సమకాలిన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చలు విద్యార్థులు ఫ్యాషన్ షో, రాక్ బాండ్ సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జెమ్ -23 నిర్వాహఖ బృందం సభ్యులు సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ



ఆరిలోవ, మార్చి 7, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పాత డైయిరీ ఫారంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వంశీకృష్ణతో పాటు వైకాపా నాయకులు పతివాడ కనకరాజు వెంకటలక్ష్మి, బొండా శ్రీను, కళ, జ్యోతి, వెంకటరమణ పాల్గొన్నారు.



**భక్తులకు ప్రసాదం అందజేత**

పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు స్థానిక వైకాపా నాయకులు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతి ఏడాది భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తుంటామని, ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు, కంటుబోతు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పైడిమాంబ జాతర



ఆరిలోవ, మార్చి 7, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు డైయిరీ ఫారంలో గ్రామ ప్రజల అరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువజాము నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీశారు. చీర, పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ఎక్కడికక్కడే గట్టి బందోబస్తూ ఏర్పాటు చేశారు.

**భక్తులకు ప్రసాదాల వితరణ ...**

పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ



కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారిని దర్శించుకునే భక్తులకు మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ చేతుల మీదుగా ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని, చల్లని తల్లి పైడిమాంబ అమ్మవారి జాతరలో పాల్గొని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, గ్రామ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విశ్రాంతి ఏఎస్‌ఐ మృతి



ఆరిలోవ, మార్చి 7, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో విశ్రాంతి ఎఆర్ ఏఎస్‌ఐ మృతిచెందిన సంఘటన ఆరిలోవ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆరిలోవ ఏఎస్‌ఐ చిన్నమ్మనాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాలాక్షినగర్ సంజీవనగర్‌లో నివాసముంటున్న విశ్రాంతి ఎఆర్ ఏఎస్‌ఐ సి. ఈశ్వరరావు (63) ఉదయం 5.30 గంటల సమయంలో పాలు ప్యాకెట్లు కొనేందుకు కైలాసగిరి జంక్షన్‌కు వెళ్తుండగా హనుమంతవాక నుండి అటువైపుగా వెళ్తున్న మినీ వాన్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అతని తలకి బలమైన గాయమవ్వడంతో స్థానికులు సహాయంతో దగ్గరలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈశ్వరరావు కొన్ని గంటలు తరువాత మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సి.ఐ.సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎఎస్‌ఐ చిన్నమ్మనాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

# నగర తోపుడుబండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో మహిళా అభివృద్దే దేశాభివృద్ధి అని మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ అన్నారు. నగర ఆహార తోపుడబండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంపెక్స్ దరి న్యూమోడ్రన్ హాకర్ జోన్ ఆవరణలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ ముందుగా చిరువ్యాపారస్తులైన మహిళా సోదరీమణులకు శాలువా కప్పి పూలమాలకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రధాని మోడీ ధ్యేయం అని అన్నారు. నేటి యుగంలో మహిళలు అన్ని రంగాలలో పురోగమిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులైన దాకమర్రి కనకదుర్గ బసరమాని సంధ్యారాణి, పప్పుపార్వతమ్మ, కృష్ణవేణి, సుజాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర ఆహార తోపుడు బండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాకమర్రి బాలాజీ కార్యదర్శి మహేశ్వరరావు, ప్రతినిధులు సూర్యనారాయణ, గురునాధం, గురవయ్య, అప్పలరాజు, పప్పు సంతోష్‌కుమార్, అధిక సంఖ్యలో చిరువ్యాపారస్తులు పాల్గొన్నారు.

# మాదవ్‌ని గెలిపించండి: రఘురామ్, కెఎన్ఆర్



గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

గాజువాక హైస్కూల్ రోడ్డు, శ్రామికనగర్, చినగంట్యాడ, బాలచెరువు, అగనంపూడి, మింది, ఉకు కనగరంలో బీజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పీవీఎన్ మాదవ్‌కి మద్దతుగా బిజెపి జాతీయ నాయకులు పాండిచ్చేరి ఇంచార్జి రఘురామ్, జిల్లా ఇంచార్జి కోడూరు లక్ష్మీనారాయణ తదితరులు ప్రచారం చేశారు. అనంతరం ఎన్నిక కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ పీవీఎన్ మాదవ్ గత ఆరేళ్లలో 90శాతం హామీలను నెరవేర్చారని మరో అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. మాదవ్ గెలుపు సామాన్యుడి గెలుపని అన్నారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార రథం పై గాజువాక మూలమూలల తిరుగుతూ ప్రచారం చేశారు. అనంతరం వివిద జిల్లా టోల్ నుండి వచ్చిన నాయకులతో సమావేశమై ఎన్నికల వ్యవహరచన చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌రావు, రోహిణి, శ్రీదేవి, తోట గంగరాజు, లక్ష్మీప్రసన్న, రాజేశ్వరి, అడపా శోభారాణి, నాగేశ్వరరావు, శ్రీరామ్‌కుమార్, బూసి సురేంద్రనాథ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# బహిర్భుమి కారణంగా అనారోగ్యానికి గురౌతున్న స్థానికులు

## పట్టించుకోని జివిఎంసి అధికారులు



జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

నగరంలోని సీతమ్మధార సమీపంలో గల హెచ్‌బికాలనీ 15వ వార్డులో గల ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం అటుగా జనసంచారం లేకపోవడంతో ఈ ప్రాంతంను కొంత మంది బహిర్భుమిగా ఉపయోగిస్తుండడం వల్ల అటువైపుగా వెళ్ళేవారు, స్థానికంగా నివసిస్తున్నవారు తీవ్ర అసౌకర్యానికి, అనారోగ్యాలకు గురౌతున్నారు. దీనిలో భాగంగా సమీపంలో ఒక ప్లేస్కూల్ కూడా ఉండడం విశేషం, చిన్నారులు వారి తల్లిదండ్రులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానికులు ఇప్పటికే స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై జివిఎంసి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగ సర్వసభ్య సమావేశం నిర్వహణ

5వపేజీ తరువాయి

సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల కష్టాలను గుర్తించి వారికి గౌరవ వేతనాన్ని అందిస్తూ వారికి పెద్దపీట వేసిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అదేవిధంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. న్యాయవాదులు అందరు ఏకమై ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, జీఎం రెడ్డి, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు కృశమోహన్, బార్ అధ్యక్షులు రామ్‌బాబు, అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికి సరైన గుర్తింపు గ్లోబల్ సమ్మిట్

5వ పేజీ తరువాయి

కలిగిన ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్ర ప్రజల భాగ్యం అని కొనియాడారు. ప్రతిపేదవాడి గురించి ఆలోచించే మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి మునుపెన్నడూ చూడలేదని ఎందరో మేధావులు పక్క రాష్ట్రాల నాయకులు కూడా సీఎంను అభినందించడం హర్షణీయమని మాడుగుల మండలంలో విశాఖలో విజయవంతంగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ పై ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బూడి ముత్యాలనాయుడు అన్నారు. కార్యక్రమం అనంతరం ఘాట్‌రోడ్డ్ సెంటర్లో కార్యకర్తలు కటింగ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడలతో ప్రపంచాన్ని జయించవచ్చు

5వ పేజీ తరువాయి

మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో చదువుతో పాటు క్రీడలకు ఎంతో గౌరవం ఆదరణ ఉందన్నారు. అనాధ బాలిబాలికలు కల్యషం లేని వారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుభోత్‌కుమార్, సెక్రటరీ బి ఉషామాధవి, ప్రేమ సమాజం కార్యదర్శి కోన జగదీశ్వరరావు, పలువురు ప్రముఖులు రోటరీ క్లబ్ సభ్యులు సమాజం బాలిబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ సక్సెస్ అయినందుకు సీఎంకు అభినందనలు

5వ పేజీ తరువాయి

మాట రాలేదని అన్నారు. ఈ సమ్మిట్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై వారికి ఉన్న భరోసా అని తెలిందన్నారు. కాగితాలకు పరిమితం కాకుండా కార్యరూపంలో ప్రత్యేక్షం అయ్యేవిధంగా డిజైన్ చేస్తున్నారన్నారు. ఈ పరి శ్రమల విస్తరణ వల్ల 75శాతం యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం పరిపాలనా రాజధాని ఇక్కడే వుంటుందని ఇక్కడి నుంచి సీఎం పరిపాలన సాగిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మార్చి 13న రానున్న పట్టభద్రుల ఎన్నికలలో వైస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాధించిన వ్యక్తి సీతంరాజు సుధాకర్ అని తెలిపారు. సుధాకర్ గెలుపుకు పార్టీలకు కులాలకు అతీతంగా సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని మేధావులను, విద్యావంతులు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నిక సెమిఫైనల్ వంటి అని అన్నారరు రాబోయే ఎన్నికలలో కూడా వైఎస్ఆర్ సీపీ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరారు. జగన్ జనరంజకమైన పాలన దేశానికి ఆదర్శంగా నిలువనుందన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్ లో బిసి ల బిల్లు పెట్టించారని ఎంతోమంది గతంలో నాయకులను చూసాను కానీ జగన్మోహన్ లాంటి బీసీలకు ఎదో చేయాలని తపన వున్న నాయకుడు మన సీఎం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల సంక్షేమమే ఊపిరిగా వున్నారని జగన్మోహన్‌రెడ్డి కొనియాడారు. బీసీలను పైకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షన చాలా గొప్పదని అన్నారు. ఈ ప్రభుత్వం ఆరున్నర లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వం దే అని అన్నారు. అనంతరం విలేకరుల సమావేశానికి హాజరయిన మహిళా జర నలిస్టులను నగర మేయర్‌ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు సాధించడమే జీవితాశయం

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

బిసిల సంక్షేమానికి, వారి హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి నిరంతరం చిత్తశుద్ధితో కృషిచేస్తానని, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు సాధించడమే తన జీవితాశయమని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమార్‌స్వామి ఆధ్వర్యంలో నగరంలో బిసి సంక్షేమ సంఘం వివిధ విభాగాల ప్రధాన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడిచినా బిసిలకు సముచిత స్థానం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బిసిలు చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధిని సాధించలేకపోయారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్‌కోసం ప్రైవేటుబిల్లు పెట్టడం చారిత్రాత్మక విషయమని కొనియడారు. సిఎం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి బిసిలు కృషి చేస్తారన్నారు. ఈ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతలు కర్రి వేణుమాధవ్, నీలంవెంకటేష్, ఎన్.సురేష్, పితానిప్రసాద్, వారణాసి అన్నాజీరావు, ధర్మరాజు, కార్పొరేటర్ వి.నారాయణరావు యాదవ్, పలు అనుబంధ సంఘాల ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# శ్రీమరిడిమాంబ పండగ మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ

అగనంపూడి, మార్చి 6, ప్రభాతవార్త

జివిఎంసి 85వ వార్డు శ్రీమరిడిమాంబ ఆలయం వద్ద ఈనెల 9వ తదీన జరగనున్న జాతర మహోత్సవాల పోస్టర్లను ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, గ్రామ పెద్దలు ఆలయకమిటి ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమ వివరాలను ఆలయ కమిటి అధ్యక్ష,కార్యదర్శులు బలిరెడ్డిబు, బుదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన సాయంత్రం రామాలయంరపాంగణంలో కోటి దీపాల జాత, రాగనేత్ర అంధుల ఆర్కెస్ట్రా, అనంతరం శ్రీకృష్ణ పడక సీను, గయోపాఖ్యానం యుద్దశ్రీను ప్రదర్శన ఉంటుంది. 9వ తారీఖు గురువారం అమ్మవారి మహోత్సవం సందర్భంగా తెల్లవారుజాము ఆలయం ఆంగరంగ వైభవంగా అలంకరణ చేసి శ్రీమరిడిమాంబకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దర్శనం జరుగునని తెలిపారు. అదేరోజు సాయంత్రం అమ్మవారి ఊరేగింపు సందర్భ:గా కాంతారావు రన్నింగ్‌ప్రోగ్రాం తీన్మ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లారవి ప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్లా కొండలరావు, విందుల వరహాలు, విందుల పాపారావు,వడ్డాది శ్రీను ,ఆలయకమిటి ఉపాధ్యక్షులు పామల వసంతరావు,డిప్యూటీ వైస్‌ప్రెసిడెంట్ కుండల అప్పలరాజు, క్యాషియర్‌బలిరెడ్డి శేఖర్, సచివాలయ కన్వీనర్లు, పిల్ల సరేష్‌బాబు, కరణం సంతోష్ యూత్ నాయకులు, విందుల నవీణ్ పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలు నిర్వహించే పాత్ర అమోఘం



జగదాంబ, మార్చి 7, ప్రభాతవార్త

నేటి యాంత్రిక జీవనంలో మహిళలు అనేక ఒత్తిళ్ళకు గురవుతున్నారని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియి డిజిఎం మీరా అనూష అన్నారు. ఈ ఒత్తిళ్ళనుజయిం చేందుకు సహజయోగ ఎంతగానో దోహదపడుతుం దన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో సహజయోగ మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అనూష,సహజయోగ ట్రస్ట్ మహిళాశక్తి కో ఆర్డినేటర్ పద్మావతి ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్‌శివశంకర్ తదితరులు ప్రసంగించారు. నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలుఅనేక రంగాల్లో కీలకభాధ్యతలను నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సహజయోగ ట్రస్టు ప్రతినిధులు కెప్టెన్ పి.బాబురావు,పద్మావతి, పి.కుసు మకుమారి, డాక్టర్ శేషుకుమారి, ఎస్.సుభాషిని, సుధారాణి, మహిళా శక్తి టీం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలకు మాతాజీ నిర్మలాదేవి ఆదర్శం

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

పరమపూజ్య శ్రీమాతాజీ నిర్మలాదేవిజీవితం మహిళా లోకానికి ఆదర్శ్నుఆయురాలని,బహుముఖ ప్రజ్ఞాశాలి, విభిన్నరంగాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని మాతాజీ నిర్మలాదేవి సొంతం చేసుకున్నారు. నిర్మలాదేవి ఆదర్శగృహిణిగా, సమాజంలో స్ఫూర్తినిచ్చే స్త్రీ మూర్తిగా, దేశ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగాలు, వీరవనితగా,ప్రపంచానికి సహజ యోగప్రక్రియను, ఆధ్యాత్మిక జీవన విధానాన్ని అందచసారు. ఆదర్శ గృహిణిగా,ఆమె భర్త జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష పేరుప్రఖ్యాతులు గడించేలా వెన్నంటి ప్రోత్సహించడంలో ఆమె చేసిన కృషి అమోఘం . భార్యగా, తల్లిగా, అమ్మమ్మగా తన ధర్మాలను నిర్వర్తించి ఆధ్యాత్మిక జీవన యాత్రకు మాతాజీ నిర్మలాదేవి శ్రీకారం చుట్టారు.1970 సంవత్సరంలో సహజ యోగ స్థాపనతో ఆధ్యాత్మిక జీవన ప్రస్తానాన్నినిర్మలాదేవి మొదలుపెట్టారు.

# సిద్ధాంజనేయస్వామికి సింధూర అర్చన



జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

జాతీయరహదారి సూర్యనగరల్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయస్వామి శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో సింధూర అర్చన ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయసన్నిధానంలో భక్తులచే సామూహికంగా సుందరకాండ పారాయణం జరిగింది.స్వామివారి దర్శనంకోసం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్,ఆలయ కమిటి సభ్యులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో వైసీపీ ప్రచారం



గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ వార్డు వైసీపీ అధ్యక్షుడు బొద్ద గోవింద్ కోరారు. ఎమ్మెల్యే తిప్పల ఆనగిరెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎన్నెటి రమణ, చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్, చిత్రాడ రాజు, ఆడారి శ్రీను, డి.రామిరెడ్డి, ఎల్ఐసీ నాయుడు, గెద్దాడ నాగరాజు, బి.ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ సక్సెస్ మీట్

5వ పేజీ తరువాయి

ఘనతమంత్రి అమర్నాథ్‌కే దక్కుతుందని వచ్చేఎన్నికల్లో అమర్నాథ్‌నుతిరిగి బలపరచుకోవలని దిలీప్‌కుమార్ కోరారు. అనకాపల్లికి మెడికల్‌కాలేజీ రాకుండా కొన్ని శక్తులు, ప్రతిపక్షాలు పనిచేసారనియ ఇలాంటి కుయుక్తులుపన్నేవారు ఇకనైనా తమ విధానాలను మార్చుకోవాలన్నారు. అనకాపల్లి ఎంపిపి గొర్లెసూరిబాబు మాట్లాడుతూ ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉపాధి కల్పించేదిశగా పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకువస్తున్నారన్నారు. పారిశ్రామిక దిగ్గజాల వద్దకు ఆయనస్వయంగా వెళ్ళిఆహ్వానించి సదస్సుకు వచ్చేలా చేసారని, దీంతో మంత్రి అమర్నాథ్ అనకాపల్లి ప్రజల మన్ననలుఅందుకున్నారన్నారు. కోడూరులోపారిశ్రామిక వాడ నిర్మించి అనేకమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేదిశగా మంత్రి అమర్నాథ్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి నేతలుకేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సమావేశానికి నగరపార్టీ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు అధ్యక్షతవ హించారు. ఈ కార్యక్రమంలో జిజిగురుమూర్తి గొల్లవిల్లి శ్రీనివాసరావు కలగా లక్షఅక్కు గున్నయ్యనాయుడు, మందపాటి సునీత,జాజుల ప్రసన్న లక్ష్మి పెతకంశెట్టి జోసెఫ్,కొణతాల మురలీకృష్ణ, జాజుల రమేష్, పలకరవి, మలసాల కిషోర్, ఆళ్ళనాగేశ్వరరావు, అంటాకుల రత్నకుమారి, పెతకంశెట్టి జగన్, మున్నూరు శ్రీను,కదమశెట్టిసతీష్, గైపూరి రాజు, కోరుకొండరాఘవ, కెఎం.నాయుడు, దాడి నారాయణరావు, విల్లూరి చంద్రశేఖర్, కరకసోమనాయుడు,కె.కన్నబాబు, రామవరపు జోగిరాజు, గొల్లవిల్లి నరసింగరావు,పలక సూర్యనారాయణ, మరిపల్లిశోభ, పి.పద్మ, పార్టీసర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌తో ప్రతిపక్షాలకు చెమటలు పట్టాయి



గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన గ్లోబల్ సమిట్‌తో ప్రతిపక్షాలకు చెమటలు పట్టాయని వారి ప్రభుత్వంలో జరగనివి రాని పెట్టుబడులు వైసీపీ ప్రభుత్వంలో యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు. 13లక్షల కోట్ల రుపాయలను పెటుబడులుగా చూసి టీడీపీ నాయకులు ఈర్ష్యతో ఆవాకులు చవాకులు కురిపిస్తున్నారని, పిచ్చి ప్రేలాపనలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ఆయన సామాజిక



వర్గానికి చెందిన వారిని సూట్లు వేసి తీసుకొచ్చి హైడ్రామాలు నడిపారని కానీ జగన్మోహన్‌రెడ్డి నిస్వార్థంగా, నిజాయితీగా సమిట్ నిర్వహించారు కాబట్టే అంబానీ లాంటి వారు సైతం హాజరయి పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం పేరు మారుమ్రోగుతుందని తమ రాష్ట్రంని ఆదర్శంగా ఇతర రాష్ట్రాలు తీసుకునే స్దాయికి తీసుకెళ్లిన సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పల్లా చినతల్లి, కొండా రాజీవ్‌గాంధీ, మహ్మద్ ఇమ్రాన్, గంగులూరి రోజారాణి, మార్టుపూడి పరదేశి, బోగాది సన్యాసిరావు, జిలకర్ర నాగేంద్ర, గొందేశి వెంకటరమణారెడ్డి, బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకటరమణ, జుత్తులలక్ష్మీ, మద్దాల అప్పారావు, ఎస్ఎండీ గౌస్, ములకలపల్లి వెంకటేశ్ పాల్గొన్నారు.

# పశ్చిమంలో జోరుగా సాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం 60వ వార్డు హనుమాన్ సంజీవ్‌నగర్ కాలనీలో ఆ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సుందర్‌రావు, సూర్యారావు, అనిల్, సీహెచ్ బుజ్జి, లక్ష్మీనారాయణ, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి



గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 69వ వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాతయ్యపాలెంలో ఇంటింటికి వెళ్లి గ్రాడ్యుయేషన్ చేసిన వారిని కలిసి సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : బొండా జగన్



గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో కణితి రజకుల వీధిలో శిధిలావస్థకు చేరిన రోడ్డును జీవీఎంసీ నిధులతో వేయించడం జరిగింది. ఈ పనులను స్వయంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఎప్పుడు వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అనా న్నరు. కార్యక్రమంలో రాజన్‌రాజు, విజయరామరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# దయాల్‌నగర్‌లో శ్రీ స్వర్ణ నూకాంభిక సారె ఊరేగింపు



గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్ క్వారీ రోడ్డులో శ్రీస్వర్ణ నూకాంభిక అమ్మవారి ఆలయ 12వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సారె ఊరేగింపు కార్యక్రమానికి వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సారె ఊరేగింపులో వందలాది మంది భక్తులు పాల్గొని పిండి వంటలను ఊరేగింపులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ శ్రీస్వర్ణ నూకాంభిక అమ్మవారు మహిమ గల అమ్మని, దయాల్‌నగర్ గ్రామంలో వెలసిన అమ్మ గ్రామ ప్రజల వెంట ఉందని ఎప్పుడు రక్షణగా అమ్మవారు ఉంటారని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రతీ ఏటా ఎంతో అంగరంగ వైభవంగా కొత్త అమావాస్య పండగను ఎంతో ఘనంగా చేస్తారిన ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. బుధవారం జరగబోయే అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమానికి భక్తులు అందరూ హాజరై ప్రసాదం స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివరామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నగర సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి: రాజాబాబు

గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

నగర సుందరీకరణ పనులలో అలసత్వం వహించడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు సంభందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్దాయియి పర్యటనలో భాగంగా షీలానగర్ కూడలి నుండి ఎయిర్ పోర్టు కూడలి వరకు నగర సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారి మార్జిన్, సెంటర్ మీడియంలలో వ్యర్దాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ఎయిర్‌పోర్టు నుండి వచ్చే అతిధులకు ప్రధాన మార్గం ఇదే కావున ఈ మార్గం ఎంతో సుందరంగా కనిపించాలని సుందరీకరణ పనులు ఈ మార్గంలో సరిగా నిర్వహించడం లేదని సంభందిత అధికారి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులు 10రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. మరి కొద్ది రోజుల్లో జి-20సదస్సు జరగబోతున్న దృష్ట్యా దేశ, విదేశాల నుండి వచ్చే అతిధులకు ఆహ్లాదం కల్గించే బాద్యత మనదేనని అందుకు తగ్గట్టుగా సుందరీకరణ, పారిశుద్ద్యం, విద్యుత్ దీపాలంకరణ, పెయింటింగ్, ఇతర ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, డీడీ(హార్టికల్చర్) ఎం.దామోదర్‌రావు, జోనల్ కమిషనర్ సింహాచలం, పర్యవేక్షణ ఇంజనీరు రామ్మోహన్‌రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు ప్రసాద్‌బాబు, సంతోషి, డాక్టర్ కిరణ్, సహాయక ఇంజనీర్(ఎలక్ట్రికల్)నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణదానం : సీఐఎస్ఎఫ్ కమాండెంట్ హనీఫ్

గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

ఎంతో మందికి రక్తదానంతో ప్రాణదానం చేసినట్టు అవుతుందని ఉక్కు సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తర్ మహ్మద్ హనీఫ్ అన్నారు. ఉక్కునగరం సీఐఎస్ఎఫ్ సభ హాల్‌లో లయన్స్ కల్బ్ సంయుక్త ఆధ్వర్యంలో జరగిన రక్తదాన శిబిరంలో పాల్గొన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రక్తదానం చెయ్యాలని ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో లేకుండా ఎవరికి ప్రాణనష్టం జరగకూడదు అని అన్నారు. శిబిరంలో సీఐఎస్ఎఫ్ జవాన్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పోలిపల్లి అమ్మవారి పండగ

గాజువాక, మార్చి 7, ప్రభాతవార్త

అక్కిరెడ్డిపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలిపల్లి అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి అమ్మవారికి పసుపు, కుంకుమలు, చీరలు పెట్టి మొక్కులు తీస్చుకున్నారు. పరిసర ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి వచ్చారు. గాజువాక మొదటి శాసన సభ్యులు చింతలపూడి వెంకటరామయ్య, 68వ వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ అమ్మన్న, వైసీపీ నాయకులు సంద్రాన నూకరాజు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## సీతంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మాధవధార, మార్చి 7 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో సీతం ఇంజినీరింగ్ కళాశాల, సత్య డిగ్రీ, పిజి కళాశాలలు సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాయి. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులకు వివిధ ఆటల పోటీలు, విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు, బృందచర్చల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థినులు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శించడం జరిగినది. ముఖ్య అతిధులుగా సత్య విద్యా సంస్థల సెక్రెటరీ, కరెస్పాండెంట్ డా.బొత్సా ఝన్సీలక్ష్మీ, ఎంఆర్.సంగీత కళాశాల అధ్యాపకురాలు హిమబిందు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ బి.విజయలక్ష్మి, సబల ఏన్‌జీఓకి వ్యవస్థాపకురాలు కే.సరస్వతిలను ఆహ్వానించి సత్కరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా.బొత్సా ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ రాజకీయ రంగంలో తన అనుభవాలను పంచుకుంటూ పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాలలో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేయాలని అన్నారు. ఎం.ఆర్.సంగీత కళాశాల అధ్యాపకురాలు హిమబిందు మాట్లాడుతూ మహిళలు వాళ్ళకు నచ్చిన రంగాలలో స్థిరపడాలని, చిన్న చిన్న విషయాలకు మనస్తాపం చెందకుండా పట్టుదలతో పని చేస్తూ అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోవాలి అని చెప్పారు. జర్నలిస్ట్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ అమ్మాయిలు ధైర్యంతో ముందుకు సాగాలని, సమస్యల గురించి పట్టించుకోకుండా మంచిగా చదువుకోవాలని, చేస్తున్న పనిని ఇష్టంతో చేయాలని చెప్పారు. తను ఈ స్థాయిలో ఉండడానికి డైరెక్టర్ శశిభూషణ్ ఎంతగానో సహాయం చేశారు అని చెప్పారు. కే.సరస్వతి మాట్లాడుతూ మహిళలు అబలలుగా కాకుండా సబలలుగా ఉండాలని సూచించారు. ఆవిడ చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యత వాటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు ఆరోగ్యం గురించి వివరించారు. మహిళలు ఎక్కడ ఉన్నా శక్తులేనని అన్నారు. సత్య విద్యా సంస్థల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్‌రావు మాట్లాడుతూ ఈక్వాలిటీ, ఈక్విటీ మధ్య వ్యత్యాసాన్ని ఉదాహరణలతో వివరించారు. సత్యడిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి, ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాలలో ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మజ్జి అనురాధ, బొత్స పూజిత, సీతం వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, ఇరు కళాశాలల మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

## తరింప చేయడమే అవతారాల లక్ష్యం

మాధవధార, మార్చి 7 ప్రభాతవార్త



మానవాళిని తమ దివ్య స్పర్శ, సాన్నిధ్యాదులనందించి తరింప జేయడమే అవతార మూర్తుల లక్ష్యమని ది వరల్డ్ టీచర్ (జగద్గురుపీఠం) డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ ప్రబోధించా రు. తాటిచెట్లపాలెంలో మంగళవారం మాస్టర్ ఇ.కె సంస్కృతి భవన్‌లో ఆ సంస్థ నిర్వహించిన మాస్టర్ ఇ.కె 39 వర్ధంతి సభకు ఆయన అధ్యక్షత వహించారు. విశ్వప్రేమ జీవనం నిష్కామ సేవ, దివ్యజ్ఞాన ప్రబోధాలతో భౌగోళికంగా వేలాది మందిని సంస్కరించి, ఉద్ధరించి మాస్టర్ ఇ.కె ఆరాధ్యనీయులయ్యారన్నారు. సామాన్య జనులకు చేరువుగా ఉండడం, వారిని సేవించడమనేది మాస్టర్ ఇ.కె జీవన విధానంలో మాకు గోచరిస్తుండేదని, ఆయన గ్రంథాలు సాధకులకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. మాస్టర్ ఇ.కె పేరిట గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో కూడా వృత్తి విద్యలలో వందలాది మందికి జనశిక్షణ సంస్థాన్ సహకారంతో జగద్గురు పీఠం త్వరలో శిక్షణనిచ్చే ఏర్పాట్లను చేస్తుందని సత్యదేవ్ తెలిపారు. సభలో ట్రస్ట్ కార్యదర్శి బిఆర్‌కె రాజు మాట్లాడుతూ మాస్టర్ ఇ.కెలో గల నిరాడంబరత్వం, నిర్మలత్వం, యజ్ఞార్ధ జీవనం తమకు ఆదర్శనీయమన్నారు. మాస్టర్ పార్వతీకుమార్ నిర్మాణాత్మకమైన సూచనలతో సంస్కృతి సదన్‌లో అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మహాత్మాగాంధీ మహిళా కేంద్రంలో వృత్తి విద్యలలో శిక్షణ పొందిన 35 మంది మహిళలకు ధృవ పత్రాలను, కొందరు మహిళలకు కుట్టు మిషన్లను ఈ సభలో అందజేశారు. జగద్గురుపీఠం డైరెక్టర్ ఉషాసుజన్, జనకులం ఫౌండేషన్ నిర్వాహకులు సి.హెచ్.శ్రీనివాసరాజు, దాట్ల రాధ కూడా ప్రసంగించారు. మాస్టర్ ఇ.కె నీరాజనంతో కార్యక్రమం ముగిసింది.



## ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమం

మాధవధార, మార్చి 7 ప్రభాతవార్త

జోన్-5 మర్రిపాలెం రైతుబజార్‌లో ఆర్జీవి కృష్ణ ప్లాస్టిక్ నిషేధం, వ్యర్థాల విభజన, పరిశుభ్రతపై అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎంఒహెచ్ రాజేష్, ఎస్ఎస్ జనధన్, కార్యదర్శులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## గర్భిణులకు ప్రయాణ సదుపాయం కల్పించాలి

పీఎం పాలెం, మార్చి 7 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు నరవ పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శిం చి సమీక్ష చేశారు. ఈ సమీక్షలో ప్రసవాలు, గర్భిణులను గుర్తించి వారికి బర్త్ ప్లానింగ్ గురించి తెలియజేయాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. హైరిస్క్ గర్భిణుల ను గుర్తించి వారికి ప్రయాణ సదుపాయం కల్పించాలని ఆర్సి హెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని ఎన్‌సిడి సర్వే చేయించాలని వైద్యాధికారి, సూపర్‌వైజర్లకు సూచించారు. మందుల విభాగాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు, బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు. స్పెషలిస్ట్ సేవలు సరిగా ఉపయోగించు కోవాలని, స్పెషలిస్ట్ సేవల పట్టిక ప్రజలకు తెలిసేలా బోర్డు పెట్టాలని ఆదేశించారు. ల్యాబ్ సందర్శించి పలు సూచనలు చేశారు. ఇ-సంజీవని కాల్ రోజుకు 20 తక్కువ కాకుండా చూడాలని తెలిపారు. పెందుర్తి మండలం గొరపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ డా.కాన్సెప్ట్ ఏ విధంగా జరుగుతుందో సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. డా.ఎస్. రమారెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు బి.నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, మార్చి 7 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు కోరుచున్నామని విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా గురుకుల విద్యాలయాల సమన్వయ కర్త ఎస్.రూపావతి పేర్కొన్నారు. బాలికల పాఠశాలలైన మేఘాద్రిగెడ్డ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, కొమ్మాది మధురవాడ, కోనాం, కొత్తిరాపల్లి, తాళ్లపాలెం, నక్కపల్లి, నర్సీపట్నం డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, బాలుర పాఠశాలలైన సబ్బవరం, శ్రీకృష్ణాపురం, దేవరాపల్లి, గొలుగొండ, డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి గాను ఆసక్తి గల విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 24వ తారీకు లోపున దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.



## పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

మాధవధార, మార్చి 7 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా పన్ను చెల్లించని వాహనాలపై ఈ నెల 13వ తేదీ నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నం తెలిపారు. ఇప్పటికే పన్ను చెల్లించని వాహనాల యజమానులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించడం జరిగిందని, పన్ను చెల్లించని వాహనదారులు 11వ తేదీలోగా చెల్లించాలని లేనిచో 13వ తేదీ నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. వాహనం ప్రాప్ ఉపయోగించనవో అట్టి వాహనదారులు వెంటనే పన్ను చెల్లించి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఏఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, మార్చి 7 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం బుధవారం 8న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కెవి పుడా చిల్డ్రన్ పార్క్ ఫీడర్ విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం ఉదయం 9.30గం.ల నుండి సాయంత్రం 4.30గం. వరకు ఏఎస్ఆర్ నగర్ ఏరియా, వాల్స్ ఆఫీస్ ఏరియా, మైత్రి ఇన్సా ఏరియా, పుడా చిల్డ్రన్ పార్క్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## మోతుగూడెంలో 25 కేజీల గంజాయి పట్టివేత

మోతుగూడెం, మార్చి 7 ప్రభాతవార్త



మోతుగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతూరు సర్కిల్ మోతుగూడెం ఎస్సై వాసంశెట్టి సత్తిబాబు వారి సిబ్బందితో కలిసి లక్కవరం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఒడిశా రాష్ట్రానికి చెందిన కెందుగూడ గ్రామం నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రం బోపాల్ పట్టణానికి 2 ప్లాస్టిక్ మూటలలో తరలిస్తున్న 25 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు. ముగ్గురు ముద్దాయిపై కేసు నమోదు చేశామని వారిని రంపచోడవరం కోర్టుకి తరలి స్తామని తెలిపారు. వీరిలో ఇద్దరు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, ఒకరు దొంకరాయి గ్రామానికి చెందిన వారు ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి పరారీలో ఉన్నారు. ఎస్సైతో పట్టాభిరామయ్య హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు కానిస్టేబుల్స్ సన్యాసిరావు మురళీకృష్ణ శివ ప్రసాద్, ఏ.ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం నిర్వాసితులకు శాపం

### నాసిరకంగా కాలువ నిర్మాణం



దేవీపట్నం, మార్చి 7 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం బచ్చల కూర కొండ, నాగుళ్ళపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ సమీపంలో దేవీపట్నం, గానుగుల గొంది, తొయ్యేరు నిర్వాసితులకు 36 గృహాలు కాంట్రాక్టర్లు నిర్మించడం జరుగుతోందని అయితే ఇక్కడ త్యాగ వీరులైన అమాయక పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు దండంగి కాలువ నుంచి ట్రాక్టర్లతో ఇసుక లాంటి మట్టి తెచ్చి నిర్వాసిత నివాస గృహాలు నిర్మిస్తున్నారన్న సమాచారం కొందరు లబ్ధిదారులు గుసగుసలాడుకుంటున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న నివాస గృహాల ముందు గోదారి ఇసుకను గుట్ట పోసి ఆ ఇసుక వాడకుండా కాలువ ఇసుక వాడుతూ నాణ్యత లోపంతో కాలువలు నిర్మిస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దండంగి కాలువ నుంచి ఇసుక లాంటి మట్టి ట్రాక్టర్ మీద తీసుకొచ్చి గంగంపాలెం కాలనీలో స్టాక్ నిల్వ చేస్తున్నట్లు దేవీపట్నం, తొయ్యేరు, గానుగులగొందు కాల నీలు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మరోవైపు గంగంపాలెం కాలనీకి వెళ్లే రోడ్డు పక్కన కొండ కింద భాగాన గ్రావెల్ తీసి వేయడంతో కొండ బలహీనపడి పైన ఉన్న రాళ్లు ఎప్పుడు పడిపోతా యోనని అటువైపు ప్రయాణం చేస్తున్న కాలనీ గిరిజన ప్రజలు భయాందోళనకు గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు వేడుకుంటున్నారు.

## వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

యలమంచిలి, మార్చి 7 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్టేషన్ రోడ్‌లో గల సౌభాగ్య అపార్ట్మెంట్స్ కోర్టుపేటలో పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ తెలుగు రైతు అధ్యక్షుడు కొటారు సాంబశివరావు క్లస్టర్ ఇన్‌చార్జ్ బొద్దపు శ్రీనివాసరావు గొర్లె బాబురావు గుర్రాల రాము ఏ విజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



యలమంచిలి, మార్చి 7 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మంగళవారం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపాలిటీ పరిధిలో కాకివాని వీధి 7వ వార్డులో ఎంపీపీ బోదుపు గోవిందు మున్సిపల్ వైస్‌చైర్మన్ గుప్త ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టుభద్రులతో కలిసి వైఎస్ఆర్సిపి పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీపీ బోధపు గోవింద్‌ను అభినందించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

యలమంచిలి, మార్చి 7 ప్రభాతవార్త



వైఎస్సార్సీపి పంచాయితీరాజ్ వింగ్ జోనల్ (విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, జిల్లాలు) అధ్యక్షుడిగా నియమతులైన ఎంపీపీ బోధపు గోవింద్‌ను శాలువతో సన్మానించి అభినందించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ యలమంచిలి నియోజకవర్గ చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ఏ కార్యకర్తను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరిచిపోరని ప్రతీ కార్యకర్తకు ఒక సముచితమైన స్థానం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బోదుపు గోవింద్ మాట్లాడుతూ పార్టీకి కోసం కష్టపడి పనిచేసే వారికి జగన్మోహన్ రెడ్డి గుర్తింపు ఉంటుందని వైఎస్సార్సీపీ పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరిన నేను వైఎస్ఆర్సిపి పంచాయితీ రాజ్‌వింగ్ జోనల్ అధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజుకి, పార్టీ సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షుడు దొర మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త, యలమంచిలి మండల వైఎస్సార్సీపి పార్టీ అధ్యక్షులు త్రినాథ్, కొత్తలి గ్రామ సర్పంచ్ రాజు, వైఎస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు రంగా వెంకట సాయి ఉన్నారు.

## మసీదు అభివృద్ధి ధ్యేయం

యలమంచిలి, మార్చి 7 ప్రభాతవార్త

మసీదు పాత కమిటీనే పునరుద్దిస్తూ వక్స్ బోర్డ్ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారని అధ్యక్షుడు షేక్ బాబ్జాని, జనరల్ సెక్రెటరీ కన్నా సాహెబ్ తెలిపారు. పట్టణంలో మసీదు మా హయాంలో ఎంతో అభివృద్ధి చెందిందని ఎటువంటి అవకతవకలు జరగలేదని కొందరు కావాలనే మాపై దుష్ట ప్రచారం చేశారని మసీదుకు చెందిన ఉన్నత అధికారులు విచారణ చేసి అనంతరం పాత పాలకవర్గాన్నే రెండు సంవత్సరాలు పునరుద్ధించారని తెలిపారు. మసీదు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుతం మసీదు అభివృద్ధి తమ ధ్యేయంగా ఉందని తెలియజేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ర్యాలీ

విశాఖపట్నం, మార్చి 7 ప్రభాతవార్త



వాల్తేర్ డివిజన్ తూర్పు కోస్తా రైల్వే మహిళా సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు పారిజాత సత్పతి, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు. డిఆర్ఎం అనుప్ సత్పతి, ఏడిఆర్ఎం (ఆపరేషన్) మనోజ్ కుమార్ సాహు, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ ఆర్ఎన్ఏ పరిడా, వాల్తేర్ డివిజన్ అధికారులు, మహిళ ఉద్యోగులు, ఆర్పిఎఫ్, సివిల్ డిఫెన్స్, క్రీడాకారులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ప్రజా చైతన్య యాత్ర ఈస్ట్ పాయింట్ రెస్ట్ హౌస్ దగ్గర మొదలై మత్స్యదర్శిని వరకు వెళ్లి తిరిగి ప్రారంభించిన చోటకి చేరుకుంది.

## ఘనంగా సకల దేవతల ఆలయ వార్షికోత్సవం

### పాల్గొన్న అల్లూరి జిల్లా వినియోగ దారుల హక్కుల కన్వీనరు దూనబోయిన రమణ

చింతపల్లి మార్చి7 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రామాలయం వీధిలో సకల దేవతల ఆలయం వార్షికోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆలయంలో వేద పండితులు సాయి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు హెూమం ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోకాడ సత్యనారాయణ, అల్లూరి జిల్లా వినియోగ దారులహక్కుల కన్వీనరు దూనబోయిన రమణ, సూరిశెట్టి బాబురావు, గెడ్డం నాని బాబు, గణేష్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ గోడపత్రికను ఆవిష్కరించిన గిరిజన సంఘం నాయకులు

### రమాప్రభ గెలుపు గిరిజనుల సమస్యలకు మలుపు: గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స



గూడెంకొత్తవీధి మార్చి 7 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామాప్రభ గోడపత్రికను గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించడం జరిగిందని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్న య్యపడాల్ తెలిపారు. ఈ సందర్భంగా పి.అప్పలనర్స మాట్లాడుతూ రమాప్రభ గెలుపు ఉత్తరాంధ్ర సమస్యలకి మలుపు లాంటిదని అన్నారు. 25 సంవత్సరాలుగా రమాప్రభ ప్రజాసేవలోనే ఉన్నారని ఇటువంటి నాయకులను శాసనమండలి చట్టసభల్లో పంపిస్తే మరింతగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జీవితాన్నే ఉద్యమంగా ఎంచుకొని పలు సేవా కార్యక్రమాలు ఇప్పటికి చేస్తూ ఉన్నారని గుర్తు చేశారు. పట్టభద్రులు అందరూ విజ్ఞానవంతులు కాబట్టి ఓటు వేయాలని కోరారు. శాసనమండలి ఎన్నికలంటే రాజకీయ ఎన్నికలు కాదని సమాజం కోసం నిరంతరం తపించి సేవ దృక్పథంతో ఉండే వారని పట్టభద్రులు అందరు గమనించాలని అన్నారు. కళ్ళముందే జీవో నెంబర్ 3 రద్దు 1/70 చట్టం ఉన్న కోరలు లేని పాముల వలె ఉందని, గిరిజన గ్రామ సభలు పీసా కమిటీల నిర్వీర్యం ట్రైబల్ అడ్వైజర్ కమిటీల ప్రాధాన్యత ఇవన్నీ గడిచిన ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని మండిపడ్డారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి రమాప్రభ ఈ సమస్యలపై గొంతెత్తి మాట్లాడుతున్నారని పట్టబద్ధులందరికీ కోరారు. శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల పాత్ర ప్రజా సమస్యలు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలు ప్రతిబింబించే విధంగా పరిష్కారమయ్యే విధంగా పోట్లాడుతున్నారని వారితోపాటు రమాప్రభకు కూడా ఒక ప్రజల సమస్యల కోసం మాట్లాడే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్, గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, గాలికొండ సూపర్ సర్పంచ్ రామారావు గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముర్ల చంటిబాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలు ఉంటేనే భవిష్యత్తు బంగారు బాటవుతుంది

### ఏపీ గురుకుల ఆశ్రమ కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం



చింతపల్లి మార్చి 7 ప్రభాతవార్త

ఉన్నత లక్ష్యాలు నిర్థేశించుకుని విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని ఆంధ్రప్రదేశ్ గురుకుల ఆశ్రమ కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం అన్నారు. ఆ కళాశాలలో మంగళవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం, ప్రభుత్వ జూనియర్, అమరావతి కళాశాలల ప్రధానాచార్యులు శివకుమార్, నాగార్జున, పాత్రికేయుడు దయానంద్‌లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యనభ్యసించాలన్నారు. ఈ దశలోనే తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకొనే అవకాశం ఉంటుందన్నారు. అటు ప్రాథమిక విద్య, తరువాత చదువుకోవాలనుకునే ఉన్నత విద్యలకు వారధి ఇంటర్మీడియట్ విద్య అని అన్నారు. ఉలి దెబ్బలు తింటేనే శిల శిల్పం అవుతుందని, అదే విధంగా అధ్యాపకుల సాంగత్యంలో విద్యలో మెలకువలు నేర్చుకుంటేనే ఉన్నత విద్యావంతులయ్యి భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని, తదనుగుణంగా లక్ష్యసాధన కోసం శ్రమించాలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్, అమరావతి కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదవలసలో ఆశ డే కార్యక్రమం



గూడెంకొత్తవీధి మార్చి 7 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకొని జాగ్రత్తలు గురించి, తల్లిపాలు బిడ్డకు ఇచ్చే విధానం గురించి పోసిషన్, అనుబంధం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. సైకిల్ తొక్కడం వల్ల కలిగే లాభాలు గురించి, వ్యాధులు రాకుండా తీసుకునే జాగ్రత్త గురించి వివరించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత గురించి, సైక్లింగ్‌తో ఆరోగ్యం గురించి ర్యాలీ నిర్వహించారు. డా.కోమలి హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ శ్రీనివాసరావు, సిడిపిఓ లక్ష్మీదేవి, హెచ్‌విఎస్ రోజ గోల్డ్, అంగన్వాడి సూపర్‌వైజర్ వలసమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీకేవీధి మండలంలో జోరందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### సీతంరాజు సుధాకర్ గెలుపుకు సహకరించాలంటు ప్రచారంలో పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు -ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరస వెంకటలక్ష్మి



గూడెంకొత్తవీధి మార్చి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. జీకేవీధి మండలం దామునాపల్లి, రింతాడ పాఠశాలలో మంగళవారం నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలంతా అభివృద్ధి సారధికి మద్దతు ఇవ్వా లని కోరారు. గిరిజన ప్రాంతంలో జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చేసిన అభివృద్ధిని వివరించారు. గడపగడపలోనూ సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి చేకూర్చారని చెప్పారు. ఒక్కో ఇంట్లో నాలుగైదు పథకాలు అందిస్తున్నామని ఒక్కో గడపలో ఈ మూడున్నరేళ్ల కాలంలో లక్ష నుంచి 5 లక్షల వరకూ లబ్ధి చేకూర్చిన వ్యక్తి జగన్ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికా రంలో ఉన్న పార్టీ బలపర్చిన అభ్యర్థికి మద్దతు తెలిపితే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని ఆమె తెలి పారు. జగన్‌మోహన్ రెడ్డి ఒక విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో అద్భుత పాలన కొనసాగిస్తున్నారని ఆయనకు మనకు మద్దతిస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ బలపర్చిన అభ్యర్థి గెలుపునకు పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి పార్టీకి మద్దతు తెలిపేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు చొప్పగెడ్డ ఆనంద్, దేవుడు, పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సచివాలయం కన్వీనర్ కృష్ణమూర్తి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామకృష్ణ, సర్పంచ్‌లు కృష్ణవంశీ, నాగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మోతుగూడెం/ చింతూరు మార్చి 7 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ విభాగధిపతి కె.శైలజ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను ఈ దినోత్సవ నిర్వహణకుగల కారణాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ శశికలను ఘనంగా సన్మానించారు. ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.హారతి కె.శకుంతల డి.వి.రవికుమార్ కె.శ్రీదేవి సిహెచ్ రాజబాబు కె.శ్రీలక్ష్మి పి.గౌతమి జి.సాయికుమార్, మౌనిక ఏడుకొండలు వై.ఇమ్మానుయేల, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ బాల్య వివాహానికి ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

### ఎస్సిపిసీఆర్ సభ్యులు సీతారాం



అనంతగిరి, మార్చి 7 ప్రభాతవార్త

ప్రతీ బాల్యవివాహానికి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేస్తున్నామని, చట్టాన్ని అతిక్రమించి జరిపిన వివాహాల కేసుల్లో పోక్సో చట్టాన్ని అనుసరించిన వివిధ సెక్షన్లు ఉపయోగించి కేసులు నమోదు చేయాలని సూచిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం కొత్తూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సారథ్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో బాల్య వివాహాలు వల్ల అనర్థాలు, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు పేరిట నిర్వహించిన సమీక్షలో సీతారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర బాలల హక్కుల పరి రక్షణ కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు ఈ బాల్య వివాహాల నిలుపుదలలో పూర్తి సహాయ సహకారాలు అందిం చాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేశామని అన్నారు. విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలతో పాటు అన్ని శాఖల సమన్వ యంతో అవగా హనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతగిరి చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ అధికారి సి.హెచ్.సంతోషి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరి రక్షణ కమిషన్ సభ్యులు సూచించిన విధంగా బాల్య వివాహాలు, అక్రమ దత్తతలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తాము పూర్తి ప్రణాళికతో ముందుకు వెళతామని బాల్య వివాహాలు నిర్మూలనపై చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహశీల్దార్ పి.లచ్చాపాత్రుడు, మండల విద్యాశాఖ అధికారి ఎల్.వెంకటరావు ఎటిడబ్ల్యు వెంకట రమణ, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.రాజం నాయుడు, పంచాయితీ కార్యదర్శి వరలక్ష్మి, సీఆర్పీఎఫ్ ఎ.ఎస్.ఆర్.జిల్లా కన్వీనర్, డాక్టర్ బాకా లవకుశ, మండల కన్వీనర్ గాలి నరేంద్ర వార్డు సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఆరోగ్య కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

చోడవరం మార్చి 7 ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో గల చందక వీధిలో ఉన్న శ్రీ లక్ష్మి దుర్గ నాయి బ్రాహ్మణ సంఘం వారు సుమారు 50మంది వైఎస్ఆర్సిపి పార్టీలో చెరరు. మంగళవారం వారు పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సమక్షంలో వైఎస్ఆర్సిపి లోకి చేరడంతో వారిని అభినందించి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మలువలస గోవిందా, జంపా సూరిబాబు, తామవరపు ప్రసాద్, మలివలస సన్యాసిరావు, శ్రీను, కోనేటి వాసు, అప్పారావు, మోహన్, జంప అమ్మాజీ, భవ్యవరపు రాంబాబు, అప్పలరాజు, శ్రీను, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి, మహిళా డిగ్రీ కళాశాల వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ కె.పద్మలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. (అరకులోయ, ప్రభాతవార్త)**

## జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి : గురాన అయ్యలు

విజయనగరం టౌన్, మార్చి07 (ప్రభాత వార్త) :
ఈ నెల 14న మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభ ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయని.. ఈ సభలో జనసైనికులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని జనసేన నాయకులు గురాన అయ్యలు పిలుపునిచ్చారు. జనసేన ఆవిర్భావ సభ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి మంగళవారం స్థానిక జీఎస్ఆర్ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ భవిష్యత్ ఆశల వారధి జనసేన ఆవిర్భావ సభ అని పేర్కొన్నారు. ఈ వేదిక నుండే భవిష్యత్ రాష్ట్ర రాజకీయాలకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేస్తారన్నారు. జనసేన ఆవిర్భావ దినోత్సవానికి జనసైనికులతో పాటు రాష్ట్ర క్షేమాన్ని కాంక్షించే ప్రతిఒక్కరూ ఆహ్వానితులేనన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడమే జనసేన లక్ష్యమన్నారు. రాబోయే ఎన్నికలకు జనసైనికులు ఎలా సిద్ధం కావాలో పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేస్తారన్నారు. భావితరాలకు ఎలాంటి భరోసా కల్పిస్తే మెరుగైన భవిష్యత్ అందించగలమనే అంశాలపై జనసేన పార్టీ నుంచి ప్రజల్లోకి ఒక బలమైన సందేశం పంపించేలా ఈ ఆవిర్భావ దినోత్సవ సభ ఉంటుందని స్పష్టం చేశారు. సభకు వచ్చేవారిని ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని ఆరోపించారు. సభకు వెళ్లడం తమ హక్కు అని ప్రతి జనసేన కార్యకర్త చాటి చెప్పాలన్నారు. పోలీసులు కూడా తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ పార్టీపై విమర్శలు చేసిన ప్రతి ఒక్కరికీ, సందేహాలు వ్యక్తం చేసినవారికి సభాముఖంగా పవన్ కళ్యాణ్ సమాధానం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన్‌రావు, ఎల్.రవితేజ, ఏంటి రాజేష్, ఎం.పవన్ కుమార్, పిడుగు వెంకటరావు, వై.సురేష్, సాయి, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 08 మార్చి 2023

## ఏప్రిల్ 3 నుంచి 18 వరకు పదోతరగతి పరీక్షలు



పార్వతీపురం, మార్చి 7 ప్రభాతవార్త :
వచ్చే నెల 3వ తేదీ నుండి 18 వరకు నిర్వహించనున్న పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేవిధంగా పూర్తి స్థాయిలో సన్నాహాలు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పదో తరగతి పరీక్షలు నిర్వహణ, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావం తరువాత తొలిసారిగా ఈ ఏడాది 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 5272, విద్యార్థినులు 5442, ప్రైవేట్ విద్యార్థులు 70 మంది కలిపి మొత్తం 10,784 విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్షల సమయంలో మాస్ కాపీ జరగకుండా పర్యవేక్షణకు మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్లను నియమిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సబందించి సమాచారం అందించేందుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని డిఆర్ఓ జల్లేపల్లి వెంకట రావును ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక స్ట్రాంగ్ రూం నుంచి ఆయా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించేందుకు గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు ముగిసిన తరువాత జవాబు పత్రాలను ఏరోజుకి ఆరోజు పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేయాలని పోస్టల్ సహాయ సూపరిండెంట్ జి.వి.రమణను ఆదేశించారు. ప్రశ్న పత్రాలు కేంద్రాలకు చేర్చేందుకు రవాణా సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.సత్యనారాయణ ను కోరారు. విద్యార్థిని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా బస్ సర్వీసులను నడపాలని ప్రజా రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను పి హెచ్ సి పరిధిలోని వైద్య అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి, డిఎస్‌పి సుభాష్, పార్వతీపురం, పాలకొండ ఉప విద్యాశాఖాధికారులు, పోస్టల్ సహయ సూపరిండెండెంట్, ఆర్టీసి డిపిటిఓ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



బాడంగి, మార్చి 7 ప్రభాతవార్త :
మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 13న జరగబోవు ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకోసం ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రంలో గల వసతులను ఆర్డీఓ పి.శేషశైలజ, స్థానిక తహసిల్దార్ బాలమురళికృష్ణ,పాఠశాల హెచ్ఎం త్రినాథరావుతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఓటర్లకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తహశీల్దార్ బాలమురళీకృష్ణకు సూచన చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటలను రుచి చూశారు. మెనూ సక్రమంగా పాటించాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, నాణ్యమైన బోధన అందించాలని హెచ్ఎం త్రినాథరావుకు సూచన చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## బీజేపీని ఎదుర్కొనే ధైర్యం ఎవరికీ లేదు

### – బిజెపి ఎంపీ జీవీఎల్ నర్సింగరావు



శృంగవరపుకోట, మార్చి 7 ప్రభాతవార్త :
బిజెపి పార్టీని ఎదుర్కొనే ధైర్యం ఏపార్టీకి లేదని బిజెపి పార్టీ రాజ్యసభ సభ్యులు(ఎంపీ)జీవిఎల్ నర్సింగరావు తెలిపారు. మంగళవారం ఎస్ కోటలోని ఆర్కె ఫంక్షన్ హాల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బాగంగా బిజెపి, జనసేన పార్టీల సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ జీవిఎల్ నర్సింగరావు మాట్లాడుతూ జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి, జనసేన పార్టీలు కలిసి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పీవిఎన్ మాధవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈరోజు అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందంటే అది బిజెపి పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అటు కేంద్రం లోనూ ఇటు బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ జోరుగా అభివృద్ధి జరుగుతుందని రానున్న ఎన్నికల్లో మళ్లి కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికారం చేపడుతుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత ఉందని ఇక ప్రతిపక్షంలో ఉన్న టీడీపీపార్టీ కూడా వైసీపీని ప్రశ్నించడానికి భయపడు తుందన్నారు.ఉత్తరాంధ్ర వెనుకబాటు తనానికి వైసీపీ, టీడీపీ పార్టీలే కారణమని అభివృద్ధికి కావలసిన వనరులన్నీ ఉత్తరాంధ్ర ప్రాంతంలోనే ఉన్నాయన్నారు. ఇక విశాఖ,అరుకు ప్రాంతానికి హైవే రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని త్వరలోనే కార్యరూపం దాల్చుతుందన్నారు.హైవే రోడ్ల నిర్మాణం జరిగితే అరుకు ప్రాంతం పర్యాటకంగా బాగా అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా ఎస్.కోట ప్రాంతం కూడా అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే విజయనగరం జిల్లా అభివృద్ధికి కూడా తనవంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు.అందువలన బిజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పీవిఎన్ మాధవ్‌ను గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థిస్తూ ఈసందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లక్కవరపుకోట, కొత్తవలస మండలాల్లో ఎస్.కోటలో పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ప్రచారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోట నియోజకవర్గ బిజెపిపార్టీ కన్వీనర్ సిహెచ్ఆర్కె.ప్రసాద్, ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రామకోటి, మండల బిజేపీ పార్టీ అధ్యక్షుడు ధాశరది,బిజేపిపార్టీ నాయకులు రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సాంప్రదాయ పంటలు చిరుధాన్యాలు సాగు



పాచిపెంట, మార్చి 7 ప్రభాతవార్త :
చిరుధాన్యాలు సాగు, వినియోగం గిరిజనల సాంప్రదాయమని ఈ సాంప్రదాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో విస్మరించరాదని గిరిజనుల జీవనశైలికి ఆరోగ్యానికి ఈ చిరుధాన్యాలకు ఎంతో సంబంధం ఉందని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో మంగళవారం తాడూరు పంచాయతీ లో గల శీల గ్రామంలో గిరిజన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు కష్టజీవులని ,వారికి సరైన ఆహారం చిరుధాన్యాలని కానీ ప్రస్తుతం ఎక్కువగా వరి ధాన్యాన్ని వినియోగిస్తున్నారని ఇది ఎంత మాత్రం సరికాదని ఆయన రైతులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం 2023వ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం గా ప్రకటించింది దని చిరుధాన్యాల ఆవశ్యకత వినియోగం, ప్రజలలో పెరగాలని దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీపై చిరుధాన్యాల విత్తనాలను సరఫరా చేస్తుందని కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. చిరుధాన్యాలలో ఎక్కువగా పీచు పదార్థం ఉండటం వలన మధుమేహ రోగులకు హృదయ రోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. చిరుధాన్యాలను పండించి ప్రజలకు అందించాల్సిన బాధ్యత గిరిజన రైతులు పై ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల ఆవశ్యకతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్, సిఆర్పి బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన అజెండా

### – బీజేపీ మాజీ కోశాధికారి పాకలపాటి



విజయనగరం, మార్చి07 (ప్రభాత వార్త) :
ప్రజా సంక్షేమమే ప్రధాన అజెండాగా ముందుకెళ్లి బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్‌ను గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర మాజీ కోశాధికారి పాకలపాటి సన్యాసిరాజు (మురళి) అన్నారు. మంగళవారం విజయనగరంలోని ఒక హొటల్‌లో జరిగిన ఏబీవీపీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో బీజేపీపై నమ్మకమే ఓటుగా మారుతుందన్నారు. విభజన హామీలను అమలు చేయడంతో పాటు ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం, విశాఖ రైల్వే జోన్, అమరావతి రాజధాని నిర్మాణం, విశాఖను వాణిజ్య రాజధానిగా అభివృద్ధిచేయడం వంటి పలు అంశాలను ప్రస్తావించారు. ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. ప్రత్యేక హోదా ప్రజల సెంటిమెంట్ అని, ప్రజాభిప్రాయ ప్రకారమే పార్లమెంట్ చేయాలని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దత్తత తీసుకుంటారన్నారు. ఆంధ్రా ప్రజలపై ఉన్న 10 లక్షల రూపాయల అప్పు భారాన్ని ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే తీర్చగల దన్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గంగా పరిశ్రమల స్థాపనే ప్రధానమన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు వైకాపాను గెలిపించి తప్పు చేసారని, 2024లో ఆ తప్పును దిద్దుకుని బీజేపీని గెలిపించి రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు బి.సాయికుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కాళ్ల నారాయణరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేపాడ చిరంజీవిని గెలిపించండి



రామభద్రపురం, మార్చి 7 ప్రభాతవార్త :
రామభద్రపురం మండల కేంద్రంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు కరణం భాస్కరరావు,రామభద్రపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు ఉపసర్పంచ్ చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని చింతల రామకృష్ణ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఇంటింటికి ప్రచారం చేసి పట్టబద్దులందరూ తెలుగుదేశం బలపరిచిన చిరంజీవి మాస్టర్‌ని గెలిపించి వైసీపీకి చరమగీతం పాడాలని అవినీతి అక్రమాల పాలన అంతం చేయాలని తెలుగుదేశం పాలనే మన పంతం అని దీనికోసం ప్రతీ ఒక్కరూ తమ ఓటును వేసి తెలుగుదేశం సత్తా చాటాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పూడి రామినాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సంధ్యారాణి



సాలూరు, మార్చి 7 ప్రభాతవార్త :
ఈనెల 13వ తేదీన జరగబోవు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మిడి. సంధ్యారాణి ప్రచారాన్ని మంగళవారం ఉదయం పట్టణంలో ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. మున్సిపాలిటీలో దీప్తి హైస్కూల్, సత్యసాయి జూనియర్ కాలేజి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గాడివీధి హైస్కూల్, గవర్నమెంట్ హైస్కూల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజి, ఎం.ఆర్.ఓ. ఆఫీసు, ట్రెజరీ కార్యాలయం, రూరల్ పోలీస్ స్టేషన్‌లలో పార్టీ నాయకులు కార్యకర్తలతో వెళ్లి పట్టభద్రులకు టీడీపీ అభ్యర్థి చిరంజీవిరావుని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను సంధ్యారాణి పరిశీలించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, బందావు సతీష్, పప్పల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం : ప్రిన్సిపాల్ జయశ్రీ



కొత్తవలస, మార్చి 7 ప్రభాతవార్త :
మండలంలో వియ్యంపేట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ఇంటర్ 2023 సంత్స రంలో ప్రవేశం కోసం ఈనెల 23వ తేదీ లోపు పిల్లలు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్స్‌పాల్ టి.జయశ్రీ తెలిపారు. 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) ఇంటర్, సిఇసి, యమ్ఇసి (ఇంగ్లీష్ మీడియం) మొదటి సంవత్సరం ప్రవేశనకు ఆహ్వానం కోరడం జరిగిందనీ అర్హులైన బాలికలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు, ప్రవేశ పరీక్షలు ద్వారా ఎంపిక జరుగు తుందని తెలిపారు. సమాచారం కోసం వియ్యంపేట, గురుకల పాఠశాల ప్రిన్సిపాల్‌ను ఉపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు.

## సమాజ నిర్మాణంలో స్త్రీ భాగస్వామ్యం కావాలి



గరివిడి, మార్చి 7 ప్రభాతవార్త :
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. మహిళలు విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పురోగమించాలన్నారు. కుటుంబంలో 25 మహిళ విద్యాధికురాలైతే ఆ కుటుంబం, ఆ గ్రామం, సమాజం ఉన్నతంగా ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ జాషువా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఆదర్శ మూర్తులన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు సభికుల్ని మంత్రముగ్దుల్ని చేశాయి. విద్యార్థినులు తమ హావ భావాలతో ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆనంద డోలికల్లో ఓలలాడించాయి. ఆలాపించే గీతాలు ఆహుతులను తన్మయపరిచాయి. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులకు సత్కరించి మహిళా దినోత్స ప్రాముఖ్యతను చాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపలానాదికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పంటలు పరిశీలన



గరుగుబిల్లి, మార్చి 7 ప్రభాతవార్త :
మండంలోని తోటపల్లి గ్రామంలోని ప్రకృతి వ్యవసాయం పంటలను మంగళవారం రైతులు నివర్తి ప్రసాద్, ధనుంజయరావు క్షేత్రాలను పరిశీలించడం జరిగింది. వేసవి కాలంలో కూడా భూమిని కప్పి ఉంచేలా సమ్మర్ డ్రై షోయింగ్ వేసుకోవడం వల్ల భూతాపం తగ్గుతుందని, భూమిలో సేంద్రీయ కర్బనశాతం పెరుగుతుందన్నారు. 15 నుంచి 25 రకాలు విత్తనాలు బంతులుగా చేసి పొలంలో వేసుకోవడం ద్వారా రైతులకు ఆదాయం పొందడమే కాకుండా మొక్కలలో జీవ వైవిద్యం సాదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జట్టు సంస్థ కోఆర్డినేటర్ ఎం.నూకంనాయుడు, సబ్‌డివిజనల్ యాంకర్ పర్సన్ ఎస్‌డిఎ జి.అన్నపూర్ణ, రైతులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిరంజీవి గెలుపు

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో అవసరం



విజయనగరం, మార్చి07 (ప్రభాత వార్త) :
ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు కోరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాధికుడైన, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న చిరంజీవి గెలుపు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని చెప్పారు. చిరంజీవిని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో మార్పుకు, అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ ప్రజల గొంతు వినిపించడానికి తనని గెలిపించాలని కోరారు. నిరుద్యోగ సమస్యపై పోరాడతానన్నాను. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేస్తే గెలుపు తధ్యమన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కిమిడి నాగర్జున, కరణం శివరామకృష్ణ, బొద్దల నర్సింగరావు, ప్రసాదుల ప్రసాద్, గంటా పోలినాయుడు, ఆల్తి బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి హేమంత్‌ను గెలిపించండి




విజయనగరంటౌన్, మార్చి07 (ప్రభాత వార్త) :
ఏయు విద్యార్థి నాయకుడు, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.హేమంత్ కుమార్‌ను గెలిపించాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా హేమంత్ విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి హేమంత్ కుమార్ మాట్లాడుతూ తాను గత 22 ఏళ్లుగా విద్యార్థుల ఫీజుల తగ్గింపు, నిరుద్యోగ సమస్య, రైల్వే జోన్, ప్రత్యేక హోదా తదితర డిమండ్లతో పాటు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించానన్నారు. ఆర్టికల్ 371 (డి) అమలు చేయడంతో పాటు ప్రత్యేక హోదా, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించి నట్లయితే స్థానికులకు ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని, తద్వారా ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం వచ్చే అవకాశం ఉందన్నారు. తనను గెలిపిస్తే దీని కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ బ్యాలెట్ నెంబర్ 37కి ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం గురజాడ జిల్లా కేంద్ర గ్రంథాలయం సమీపంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నిరుద్యోగ జేఏసీ విశాఖ జిల్లా అధ్యక్షులు సనపల తిరుపతిరావు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ముదిలి సంతోష్, విజయనగరం అధ్యక్షులు సంతోష్, రూప, మింది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### వెలుగు నెల్లిమర్ల మండల సమాఖ్యకు

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు



నెల్లిమర్ల, మార్చి 7 ప్రభాతవార్త :
వెలుగు నెల్లిమర్ల మండల సమాఖ్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ మండల సమాఖ్య అవార్డు లభించింది. ఈ మేరకు విజయవాడలో మంగళ వారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సెర్ఫ్ సిఇఓ ఇంజాద్ అహ్మద్, పంచాయితీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్‌ల చేతుల మీదుగా ఈ అవార్డును మండల సమాఖ్య అధ్యక్షురాలు పతివాడ రమణమ్మ, ఉపాధ్యక్షురాలు యడ్ల కాంతమ్మ అందుకున్నారు. మహిళా సంఘాల పని తీరు,సంఘాల పటిష్టత, బ్యాంకు లింకేజి రుణాల వాపసు, స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధన, స్త్రీ నిధి రుణాల వినియోగం తదితర అంశాలపై ఈ మండల వెలుగు సమాఖ్య సాధించిన ప్రగతిని పరిశీలనలోనికి తీసుకుని రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు రమణమ్మ, ఉపాధ్యక్షురాలు కాంతమ్మలతో పాటు వెలుగు ఎపిఎం లోపింటి సత్యనారాయణను జిల్లా స్థాయి అధికారులు, నెల్లిమర్ల ఎంపీడీఓ జి.గిరిబాల, ఇఓపిఆర్‌డి హెచ్.భానోజీరావు తదితరులు అభినందించారు. అలాగే ఇటీవల కాలం వరకు నెల్లిమర్ల మండల ఎపిఎంగా పనిచేసి డెంకాడ ఎపిఎంగా బదిలీ అయిన పి.విజయలక్ష్మికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎపిఎం గా ఇదే కార్యక్రమంలో అవార్డును అందజేశారు.

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
APGVB
రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం - 535005

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) శ్రీ బండి బాబ్జీ,** తండ్రి : లక్ష్మయ్య, ఆకులరెల్లి వీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా - 535558. **2) శ్రీమతి కాకాల కవిత,** భర్త : కాకాల చంద్ర శేఖర బాబు, గొల్లపల్లి పోస్ట్, బొబ్బిలి, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా - 535573. **హామీదారులు : 1) శ్రీ సంబంగి సత్యనారాయణ,** తండ్రి : ఎస్. అప్పల నాయుడు, ఇ.నెం.4-131, మారమ్మ గుడి వీధి, తిరుపతిపురం, పశ్చిమగోదావరి జిల్లా - 534134 (మొదటి హామీదారు). **2) చొక్కాపు శ్రీనివాసరావు,** తండ్రి : సిహెచ్. సన్యాసి, సి-2, మహారాణిపేట, బొబ్బిలి, విజయనగరం - 535558 (రెండవ హామీదారు). **(ఫోర్ట్ బొబ్బిలి బ్రాంచి : టిఎల్ జిపిఎబి ఖాతా నెం. 73144718414)** వారు **తేది.14-11-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.8,08,041/-** (అక్షరాల ఎనిమిది లక్షల ఎనిమిది వేల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది: 15-11-2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా **తేది.14-11-2022**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు మరియు హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది.02-03-2023**న దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.14-11-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.8,08,041/-** (అక్షరాల ఎనిమిది లక్షల ఎనిమిది వేల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది: 15-11-2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, బొబ్బిలి మున్సిపాలిటీ, బొబ్బిలి టౌన్, ఆకులరెల్లి వీధి పడమర వరుస, 5వ వార్డు, బ్లాక్ 17, సర్వే నెం.343/19పిబి లోని **333.33 చు॥గు॥ల విస్తీర్ణం** గల ఖాళీ స్థలం అనగా స్థిరాస్తి అందు సమీప డోర్ నెం.17-129/2తో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు యావత్తు ఆస్తి.

**ఐటమ్ నెం.1 : తూర్పు నుండి పడమర :** 60 అ॥లు (18.300 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 30 అ॥లు (9.150 మీ॥లు). **స్థలం మొత్తం ఏరియా 200 చ॥గ॥లు (167.22 చ॥మీ॥లు), డాక్యుమెంట్ నెం.బికె-3/44/2012, తేది.19.07.2012, ఎస్ఆర్ఓ-బొబ్బిలి. హద్దులు : తూర్పు:** మున్సిపాలిటీ సిసి రోడ్డు, **పడమర :** బండి బాబ్జీ గారి ఖాళీ స్థలం కొంతమేర మరియు కోట పోలయ్య మరియు గవరయ్య గార్ల భూమి, **ఉత్తరం:** దానకర్త శ్రీమతి కాకాల కవిత గారి ఐటమ్ నెం.2 నుండి ఖాళీ స్థలం, **దక్షిణం:** కోట పోలయ్య గారి బీడు భూమి.

**ఐటమ్ నెం.2 : తూర్పు నుండి పడమర :** 60 అ॥లు (18.300 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం:** 20 అ॥లు (6.100 మీ॥లు). **స్థలం మొత్తం ఏరియా 133.33 చ॥గ॥లు (111.47 చ॥మీ॥లు), గిఫ్ట్ డీడ్ నెం.753/2018 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.1025/2015, గిఫ్ట్ డీడ్ తేది: 22.02.2018, రెక్టిఫికేషన్ డీడ్ తేది: 05.03.2018, ఎస్ఆర్ఓ-బొబ్బిలి. హద్దులు: తూర్పు:** మున్సిపాలిటీ సిసి రోడ్డు, **పడమర :** బండి బాబ్జీ గారికి చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం:** సూరుపల్లి మరియమ్మ గారికి చెందిన ఇల్లు, **దక్షిణం:** బండి బాబ్జీ గారికి చెందిన (ఐటమ్ నెం.1) ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు.

తేది : 02-03-2023
స్థలం : విజయనగరం
అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు

# సుదర్శన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, మార్చి 7 ప్రభాతవార్త : మండలంలో భర్తాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం నిర్వహించిన సుదర్శన హోమం, ధన్వంతరి హోమంలో సతీసమేతంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజులు పాల్గొని ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు దేవాలయం వద్ద భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందు ఎస్ కోటలో దేవిబొమ్మ కూడలి వద్ద ఉన్న శ్రీలక్ష్మీ గణపతి సహిత వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి, రమా సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో జరిగిన సత్యనారాయణస్వామి వారి వ్రతం కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, కృష్ణ మహంతిపురం పిఏసీఎస్ ఇన్‌ఛార్జి ఇందుకూరి రామరాజు దంపతులు, ఎస్ కోట సర్పంచ్ సంతోషికుమారి, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెధఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, సత్యసాయి ట్రస్టు ఫర్ యూనివర్సిల్ వెల్ఫేర్ సంస్థ ప్రతినిధులు, పలువురు ఎంపిటిసిలు, వార్డుమెంబర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డోలాయాత్ర



సంతకవిటి, మార్చి 7 ప్రభాతవార్త : మండలంలో సీతారాంపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీశ్రీ సీతారాముల డోలాయాత్ర మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన సీతారామ స్వామి ఆలయంలో మంగళవారం 8 గంటలకి ఉత్తర మండపానికి స్వామివారు రావడం జరిగింది. దర్శనార్థం భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. స్వామివారి ప్రసాదాన్ని సేకరించడం జరిగింది.

# గ్లోబల్ సమ్మిట్ విజయోత్సవ సంబరాలు



పార్వతీపురం, మార్చి 7 ప్రభాతవార్త : విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ విజయం సాధించడంతో పార్వతీపురంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక రంగం కోసం సిద్ధంగా ఉన్న వనరులు, అవకాశాలను సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో ప్రపంచానికి చూపించామని అన్నారు. దేశంలోనే అత్యధిక వనరులన్న నగరంగా విశాఖ నిలుస్తుందన్నారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులను సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తెస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ పారిశ్రామిక దిగ్గజాలతో రాష్ట్ర ప్రభుత్వం 352 ఒప్పందాలతో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం సీఎం జగన్ దార్శనికతకు నిదర్శమన్నారు. యువ మఖ్యమంత్రిగా పారిశ్రామిక దిగ్గజాలను ఒక వేదిక పైకి చేర్చి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా వారిలో భరోసా నింపి భవిష్యత్తుకు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు . సీఎం జగన్ పై ఉన్న నమ్మకం గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్లో బయట పడిందన్నారు. ఈ పరిశ్రవ లోకేష్ వ్యాఖ్యాలపై స్పందిస్తూ గతంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడంలో విఫలం కావడం చేతనే నాడు పరిశ్రమల స్థాపన ప్రచారం చేసుకున్న విధంగా జరగలేదు అని నేడు తమ సీఎం వైఎస్ జగన్ పరిపాలనపై పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలగడం చేతనే ఇన్ని లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్ ఛైర్మన్ ఐ.గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎంపీపీ, స్టేట్ డైరెక్టర్లు చెవిటి వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్లు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి ఎద్దడి నివారణకు క్రాస్ ప్రోగ్రాం



బొబ్బిలి, మార్చి 7 ప్రభాతవార్త : వేసవి నీటి ఎద్దడి నివారణకు క్రాస్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు బొబ్బిలి సబ్‌డివిజన్ డివిజనల్ ఇంజనీరు డిఎంకె రెడ్డి తెలియజేసారు. మంగళవారం తన కార్యాలయంలో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ వేసవి దృష్టిలో పెట్టుకుని మండలానికి 5లక్షల రూపాయులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జగనన్న జలదీవెన మిషన్‌కు 171 పనులు మంజూరయ్యాయన్నారు. దీనికి 15కోట్ల 64లక్షల రూపాయులు మంజూరయ్యాయని అన్నారు. ఏడు వర్క్‌లు పూర్తయ్యాయని అన్నారు. పాతవర్క్‌లు 164 పనులు జరుగుతున్నాయని అన్నారు. రెండవ విడత 99 వర్కులు 45 కోట్లతో మంజూరయ్యాయని అన్నారు. మండల ప్యాకేజిగా పనులు విడుదల చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ పూర్తయితే టెండర్లు పిలుస్తామన్నారు. 164లో 5 పనులు పూర్తి చేయడానికి ఇంతవరు 8కోట్లు ఖర్చుచేసామని అన్నారు. ఇక్కడ ఒక సమస్య ఉందన్నారు. లబ్ధిదారుల వాటా కొంతవరకు చెల్లించాలని అన్నారు. నెల నెల కనీసం 50 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈపనులను బాడంగి 44గ్రామలకు 25పనులు, సిపిఎస్ స్కీమ్ దత్తిరాజేరు 20గ్రామాలకు, సిడబ్ల్యుఎస్ స్కీమ్22 గ్రామాలకు నీరందుతుందని అన్నారు. సిపిడబ్ల్యూ స్కీంలు 39ఎరకం దొరవలస, పక్కి, అంపావల్లి స్కీమ్‌ద్వారా నీరందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో 580 బోర్లు ఉన్నాయని అన్నారు. రామభద్రపురంలో కాడిందొరవలస, ఎరకందొరవలస జోగిందొరవలస 48 పిడబ్ల్యూస్కీంలో 52 గ్రామాలలో 3 ఇట్లమాడిపల్లి, మర్రివలస నర్సాపురం గ్రామాలకు సిపిఎస్ స్కీంలు అందలేదని అన్నారు. తెర్లాం 61 గ్రామాలకు 33పంచాయితీల్లో 23 సిడబ్ల్యూ స్కీంలు అందజేస్తున్నామన్నారు.


# పట్టభద్రుల ఎన్నికలో సీతంరాజును గెలిపించాలి



## నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, మార్చి 7 ప్రభాతవార్త : ఈ నెల 13వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా పర్యటించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తుందని చెప్పారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, మధ్యాహ్నభోజన పథకం వంటి పలు పథకాలతో పాటు నాడు-నేడు పేరుతో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ఘనతను గమనించాలన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి పనులే సీతంరాజు గెలుపునకు శ్రీరామరక్షగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ ఇసరపు రేవతిదేవి, విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కనకల సుజాతతో పాటు వైకాపా కార్పొరేటర్లు రేగాన రూపాదేవి, తాళ్ళపూడి సంతోషి, ముచ్చు లయ, వజ్రపు సత్యగౌరి, షకీల్, జాకీర్, కోప్షన్ సభ్యురాలు ముద్దాడ రమణి తదితరులు పాల్గొన్నారు.


# గొర్లె సీతారాంపురం చెరువులో గుర్తు తెలియని శవం లభ్యం



బొబ్బిలి, మార్చి 7 ప్రభాతవార్త : గొర్లెసీతారాంపురం గ్రామం వద్ద గుర్తు తెలియని మహిళ శవం ఉందని సిఐ నాగేశ్వర రావు తెలియజేశారు. సొమవారం మండలంలో గొర్లెసీతారాంపురం గ్రామంలో అప్పయ్య చెరువులో గుర్తు తెలియని సుమారు (50) మహిళ శవం బయటకు తీసామని అన్నారు. ఈ మహిళ ఆచూకి తెలిసిన వారు బొబ్బిలి పోలీసులు తెలియజేయాలని సిఐ నాగేశ్వరరావు తెలియజేయాలని తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## - జనసేన నాయకులు గురాన అయ్యలు




విజయనగరంటౌన్, మార్చి07 (ప్రభాత వార్త) : ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా మంగళవారం గురాన అయ్యలు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, గాజులు, పూలు సమర్పించారు. అనంతరం ఆలయ ఆవరణలో వేద పండితుల ఆశీర్వచనం అందించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు. నియోజక వర్గ ప్రజలకు మేలు జరిగేలా ముత్యాలమ్మ ఆశీర్వదించాలని వేడుకున్నట్లు గురాన అయ్యలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

## ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్



కురుపాం, మార్చి 7 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం కురుపాం మండల సమాఖ్య సమావేశం, అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా కురుపాం మండల సమాఖ్యలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందు ఉండాలని ప్రతి ఒక్కరూ లక్షాధికారిగా పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళా దినోత్సవం సందర్భంగా మండల సమాఖ్య ఓ.బి., సిబ్బంది ప్రాజెక్ట్ డైరెక్టర్ సన్మానించారు .ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో మండల సమాఖ్య ఓ.బి.సభ్యులుని, మహిళా వి. ఓఏలునీ సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సీతం రాజు సుధాకర్ గెలిపించాలి.. వైసీపీ నేతలు ప్రచారం



గుర్ల, మార్చి 7 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, ఎంపిపి ప్రతినిది పొట్నూరు సన్యాసి నాయుడు పిలుపు నిచ్చారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ (1)వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగస్తులను, ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి ఛైర్మన్ బెల్లాన బంగారునాయుడు, జమ్ము స్వామినాయుడు, మణి, గ్రామ సర్పంచ్ ప్రసాద్, రమేష్, వెంకటరమణ, జోగి నాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగి ప్రచారం!

విజయనగరం, మార్చి07 (ప్రభాత వార్త) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. అన్ని రాజకీయపక్షాలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావించాయి. దీనితో పాటే అభిమానం అవధులు దాటుతోంది. ఎన్నికల నియమావళిని కాదని మరీ కొందరు ఉద్యోగులు తగుదునమ్మా అంటూ అధికారపక్షం తరపున ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. లోపాయికారీగా ప్రచారంలో పాల్గొనడం వేరు, ప్రత్యక్షంగా ప్రచారమే చేయడం వేరు. ఒక బ్యాంకు ఉద్యోగి ఏమనుకున్నారో ఏమో, ప్రత్యక్షంగా తానే రంగంలోకి దిగారు. తానొక బ్యాంకు ఉద్యోగినన్న విషయం మరచిపోయారు. అధికార పక్షమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరపున ప్రచారం చేస్తున్నారు. అక్కడా ఇక్కడా కాదు.. ఎక్కడబడితే అక్కడే అభ్యర్థిని గెలిపించాలంటూ కరపత్రాలు పంచి మరీ ఓటు ఎక్కడ, ఎలా వేయాలో నమూనా బ్యాలెట్ పేపర్‌ను చూపించి వివరిస్తున్నారు. ఇది చూసిన విపక్షాల నేతలు ఆశ్చర్యాన్ని, ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు ఇంతలా బరితెగిస్తున్నా పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. సదరు బ్యాంకు ఉద్యోగిపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నాయి.

# సరదాగా సందడి చేసిన విద్యార్థులు



వీరఘట్టం, మార్చి 7 ప్రభాతవార్త కేరింతలు, డ్యాన్సులతో సరదాగా సందడి చేశారు మండలంలోని కంబరవలస హైస్కూల్ విద్యార్థులు. మంగళవారం పాఠశాలలో ఫేర్‌వెల్‌ను నిర్వహించారు. ఎప్పుడు నాలుగు గోడల మధ్య పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు ఒక్కసారిగా స్టేజ్‌పై స్టెప్‌లతో అదరగొట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.భాస్కరరావు మాట్లాడుతూ చదువుతో పాటు ఆట పాటలు కూడా మనిషి జీవితంలో ఒక భాగమేనని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మండలానికే ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ఫేర్‌వెల్‌ను పురస్కరించుకుని పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన నడిమింటి గంగాభవానీ, మోహన్ దంపతులు ప్లాంక్, పెన్, స్కేల్‌ను ఉచితంగా బహుకరించారు.

# పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను

## - వైసీపీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన అవనాపు విక్రమ్



విజయనగరం, మార్చి07 (ప్రభాత వార్త) : వైసీపీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛాచార్జ్‌గా ఆ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్‌ను నియమించారు. నియామకంపై అవనాపు విక్రమ్, ఆయన సతీమణి ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనపు భావనలు హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు తనకు పార్టీలో సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ, తనపై నమ్మకముంచి వైసీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్‌గా నియమించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. వైసిపి పార్టీ ఆవిర్భావం తర్వాత ఉత్తరాంధ్రలో వైసీపీ జెండా పట్టుకున్న మొదటి వ్యక్తి తన తండ్రి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అవనాపు సూరిబాబు అని గుర్తుచేశారు. ఆ నాటి నుండి నేటివరకు పదవులు ఆశించకుండా పార్టీకి పనిచెస్తూనే ఉన్నామన్నారు. పార్టీ అధినేత జగన్మోహాన రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేశామని చెప్పారు. సీఎం జగన్ తమకు, తమ కుటుంబానికి అండగా నిలిచారనీ, ఆ క్రమంలోనే తన సతీమణి అవనాపు భావనకు డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్‌గా, నేడు తనకు వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించారని తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ పథకాలను గడప గడపకు చేరువ చేయడంలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో సీతంరాజు సుధాకర్‌ని గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. పార్టీ గెలుపుకోసం నిరంతరం సైనికుల్లా పని చేస్తామన్నారు. తమకి ఈ అవకాశం కల్పించిన వైసీపీ నేతలు వై.వి. సుబ్బారెడ్డికి, వి.విజయసాయి రెడ్డికి, మంత్రి బొత్స సత్యనారాయణకి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి, జడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకి, ఎంపీ బెల్లనా చంద్రశేఖర్‌కి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ఇతర పార్టీ పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుల విలవిల



విజయనగరం కార్పొరేషన్, మార్చి 7 ప్రభాతవార్త : కేంద్రంలో 2014 నుంచి ఇంతవరకు పాలన సాగిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతోందని నవయువ సమాఖ్య (ఎన్‌వైఎస్) జిల్లా అధ్యక్షుడు మద్ది అప్పలరాజు అన్నారు. ముఖ్యంగా సామాన్యుల నడ్డివిరిగే విధంగా ఎప్పటికప్పుడు గ్యాస్‌ధరను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారం పడే విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. గ్యాస్‌ధర్ పెంపుదల నిరసనగా మంగళవారం వాల్‌పోస్టర్‌ను నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చినప్పుడు వంటగ్యాస్ ధర 410 రూపాయలు ఉండగా, నేడు 1150 రూపాయలకు చేరుకుందన్నారు. పెట్రోల్, డీజిల్, వంటనూనెలతో పాటు గ్యాస్‌ధరలను కూడా విచ్చలవిడిగా పెంచడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైఎస్ ప్రతినిధి బి.గిరిప్రసాద్, కె.బాస్కరరావు, కె.శ్రీను పాల్గొన్నారు.

# సేవా దృక్పథం ఉండే అభ్యర్థి చిరంజీవిరావు

## - మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరంటౌన్, మార్చి07 (ప్రభాత వార్త) : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం తెదేపా బలపరిచిన అభ్యర్థి డాక్టర్ చిరంజీవి రావు విజయాన్ని కోరుతూ విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. సేవా దృక్పథం ఉండే అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు అని తెలిపారు. విజయనగరం రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ, ఆదాయ పన్నుల శాఖ కార్యాలయాలు, 3వ వార్డులో పాలిటెక్నిక్ కాలేజీ, 2వ వార్డు సచివాలయం, హైస్కూల్, లంక వీధిలో సింధు రీడింగ్ రూమ్, గుమిచ్చి దగ్గర భార్గవ్ రీడింగ్ రూమ్‌ల వద్ద ప్రచారం చేశారు. విద్యావంతుడిగా సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి పోరాడతారన్నారు. బ్యాలెట్ పేపర్లోని రెండోదైన డా.వేపాడ చిరంజీవి రావు పేరు ఎదురుగా నెంబర్-1 వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సైలాడ త్రినాధరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పద్మశాలి కన్వీనర్ మాడిమి దేవేంద్రనాథ్ (భాను), మాజీ కౌన్సిలర్లు కిలాన మహేష్, కిలాని పార్వతి, సుంకర విజయలక్ష్మి, కెల్ల సూరిబాబు, అంబళ్ల సూర్య ప్రకాష్, పి.ప్రసాద్ (పి.యం.పి), రామ్‌నాయుడు, గోగుల ప్రణయ్, మాడుగుల భాను ప్రకాష్, చిప్పాడ స్వామి, బమ్మిడి లక్ష్మణరావు, రాజు (ఆర్.ఎం.పి.) గుప్తా, బలరాం, రమేష్, పైడిరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్క్రాప్ దుకాణం దగ్ధం



గజపతినగరం, మార్చి 7 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక సిమెంటు రోడ్‌లో గల ఓ స్క్రాప్ దుకాణం మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా వేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే స్థానిక అగ్ని మాపక కేంద్రం అధికారి ఎం.ఎస్.వి.రవి ప్రసాద్ తన సిబ్బందితో హుటాహుటీన ఘటన స్థలికి వచ్చి మంటలను అదుపు చేశారు.



# అరువో రామచంద్ర..!

## - వసతి గృహ విద్యార్థుల అవస్థలు! - బిల్లులు చెల్లించని వైనం!

## - ఆందోళనలో వార్డెన్లు, కాంట్రాక్టర్లు!

విజయనగరం, మార్చి07 (ప్రభాత వార్త) : బిల్లులు చెల్లించరు.. అయినా సరే విద్యార్థినీ, విద్యార్థుల కడుపునింపాల్సిందే. చేతిలో చిల్లిగవ్వలేదు. ప్రభుత్వం మొహం చాటేసింది. అలాగని విద్యార్థినీ, విద్యార్థులను గాలికొదిలేసే పరిస్థితి కాదు. పైగా పరీక్షల సీజన్. ఏం చేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో 'అరువో రామచంద్రా' అంటూ అప్పు ఇచ్చేవారికోసం కళ్లు కాయలు కాసేలా చూస్తున్నారు వసతి గృహ వార్డెన్లు, కాంట్రాక్టర్లు. జిల్లాలో అన్ని వసతిగృహాల దుస్థితి ఇలాగే ఉంది. ఏ వసతి గృహం వైపు చూసినా ఏమున్నది గర్వ కారణం, చాలీచాలని మెతుకులు, చెల్లించని బిల్లులు, అప్పు కోసం ఎదురుచూపులు అన్నట్టే ఉంది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో అన్ని వసతిగృహాల్లో అరువు కేకలు వినిపిస్తున్నాయి. అయినా సరే విద్యార్థినీ, విద్యార్థులకు ఏ లోటూ రాకుండా చూసుకునే శక్తికి మించిన బాధ్యత తప్పడం లేదు.

### అయినా తప్పదు..!

బిల్లులు చెల్లించకపోయినా, చేతిలో సొమ్ము లేకపోయినా, అప్పిచ్చే నాధుడు కనిపించకపోయినా ఆకలి ఆగదుకదా! పైగా పరీక్షల సీజన్. అన్ని వసతిగృహాల్లో విద్యార్థినీ, విద్యార్థులు లెక్కకు మిక్కిలి ఉన్నారు. ఇదీ అదీ అని లేదు. అన్ని వసతి గృహాల్లోనూ ఇదే పరిస్థితి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కేజీబీవీ వసతిగృహాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు ఒక పూట భోజనం పెట్టడం ప్రహసనంగా మారింది. కొన్ని వసతిగృహాల్లో వార్డెన్లు, మరికొన్ని వసతిగృహాల్లో కాంట్రాక్టర్లు విద్యార్థినీ, విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించాలి. ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం, సాయంత్రం ఉప పలహారం, రాత్రి భోజనం ఏర్పాటు చేయాలి. గుడ్డు, అరటిపండు మామూలే. ఇది చాలదన్నట్లు వారానికి మూడు రోజులు చికెన్ పెట్టాలంటూ ప్రభుత్వ ఆదేశాలు. అసలే భోజనం పెట్టలేని పరిస్థితి అంటే అధనంగా చికెన్ సౌకర్యం కూడా కల్పించారు. భోజనం పెట్టేందుకే డబ్బులు లేవు. 10 నెలలుగా బిల్లుల చెల్లింపు లేదు. చేతిలో చిల్లిగవ్వ లేదు. కానీ అక్కడ ఉన్నది విద్యార్థినీ, విద్యార్థులు. ఆకలికి తరతమ భేదం లేదు. వయస్సుతో నిమిత్తం లేదు. కులంతో అసలు పనిలేదు. మతం పట్టించుకోదు. రంగు, ఎత్తు, బరువుతో సంబంధం లేదు. మనిషన్నవారికి ఎవరికైనా అదే ఆకలి. సమయానికి ముద్ద పడకపోతే ఆ అవస్థ ఎలా ఉంటుందో చెప్పనక్కరలేదు. ఆకలి బాధ తెలిసినవారు కావడంతో సమయానికి డబ్బులు అందకపోయినా, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోయినా ఏదోలా విద్యార్థినీ, విద్యార్థుల కడుపు నింపేందుకు వార్డెన్లు, కాంట్రాక్టర్లు తమవంతు ప్రయత్నాలు మానడం లేదు. అయితే పిండికొద్దీ రొట్టె. డబ్బుకొద్దీ భోజనం. డబ్బులు చాలినంత లేకపోవడంతో ఉన్న సొమ్ముతోనే ఏదో సర్దుబాటు చేస్తున్నారు. అందుకనే పూర్తిస్థాయిలో భోజనం అందించకపోయినప్పటికీ విద్యార్థినీ, విద్యార్థులను మాత్రం కాలే కడుపులతో ఉంచడం లేదు. అయినా ఇలా ఎంతకాలం? రోజులు గడిచిపోతున్నాయి. డబ్బులు అందడం లేదు. అయినప్పటికీ వెనకడుగు వేయడం లేదు.

### అరువుకావాలి..!

చివరికి అప్పుచేసి విద్యార్థినీ, విద్యార్థుల కడుపునింపేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. తమకు తెలిసిన వారి నుంచి ఏదో రకంగా డబ్బు అడిగి తీసుకుంటున్నారు. ఎవరైనా ఎంతవరకు అరువు ఇవ్వగలరు. వారి పనికూడా అయిపోయింది. ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. దీనితో వార్డెన్లు, కాంట్రాక్టర్లు జుత్తు పీక్కుంటున్నారు. ఎవరు ఎదురైనా బాబ్బాబ్బాబు అంటూ అరువుకోసం చేతులు చాస్తున్నారు. పరిస్థితి వివరిస్తున్నారు. విద్యార్థినీ, విద్యార్థుల దుస్థితిని చూపిస్తున్నారు. అయినా ఎవరు మాత్రం, ఎంతవరకు కరుణిస్తారు? అందుకనే అరువు కావాలంటూ వీధినపడ్డారు. ఓ వైపు పరీక్షలు ముంచుకొస్తున్నాయి. పరీక్షల్లో సక్రమంగా, సజావుగా రాయాలంటే విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యం బాగుండాలి. ఎంత చదివినా సరిగ్గా పరీక్షల సమయంలో ఆరోగ్యం బాగుండకపోతే ఏమీ రాయలేరు. అన్నిరోజులు పడిన శ్రమ వృధా అవుతుంది. అందుకనే పరీక్షల సమయంలో విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యం కీలకమైనది. పట్టెడన్నం లేకపోతే ఆరోగ్యం సంగతి దేవుడెరుగు.. నీరసంవచ్చి పరీక్షా కేంద్రందాక వెళ్లలేరు.

### ఎవరూ పట్టించుకోవడం లేదు..!

విచిత్రం ఏమిటంటే ఇంత దారుణమైన పరిస్థితులున్నా అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. అసలు పట్టించుకోవడం లేదు. అధికారులు చొరవ తీసుకుంటే ఈ పరిస్థితిని అధిగమించవచ్చు. అంతేకాదు.. ప్రజా ప్రతినిధులు, అధికారపక్ష నేతలు స్పందించినా సరిపోతుంది. వారు ఆదుకుంటే చాలు. ఆర్థిక సాయం చేస్తే చాలు. కానీ వారు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు.

కానీ వసతి గృహ నిర్వాహ కులకు తప్పదు కదా! చూస్తూ చూస్తూ కళ్లముందు విద్యార్థినీ, విద్యార్థులు ఆకలి బాధతో నలిగిపోతుంటే వారు మాత్రం తట్టుకోగలరా? అందుకే తెగించి వీధినపడ్డారు. అరువు కావాలంటూ కనిపించిన ప్రతీ ఒక్కరిని బ్రతిమలాడుకుంటున్నారు. చివరికి ఏమౌతుందో వేచి చూడాల్సిందే.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజవర్గం కార్యాలయంలో మంగళవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ నేపధ్యంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖడైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో మర్రిపాలెం వుడా లేఅవుట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా చిన్న చిన్న ఆటలు పోటీలు కోలాటం జరిపి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఈ సృష్టికి ఆడవారే ఆధారం ఒక తల్లి, చెల్లి భార్య, ఇల్లాలిగా ప్రపంచాన్ని నడిపిస్తున్నది మహిళలే అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉంటున్నారు. నా తరుపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిలుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం అబ్జర్వర్ ఎస్ ఏ రహెమాన్ గరికిన గౌరీ, రీజనల్ కోఆర్డినేటర్ మహిళా విభాగం అడ్డాల కృపా జ్యోతి, అధ్యక్షులు జిల్లా మహిళా విభాగం బయ్యారపు రాధ, అధ్యక్షులు జిల్లా మహిళా విభాగం బయ్యావరపు రాధ, అధ్యక్షులు జిల్లా సంస్కృతిక విభాగం పాల్గొన్నారు. ఈ నియోజకవర్గం పరిధిలో మహిళా కార్పొరేటర్లు, మహిళా అనుబంధ సంఘాలు సభ్యులు మహిళా కార్పొరేషన్ సభ్యులు, మహిళా సచివాలయం కనీ ్వనర్లు మహిళా గృహ సారదులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.





## విశాఖ చేరుకున్న సినీ నేపథ్యగాయని పి.సుశీల



జగదాంబ, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని యాక్మి స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సినీ గాయని పి.సుశీల, ఉషాఉత్తప్‌ల అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న పి.సుశీలమ్మకు యాక్మి సంస్థ

## శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఘనంగా మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

విశాఖ మెయిన్‌రోడ్డు నందు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఉదయం 9గంటలకు శ్రీస్వామి వారికి మన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా మన్యుసూక్త హోమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ పూజా రుసుము 516/- గాను ప్రతినెల పౌర్ణమి తిది నాడు జరుగును అని ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణభాధ, గ్రహగోషా నివారణ కార్యసిద్ధి కలుగునని కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్సీజీలో కలర్స్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ క్యాంపెయిన్



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కలర్స్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ పేరుతో హెచ్సీజీ సందడి చేసింది. ఆసుపత్రిలోనూ సీఎంఆర్ మాల్ లోనూ వినోద కార్యక్రమాలు నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో ఆర్జేలు మాల్లోని సందర్శకుల స్టిలెట్టోస్‌లో వాక్, రన్ వంటి వివిధ కార్యకలాపాలు నిర్వహించారు. స్టిలెట్టోస్‌లో పురుషుల కోసం ప్రత్యేక ర్యాంప్ వాక్‌తో పాటు మహిళలు బూట్లు ధరించి తరచూ ఎదుర్కొనే సవాళ్లను ఈ వాక్‌లో హైలెట్ చేశారు. లింగ సమానత్వం మహిళా సాధికారత ప్రోత్సహించేందుకు సంఘీభావంగా పాల్గొన్నారు. హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిత్యకౌరా మాట్లాడుతూ హెచ్‌సీజీలో మా కలర్స్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ క్యాంపెయిన్ అద్భుతమైన విజయం సాధించినందుకు చాలా గర్వపడుతున్నామన్నారు. ఈ చొరవ మహిళల సవాళ్ల విజయాలను నొక్కి చెప్పడం లింగ సమానత్వం మహిళా సాధికారత కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. మహిళా సాధికారతను ప్రోత్సహించడంలో మా దృఢ నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ సిబ్బంది, రోగులు, మాల్లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను బలపరుద్దాం



జగదాంబ, మార్చి 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి బహుమానంగా ఇవ్వాలని ఉత్తరాంధ్ర వైసిపి సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి కోరారు. కుమారి కళ్యాణ మండపంలో జరిగిన శిష్టకరణాల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ శిష్టకరణాల ఒబిసి సాధనకుఢిల్లీ బాటపట్టి, ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి సూచించిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలన్నారు. ఏపి శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కంఠిమహంతి అనూష శశిధర్ పటా ్నయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒబిసి కూడా సాధించుకోగలమనే గట్టినమ్మకంతో ఉన్నామని, ఆ దిశగా సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైసిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలన్నారు. వైసిపి కీలక నాయులు,కో ఆప్షన్ సభ్యులుబెహారా భాస్కరరావు, బిసి కమిషన్ సభ్యులు ఫక్కి దివాకర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్ర జిల్లాల శిష్టకరణ సంఘం నాయకులు ఎస్ఎన్‌కె.మహంతి, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, కె.వెంకటేశ్వర బెనర్జీ, డివి కృష్ణారావు,డబ్బీరు వెంకట్రావు, ఆరికతోట చంద్రమౌళి, జయిత ఉమామహేశ్వరరావు, డి.హరినాథ్, బిఆర్ఎం పాత్ర, జయితిగోపి, శిష్టకరణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అపోలోలో బొటని వేలుకు అరుదైన శస్త్ర చికిత్స

ఆరిలోవ, మార్చి 7, ప్రభాతవార్త




ఆరిలోవ అపోలో హాస్పటల్స్ లో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ అండ్ హెచ్ఓడీ డా॥ అబ్దుల్ డి ఖాన్ అరుదైన మరియు క్లిష్టమైన ఆర్థోపెడిక్ సర్జరీ (థంబ్ కార్పో/మెటాకార్పల్ జాయింట్ ఆర్థోస్కోపీ హెమీ ట్రాపెజియెక్టమీ) విజయవంతంగా నిర్వహించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. 58 ఏళ్ల మహిళ గత రెండు సంవత్సరాలుగా బొటనవేలు అడుగున నొప్పితో పాటు వాపుతో బాధపడుతూ అనాల్జెసిక్స్ మరియు ఫిజియోథెరపీని ప్రయత్నించిన ఎటువంటి ఉపశమనం కలగలేదు. దీంతో ఆరిలోవ అపోలో హాస్పటల్స్ డాక్టర్ ఖాన్‌ను రోగి బంధువుల ద్వారా బాధితులు సంప్రదించగా ఆమెకు రేడియాగ్రఫీ ద్వారా బొటని వేలు అడుగుభాగంలో తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్‌ను నిర్ధారించారు. థంబ్ ఆర్థ్రోస్కోపీ అండ్ హెమీ ట్రాపెజియెక్టమీ సర్జరీని నిర్వహించి బొటని వేలను సరిచేశారు. మన ఏపీ రాష్ట్రంలో బొటన వేలి పై ఇలాంటి ప్రక్రియ జరగడం ఇదే తొలిసారని డాక్టర్ ఖాన్ తెలిపారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుకు మద్దతుగా ప్రచారం

### -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం 47వ వార్డు న్యూ బాపూజీ నగర్ 47వ వార్డు కంటిపాము కామేశ్వరితో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ప్రచారం నిర్వహించారు. మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజుర సుధకార్‌కి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసంతల అప్పారావు, సుకుమార్, రాఘవులు సురేష్, రమేష్, నరసింగ్, గంగరాజు, రాజు, జగది, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.





పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గాజువాక ఇన్‌చార్జి వైసీపీ నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి మంగళవారం ఇంటింటికి తిరిగి స్వయంగా ప్రచారం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తప్పక తమ మొదటి ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం -ప్రభాతవార్త)

## గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ విజయవంతంపై హర్షం చేసిన కె కె రాజు

### విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం వద్ద సక్సెస్ మీట్



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 3, 4 తేదీల్లో విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైందని తద్వారా అనేకమంది కి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సక్సెస్ అయిన శుభసందర్భంగా కె కె రాజు ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. అనంతరం టాపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ ఇన్వెస్టర్స సమ్మిట్ లో భారతదేశంలోని అగ్రశేణి కంపెనీలు అయిన రిలయన్స్ ఆదాని, బిర్లా గ్రూపులతో పాటు పలు ప్రముఖ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని అన్నారు. మన ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు నగరంలో ఉండి ఈ సదస్సును విజయవంతం చేశారని ఆయన అన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో 352 ఎంఓయు ద్వారా 13లక్షల 40వేల కోట్లు పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ రానున్నాయని తద్వారా 6 లక్షల పూచిలుకు ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు ఆంధ్రప్రదేశ్ కు బంగారు భవిష్యత్తు ఉందని ఈ సదస్సులో పాల్గొన్న పలు ప్రముఖ పారి శ్రామికవేత్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కువ తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రకాల రవాణా కనెక్టివిటీ కలిగిన విశాఖ నగరాన్ని ముంబాయి నగరానికి దీటుగా మన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని పలువురు కొనియాడారని అన్నారు. ఈ సదస్సు ద్వారామన ఉత్తరాంధ్ర ఖ్యాతిని ముఖ్యమంత్రి ప్రపంచ దేవాలకు పరిచయం చేశారని ఆయన అన్నారు. రెన్యుబుల్ ఎనర్జీకి సంబందించి మన ఏపీలో చేపడుతున్న పలు ప్రాజెక్ట్లు భారతదేశానికే రోల్ మోడల్ గా నిలవనున్నాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాది పద్మారెడ్డి, లీలావతి శ్రీనివాసరావు కె కామేశ్వంరి, ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు వెంగళరావు, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ, షేఖ్ జుబేర్ దుప్పలపూడి శ్రీనివాస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, అనుబంద సంఘాల జోనల్ ఇంచార్జి మహ్మద తదితరులు పాల్గొన్నారు.



## భీమా జ్యువలరీలో లక్కీ డ్రాలో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రదానం






విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

విశాఖలోని ఆశీల్‌మెట్ట దరి సంపత్ వినాయక టెంపుల్ రోడ్డు, వేమన మందిరం ఎదురుగా వున్న భీమా జ్యుయలరీ షాప్ అక్టోబర్ 2వ తేదీన 2022వ సంవత్సరంలో ప్రారంభించిన సందర్భంగా లక్కీ డ్రాను పెట్టడం జరిగింది. 1925వ సంవత్సరంలో వ్యవస్థాపకులు లక్ష్మినారాయణ బట్టర్ అలెప్పి (కేరళ) లో ప్రారంభించిన భీమా జ్యువలరీ అంచెలంచెలంగా ఎదుగుతూ మన విశాఖలో ప్రారంభించారు. ఈ నేపధ్యంలో మంగళవారం వ్యవస్థాపకులు లక్ష్మినారాయణ బట్టర్ అనంతరం వాళ్ళ మూడవ కుమారుడు అయిన డాక్టర్ బి గోవిందన్ (చైర్మన్) చేతుల మీదుగా బహుమతులు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈఓ రోహిత్‌కృష్ణ, ఫైనాన్స్ హెడ్ ఆర్ శ్రీనివాసు, విశాఖ బ్రాంచ్ మేనేజర్, సహాయ బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్నారు.మొదటి బహుమతి విజేత వివరాలు హెూండా ఆక్టీవా సిహెచ్ మేఘన, రెండువ బహుమతి విజేత వివరాలు శాంసంగ్ రెఫ్రిజిరేటర్ 225 లీటర్, మూడవ బహుమతి విజేత వివరాలు ఎల్ఈడీ టీవీ హారీష్ పాత్రుడు అని తెలిపారు. భీమా జ్యువలరీ అక్టోబర్ 2 నుంచి ఇప్పటి వరకు ఇంత మంచి ఆదరణ లభించడానికి కారణం ఆభరణాల ప్రత్యేకత అని చెప్పాలి, దానికి కారణం 97 సంవత్సరాల అనుభవం ఆభరణాలు తయారు చేయడంలో 30 సంవత్సరాలు అనుభవం కలిగిన ఆచార్యులతో తయారు చేయించడం భీమా ప్రత్యేకత అని చెప్పాలి.

## సెవెన్ ఆఫ్ నూతన టీవీసి విడుదల

విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

క్లియర్ రిఫ్రెషింగ్ డ్రింక్ 7అప్ తమ సూపర్ దూపర్ రిఫ్రెసింగ్ వేసవి ప్రచారంను తమ బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్నతో ప్రారంభించింది. ఈ చిత్రంలో 7అప్‌తో రష్మిక అనుభవాలను ప్రదర్శింఇచడంతో పాటు బ్రాండ్ నూతన స్థానాన్ని సూపర్ దూపర్ రిఫ్రెసర్‌గా భారతదేశవ్యాప్తంగా చూపుతుందనీ పెప్సీకో ఇండియా ఫ్లేవర్స్ అండ్ ఎనర్జీ సీనియర్ మార్కెంటిగ్ డైరెక్టర్ నసీబ్‌పురి అన్నారు. ఈచిత్రంలో రష్మిక, ఓ షాప్‌కీపర్‌ను 7అప్ కోసం అడుగుతుందని ఆ షాప్ కీపర్ రష్మికకు చల్లటి 7అప్ బాటిల్ అందించడం రష్మిక బాటిల్ ను తెరవడం అప్పుడు సీన్ సుదూరంలోని హిమానీ నదానికి మారుతుందన్నారు. రష్మిక పట్టుకున్న బాటిల్ ఆమె నోటి దగ్గరగా వచ్చినప్పుడు రష్మిక దగ్గరగా వస్తుంది. ఇక్కడ 7అప్ బాటిల్, ఓ అయస్కాంతంలా పనిచేస్తూ మీరు ఎక్కడ ఉన్నా, తాజా దనాన్ని మీ వైపుకు తీసుకువస్తుందనే అంశం కనిపిస్తుందన్నారు.

## డిప్యూటీ సీఎం సమక్షంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాడుగులలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు స్థానిక మహిళా ప్రజా ప్రతినిధులచేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్త్రీవాదం, లింగ అసమానతలు లేని సమాజం వైసీపీ స్థాపించిందని రాష్ట్రంలో మహిళల భద్రత కోసం దిశ యాప్ వంటి ఆధునికతను వినియోగించుకుంటూ కొనసాగుతుందని అదేవిధంగా పూర్తి సమాన సమాజాన్ని సృష్టించాలనే ఆశతో నిరంతరం ముందుకు పోతున్నామని బూడి ముత్యాలనాయుడు అన్నారు.

## శ్రీపైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

56వ వార్డు కంచరపాలెం రామ్మూర్తి పంతులుపేట నందు వేంచేసియున్న శ్రీ పైడితల్లి అమ్మవారిని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని శ్రీఅమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు, కోణతాల నరసింహారావు, పైడితల్లి అమ్మవారి దేవస్థానం కార్యవర్గ సభ్యులు, 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, ఆడారి చిన్న, నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావడంతో ప్రతిపక్షాలకు పిచ్చి పట్టుకుంది

### తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల



విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ విశాఖ వేదికగా జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ విజయవంతంగా జరిగిందని దేశంలోనే పారిశ్రామిక ప్రముఖులైన ఆదానీ అంబానీ తోపాటు ఇతర దేశాల నుంచి కూడా ప్రముఖులు వచ్చి రాష్ట్రంలో సుమారు 532 ఎంఓయు ద్వారా 13వేల లక్షల కోట్లు పెట్టుబడి వచ్చాయిని సుమారు ఆరు లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఇది చూసి ప్రతిపక్షాలు వార్వలేక జగన్మోహన్‌రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ లాంటి అజ్ఞానులు కూడా ఇన్వెస్ట్మెంట్ సమ్మెట్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తే తెలుగుదేశం పార్టీ యూస్తూ ఓర్వలేకపోతుందని గత ప్రభుత్వంలో ఇన్వెస్ట్మెంట్ సబి ్మట్ లు అంటే కేవలం ఆడంబరాలకు మాత్రమే మిగిలేవని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు అన్ని సౌకర్యాలు కలి ్పంచి రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్శించే విధంగా పనిచేస్తుందని సింగల్ విండో విధానం ద్వారా అనుమతులు జారీ చేస్తూ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైనటువంటి వాతావరణం కల్పిస్తుందని ఆమె అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో బాబు వస్తే జాబు వస్తుందని ప్రచారానికి మాత్రమే వాడుకున్నారని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయాల ద్వారా ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా రాష్ట్రంలో వివిధ రంగాలు అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని దాన్ని చూసి తెలుగుదేశం పార్టీ ఇతర ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రజలు చిదరించుకుంటున్నారని అన్నారు.

## విజెఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### సమాజ సేవలో మహిళల పాత్ర ప్రశంసనీయం



జగదాంబ, మార్చి 7, ప్రభాతవార్త

సమాజ ప్రగతి లో మహిళల పాత్ర ప్రశంసనీయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్రలు కొని యా డారు. మంగళ వారం డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్‌లో విజెఎఫ్ కార్యవర్గం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జడ్జీ చైర్‌పర్సన్ సుభద్ర, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, జీసిసి చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, జిల్లాగ్రంథాలయ చైర్‌పర్సన్ కొండారమాదేవి, రబహ్మాకుమారీస్ ప్రతినిధి బికె రామేశ్వరీలు పాల్గొన్నారు. మహిళలను ఎక్కడైతే గౌరవిస్తారో అక్కడ దేవతలు నాట్యం చేస్తారన్న పురాణ ఇతిహాస కథనాన్ని మేయర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. నింగిలో సగం నేలపై సంగం అన్నట్లు ఇప్పుడు మహిళలు అన్నిరంగాల్లో కూడా ఎనలేని ఆర్థిక పురోగతి సాధిస్తున్నారని వీరంతా పేర్కొన్నారు. అదేవిధంగా పురుషులు సహకారం లేనిదే మహిళలు కూడా పూర్తిగా రాణించలేరని కాబట్టి పరస్పర అవగాహనతోనే వీరు ముందుకు సాగాలన్నారు. నిరంతరం సమాజాభివృద్ధి కోసం పాటుపడుతున్న వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సేవలను వీరంతా కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతిఏట క్రమం తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఒకరోజు ముందుగానే ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. తమ కార్యవర్గం హయాంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రతిఏటా వారిని సత్కరించుకుంటు వస్తున్నామన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, తమ పాలకవర్గ హయాంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యమ్రకాలు పూర్తి చేశామన్నారు. కార్యదర్శి దాడి రవికుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఉపాధ్యక్షుడు ఆర్.నాగరాజ్‌పట్నాయక్ స్వాగతం పలికి మాట్లాడుతూ అన్ని పండుగలతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో సేవలందించిన వారితో పాటు ముగ్గులు పాటలు పోటీలలో విజేతలు అతిథులను కలిపి మొత్తం 32 మంది మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పి.వరలక్ష్మి, ఇరోతి ఈశ్వరావు, ఎంఎస్ఆర్‌ప్రసాద్, గయాజ్, శేకరమంత్రి తదితరులు పాల్గొన్నారు. తొలుత స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.


यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు** తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు): (1). M/s వి వి సత్యనారాయణ ఎంటర్‌ప్రైజెస్, డోర్ నెం: 18-43-10, ఏనుగుల వీధి, కొత్త సాలిపేట, మహారాణిపేట, విశాఖపట్నం-530002 మరియు తనఖాదారు(లు)/హామీదారు(లు): (2). **శ్రీ. పడాల నవీన,** D/o & లేటు శ్రీ. పడాల శ్రీనివాస రెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసురాలు, డోర్ నెం: 18-43-10, ఏనుగుల వీధి, కొత్త సాలిపేట, మహారాణిపేట, విశాఖపట్నం-530002. (3). **శ్రీ. పడాల గణేష్ రెడ్డి,** S/o & లేటు శ్రీ. పడాల శ్రీనివాస రెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసుడు, డోర్ నెం: 18-43-10, ఏనుగుల వీధి, కొత్త సాలిపేట, మహారాణిపేట, విశాఖపట్నం-530002. (4). **శ్రీమతి. రూపవతి పడాల,** W/o & టు శ్రీ. పడాల శ్రీనివాస రెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసురాలు, డోర్ నెం: 18-43-10, ఏనుగుల వీధి, కొత్త సాలిపేట, మహారాణిపేట, విశాఖపట్నం-530002. (5). **శ్రీమతి రూపవతి పడాల (హామీదారు),** భర్త: శ్రీ. పడాల శ్రీనివాస రెడ్డి, డోర్ నెం: 18-43-10, ఏనుగుల వీధి, కొత్త సాలిపేట, మహారాణిపేట, విశాఖపట్నం-530002 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తేది.28.02.2023 నాటికి బకాయి **రూ.44,02,696.70 పై. (అక్షరాల నలభై నాలుగు లక్షల రెండు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మరియు డబ్బై పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 12.04.2023**న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.**

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
| --- | --- |
| **గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 5430/2006 తేది 16.11.2006:** విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, విశాఖపట్నం, మహారాణిపేట, కొత్తసాలిపేట, విశ్వేశ్వర స్వామి గుడి దగ్గర, ఏనుగుల వీధి, వార్డు నెం. 9, బ్లాక్ నెం. 16, సర్వే నెం. 503 & 503/2, డోర్ నెం. 18-43-10 & 11, అసెస్‌మెంట్ నెం. 12481 & 13465, శ్రీమతి పడాల రూపవతి పేరున గల **149.84 చ॥గ॥ రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్.** | **రిజర్వు ధర : రూ.1,17,00,000/-** (అక్షరాల ఒక కోటి పదిహేడు లక్షల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ.11,70,000/-** (అక్షరాల పదకొండు లక్షల డబ్బై వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : రూ.1,00,000/-** (అక్షరాల లక్ష రూపాయలు) |

**బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.**

1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ **www.mstcecommerce** ద్వారా నిర్వహించబడును.

2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.

3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: **www.unionbankofindia.co.in** లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన**

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 03.03.2023
స్థలం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

## ఘనంగా గంగాదేవి గావు పండుగ.. విరాళం అందించిన గవిరెడ్డి



మాడుగుల మార్చి 7 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలం అడవుల అగ్రహారం గ్రామంలో శ్రీ గంగాదేవి గావు పండుగ ఘనంగా జరిగింది. ప్రజలంతా అమ్మవారికి పసుపు కుంకుమ అందజేసి తీర్థప్రసాదల స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రామానాయుడు రూ.10వేలు విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. అనంతరం కమిటీ తరపున రామానాయుడుని ఘనంగా సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు ఎంపీటీసీలు పైల ముత్యాల నాయుడు, గాడి ప్రసాద్ మాస్టర్, గోకాడ ఝాన్సీ, వైస్ సర్పంచ్ గుంపాన ధర్మయ్య, దారబోయిన గోవిందా, చెల్లయ్య, రైవాడ నానాజి, బైలపూడి గణేష్, వరాహపురం రమణ, రాజు, కొత్తూరు ఈశ్వరరావు అడవుల అగ్రహారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మ రక్షణకు తైక్వాండో శిక్షణ

చోడవరం మార్చి 7 ప్రభాతవార్త

చోడవరం గవర్నమెంట్ హైస్కూల్స్, గోవాడ, లక్కవరం ఉమ్మడి జిల్లా స్కూల్స్‌లో బాలికలకు తైక్వాండో శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆర్ఎంఎస్ఏ రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభి యాన్, సమగ్ర శిక్ష అభియాన్ ఎస్ఎస్ఏలో భాగంగా బాలికల ఆత్మ రక్షణ నైపుణ్యంలో భాగంగా తైక్వాండో శిక్షణ తరగతులు బండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మార్షల్ ఆర్ట్ ఫౌండర్ మాస్టర్ చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి హర్ష వర్ధన ప్రసాద్ ఉమ్మడి జిల్లా తైక్వాండో అసోసియేషన్ నిర్వహణలో ఈ నెలలో 7వ తేది నుండి ప్రారంభమై ఏప్రిల్ నెల 24 వరకు 15 ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడునని తెలిపారు. ప్రభుత్వ హైస్కూల్స్ యూపీ స్కూల్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ తైక్వాండో శిక్షణ ఆత్మ రక్షణలో భాగంగా ప్రతి స్కూల్లో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ క్యాంప్స్‌లో తైక్వాండో శిక్షణ తరగతులు జరుగుతాయి. ఏఎస్ఆర్, అనకాపల్లి, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో సుమారుగా 800 స్కూల్స్‌లో 6నుండి 9వ తరగతి, ఇంటర్ వరకు బాలికలకు ఆత్మరక్షణ నైపుణ్యంలో తైక్వాండో యుద్ధ క్రీడను విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఆయా మండలాలో బ్లాక్ బెల్ట్‌లో ఉత్తీర్ణత సాదించిన కోచ్ లు శిక్షణ ఇవ్వబడునని అనకాపల్లి, ఎఎస్ఆర్ ఇన్చార్జ్‌లుగా చవల చంద్రశేఖర్, పాడేరు కొండపల్లి సూర్యలను నియమించినట్టుగా, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, సెల్ఫ్ డిఫేన్స్ ట్రైనింగ్ ఇన్చార్జ్ పల్లం మురళీ కృష్ణ తెలిపారు పిడిలు రమేష్, సంధ్యరాణి, నాగమణి, కోచ్ ఎం.సంతోషి లక్ష్మి పాల్గొన్నారు.

## వేపాడను అధిక మెజార్టీతో గెలిపించండి

మాడుగుల మార్చి 7 ప్రభాతవార్త



టిడిపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు, గవిరెడ్డి రామానా యుడు, ఇంచార్జి పీవీజీ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మాడుగుల నియోజక వర్గ పరిధిలో గల కె కోటపాడు మండలం, ఏ కోడూరు జెడ్‌పిహెచ్ స్కూల్ ఉపాధ్యాయలను, సిబ్బందిని, పట్టభద్రులని కలిసి వేపాడ చిరంజీవికి మద్దతు కోరారు. నాయకులు మాట్లాడుతూ టిడిపి అభ్యర్థి చిరంజీవిరావు పేరు బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నంబర్2లో ఉంటుందని ఆ కాలమ్ లో ఫోటో ఎదురుగా 1 అని వ్రాసి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని చెప్పారు. రొంగలి మహేష్, సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, లెక్కల మల్లేశ్వర రావు, లెక్కల అవతారం, పోతల చిన్నాయిడు, దాడి ఎరుకునాయుడు, కసిరెడ్డి అప్పలనాయుడు, జురెడ్డి రాము, వెలగల పైడం నాయుడు, లెక్కల అప్పలనాయుడు మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. అలాగే కే కోటపాడు మండలం కింతాడ పంచాయితీ, జోగన్నపాలెం గ్రామం లో పట్టభద్రులను కలిసి ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు విజయానికి మద్దతుగా మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైల ప్రసాదరావు మంగళవారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, కింతాడ మాజి సర్పంచ్ బండారు నరసింహనాయుడు, వెలగల పైడంనాయుడు, పిల్లల రమణ పాల్గొన్నారు.

## పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రామప్రభను గెలిపించండి



అరకులోయ మార్చి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ (పిడిఎఫ్) అభ్యర్థి డా.కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచా రం నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని, భవి ష్యత్తులో శాసనమండలిలో సమస్యలపై గొంతెత్తి మాట్లాడేవారిని గెలిపించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్య లను పరిష్కరించడంలో అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు విఫలం అయ్యారని అన్నారు. 250 ప్రజా సంఘాలు మద్దతుతో పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రామప్రభ పోటీ చేస్తున్నారని, పట్టభద్రులందరూ ఆమెకు తమ మద్దతు తెలిపి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం కార్యదర్శి పి రామన్న పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలి : విశాఖ నగర పోలీస్ కమిషనర్ సతీమణి విజయలక్ష్మి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో ఉన్నత స్థితికి చేరుకొని స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటు తూనే ఉన్నారని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సతీమణి సిహెచ్.విజయలక్ష్మి అన్నారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశాఖ సిటీ పోలీస్, పోలీస్ బ్యారెక్స్, కళ్యాణ మండపం వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మెడికల్ క్యాంప్ ను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆయా కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయ న్నారు. పూర్వ కాల పద్దతులు పాటిస్తూ మట్టి కుండలలో వంటకాలు చేయటం ఆరోగ్యానికి ఉత్తమమ న్నారు. అలా పాటించడం వలన కరోనా వంటి వైరస్ బారిన తాము పడలేదన్నారు. మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటంతో అధిక ఒత్తిడికి లోనవుతామని, ఎలక్ట్రానిక్ పరికరాలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సీపీ సతీమణి విజయలక్ష్మితో పాటుగా లా అండ్ ఆర్డర్ డీసీపీ-1 సతీమణి అనీషా గరుడ్, లా అండ్ ఆర్డర్ డిసిపి-2 సతీమణి కే.లతా రెడ్డి, రీజనల్ పోలీస్ హాస్పిటల్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ పి.పద్మజ, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ డా.సుభద్ర, అక్షయ హాస్పిటల్ డా.గీతాశ్రీకాంత్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. నగర పోలీసు కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ క్యాంపులో మహిళా సిబ్బంది, పోలీసు మహిళా కుటుంబ సభ్యులు, మహిళా పోలీసులు సుమారు 300 మంది హాజరై క్యాన్సర్ సంబంధిత పరీక్షలు, గైనిక్ పరీక్షలు, ఇతర పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## కుటుంబం అభివృద్ధికి శ్రమించేది మహిళలే: ఐటీడీఏ పీఓ గోపాలకృష్ణ

పాడేరు, మార్చి7,ప్రభాతవార్త




సమాజంలో కుటుంబం అభివృద్ధికి నిరంతరం శ్రమిం చేది మహిళలేనని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. పాడేరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పాడేరు కాఫీ హౌస్ లో మంగళవారం నిర్వ హించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు పిఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పిఓ మాట్లాడు తూ మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిశ చట్టం, నిర్భయ చట్టం, పోస్కో చట్టం వంటి అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని పిఓ గోపాలకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు విద్యా జాతి అభివృద్ధి దోహదపడుతుందన్నారు. కుటుంబం వ్యవస్థ, వివాహ వ్యవస్థపై అవగాహన ఉండాల న్నారు. ప్రతి ప్రభుత్వ కుటుంబాలకు ఒక వాలంటీర్ ఉన్నారని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించా లని ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు.ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. అనంతరం పిఓ, ఎస్పీ, ఐసీడీఎస్ అధికారులను ఘనంగా సత్క రించారు. ఐసీడీఎస్ పీడీ ఎన్.సూర్యలక్ష్మి, డీఈఓ డా.పి.రమేష్, ఎడీఎమ్ఓ ఎల్.లజని, సీడీపీఓ పి.జాన్సిరాణి, ఇన్చార్జి డీ ఎమ్ అండ్ హెచ్ ఓ భారతీకుమారి, ఎమ్.గంగాభవాని, డా.కె.హిమబిందు, వి.రమణి కుమారి, సీడీపీవోలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావును గెలిపించండి

### రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు విస్తృత ప్రచారం

పాడేరు, మార్చి7,ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్ర బాబు నాయుడు బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల తెలుగు దేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రతి ఒక్క పట్టభ ద్రుల వద్దకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు విస్తృత గా ప్రచారం నిర్వహించారు. మంగళవారం పాడేరు మండలం వంతాడపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న పట్టభద్రులను నాగరాజు దేశం పార్టీ కలిసి పట్టభద్రులను కరపత్రాలను అందజేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బొర్రా నాగరాజు కోరారు. వంతాడపల్లి మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు, పాడేరు టిడిపి నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బుక్కా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి ఐటీ విభాగపు జిల్లా అధ్యక్షులుగా పోతంశెట్టి రాజేష్

నక్కపల్లి ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగపు జిల్లా అధ్యక్షులుగా మండలంలోని కాగిత సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ను రాష్ట్ర పార్టీ నాయకత్వం నియమించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ ప్రకటించారు. తన నియమకానికి కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రాజేష్ని మండలానికి చెందిన పార్టీ నాయకులు అభినందించారు.

## యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా గార రాజబాబు

నక్కపల్లి, మార్చి 7 ప్రభాతవార్త



నక్కపల్లి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం మంగళవారం నక్కపల్లి మెయిన్ స్కూల్ నందు జరిగినది. ఈ సమావేశం నందు యుటిఎఫ్ నక్కపల్లి మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగి నది. జిల్లా కోశాధికారైన జే.వి.ఎన్.పి.రాజు ఆధ్వర్యం లో మండల నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికలలో నక్కపల్లి యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షునిగా డి.ఆర్.కే.శాస్త్రి, అధ్యక్షునిగా గారా రాజ బాబు, సహాధ్యక్షులుగా గణేష్ చంద్ర లక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శిగా టి.నానాజీ, కోశాధికారి గా సి.హెచ్.ఏ.ఎస్.ఎన్ మూర్తి, కార్యదర్శులుగా జి.మహేష్, జి.ప్రవీణ్, పి.అప్పలరాజు, ఎస్.సతీష్, కుమారి బి.దయా వరలక్ష్మి, ఎం.శిరీష, ఎస్.ప్రసాద్ వి.లక్ష్మీనారాయణమ్మ ఎన్నుకొనగా మిగతా అను బంధ సంఘాల ఎన్నికలను రాజు నిర్వహించారు. మహిళా కార్యదర్శిగా బి.నాగమణి, జిల్లా కౌన్సిలర్లు గా పి.వెంకట్రావు, ఏ.శ్రీనివాస్, వై.ఉమాదేవి, పి.శ్రీకాంత్, మాడెం సత్యనారాయణ ఆడిట్ కమిటీ కన్వీనర్లుగా ఎం.బాబురావు, కే.వి.వి.సత్యనారాయణ, కే.రామచంద్రరావు, బి.లలితారాణి, కల్చరల్ కమిటీ సభ్యులుగా ఈ.సత్యనారాయణ, మాడెం సత్యనారాయణ, ఎం.ఎస్.ఎల్.ప్రశాంతి అకాడమిక్ కమిటీ సభ్యులుగా ఎం.అనిల్‌కుమార్ రాజా, s.జయరాజు, ఎస్.వి.ఎస్ రూప, సి.పి.ఎస్. కమిటీ సభ్య లుగా ఎం.జయనాయక్, పి.దుర్గాప్రసాద్, ఏ.మోహన్, జి.రాజు ఎన్నికైనారు. ఎన్నికైన సభ్యులందరూ సంఘ బలోపేతం గురించి ఉపాధ్యాయుల శ్రేయస్సు గురించి పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

## గోవింద నామ స్మరణతో మారుమోగిన ఉప్మాక వెంకన్న ఆలయం

### ఘనంగా చక్రస్నానం... రాజయ్యపేట తీరంలో భక్తుల సందడి...

నక్కపల్లి, మార్చి 7 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం పౌర్ణమి కావడంతో వేల సంఖ్యలో భక్తులు ఉప మాక ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నక్కపల్లి ను నుంచి ఉపమాక ఆలయం వరకూ వున్న ప్రధాన రహ దారి కిటకిటలాడిపోయింది. పలుమార్లు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం లోపల, బయట వున్న క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గోవింద నామ స్మరణతో ఆలయమంతా మారుమోగింది. కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించు కున్నారు. మధ్యాహ్నం చూర్ణోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమాలను ఆలయ ఆచార, వ్యవహారాల మేరకు అర్చకుల బృందం నిర్వహించింది. సాయంత్రం రాజాధిరాజ వాహనంపై ఉభయదేవేరులతో కూడిన కల్యాణ వేంకటేశ్వరుడిని అలంకరించి ఇక్కడకు నాలుగు కిలోమీటర్లు దూరంలో వున్న రాజయ్యపేట సముద్రతీరానికి తీసుకెళ్లారు. అక్కడ తీరంలో సుదర్శన పెరుమాళ్ ఉత్సవమూర్తికి సముద్రజలాలతో చక్రస్నానం చేయించేటప్పుడు భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. వేలాదిగా వచ్చిన భక్తులతో తీరంలో సందడి నెలకొంది. తదుపరి స్వామివారికి ప్రత్యేక పూజలు, నీరాజన మంత్రపుష్పాలు, నైవేద్యా లు సమర్పించారు. అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, శేషాచా ర్యులు, గోపాలచార్యులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా తీరంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎస్సై శిరీష ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

## తీరంలో సహాయ కార్యక్రమాలు



నక్కపల్లి, మార్చి 7 ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా మంగళవారం పౌర్ణమి పురస్కరించుకొని సముద్రతీరంలో పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులకు పలు సంస్థలు సహాయ కార్యక్రమాలను అందజేశారు. ఈ మేరకు ఉప్మాక ఏపీ ట్రాన్స్‌కో సిబ్బంది డిఈ లక్ష్మణరావు ఏఈ కృష్ణ సారధ్యంలో భక్తులకు పులిహార పంపిణీ, త్రాగునీటి సదుపాయాన్ని కల్పించారు. నక్కపల్లి పట్టణానికి చెందిన నున్న గుప్తా, సింగంశెట్టి బాబ్జి, కొప్పిశెట్టి సతీష్‌లో ఆధ్వర్యంలో పులిహార ప్రసాదాన్ని పంపిణీ చేశారు. నక్కపల్లి చెందిన మాజీ కాంగ్రెస్ నాయకులు మేడేటి శంకర్ ఆలయం ఆవరణలో భక్తులకు మంచినీటి ప్యాకెట్లను అందజేశారు.

## వేపాడ చిరంజీవిని గెలిపించుకుందాం

నక్కపల్లి, మార్చి 7 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి టిడిపి అభ్యర్థిగా వేపాడ చిరంజీవిరావులో గెలిపించు కునే విషయంలో సహకరించాలని పట్టభద్రులను రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ నాయకులు మం గళవారం కలసి విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వారిని కలసి చిరంజీవి రావు మాస్టారు గెలుపు కోసం మీ ఓటును వెయ్యాలని విన్నవించుకున్నారు. ఇదిలా ఉండగా ఎస్.రాయవరం మండలంలో పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం పార్టీ నాయకులు గుర్రం రామకృష్ణ, వంగలపూడి గోవిందుల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు సారధ్యంలో పట్టభద్రులను కలసి చిరంజీవిరావును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించా లని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పిక్కి గంగరాజు, పిక్కి కోదండరావు, మడదా రాంబాబు, వాసపల్లి శివ, వాసపల్లి రాము, చేపల రామకృష్ణ, కారే నల్ల తదితరులు ఉన్నారు.

## చిరంజీవిరావు మద్దతుగా ప్రచారం




నక్కపల్లి, మార్చి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావు గెలిపిం చాలని కోరుతూ తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం గోడిచెర్ల గ్రామంలో ఎమ్మెల్సీ చిరంజీవి రావు మద్దతుగా మంగళవారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకట రమణ పార్టీ నాయకులతో ప్రచారం నిర్వహించారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు నల్ల దొరబాబు, బొట్ట రమణ, గొర్ల బాబ్జి, బొడ్డపు నూకరాజు, సోమిశెట్టి ఆనందరావులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య హనుమాన్ శోభాయాత్ర

ఎస్.రాయవరం. మార్చి 7ప్రభాతవార్త



అడ్డురోడు అభయాంజనేయస్వామి వారి శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. మంగళ వారం ఉద యం అడ్డురోడ్డు వర్తకసంఘం నేతృత్వంలో బత్తుల జగదీష్ ఇంటి వద్ద నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని భక్తుల శ్రీరామనామ జయజయధ్వానాల మధ్య శోభాయాత్ర ప్రారంభమైంది. అడ్డురోడ్డు నాలుగు రోడ్లలో శోభాయాత్ర లో వర్తక సంఘ కుటుంబసభ్యులు పాల్గొనగా, రాజస్థానీ యులకు హోళి సందర్భంగా శోభాయాత్రలో రాజస్థానీ యువత పాల్గొని నృత్యాలతో అలరించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పశువులు కోల్పోయిన గిరి రైతులకు పశువులు

### కలెక్టర్, ఎస్పీ చొరవతో చరిత్రలో మొదటిసారిగా సింహాచలం దేవస్థానం ఔదార్యం



పాడేరు, మార్చి7,ప్రభాతవార్త

పిడుగు పాటుతో పశువులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి సతీష్ కుమార్‌ల చొరవ, సింహాచలం వరాహ నృసింహ స్వామి దేవస్థానం ఔదార్యం కలగలిపి గిరి రైతులకు భరోసానిచ్చిం ది. గత ఏడాది కాలంలో పెదబయలు మండలం కొరవంగి పంచాయతీ చింతలవీధి, లింగేటి పంచాయితీ ఒనకొత్తూరు, ఇంజరి పంచాయితీ జమదంగి, ఇంజరి గ్రామాల్లో పిడుగులు పడి సుమారు 150 పశువులు మృతి చెం దిన సంఘటన తెలిసిందే. పశువుల మృతితో పశు సంపద మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న 33 కుటుంబాల వారు దిక్కుతోచని స్థితికి చేరుకున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ నుండి ఎటువంటి సహాయం రానందున వారికి ఏదో రకంగా సహాయం చేసి ఆదుకో వాలని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సతీష్ కుమార్ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా సింహాచలం వరహ నృసింహస్వామి దేవస్థానంకు గిరిజను లకు పశువులు ఇచ్చి ఆదుకోవాలని లేఖ రాశారు. దేవస్థానం అధికారులు స్పందించి వారికి పశువులు ఇవ్వడానికి అంగీకరించారు. పెదబయలు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.రాజారవి కుమార్, డిఎస్పీ వెంకట్రావులకు ప్రత్యేకంగా విధులు అప్పగించారు. సోమవారం ఉదయం లబ్ధిదారుల ఆధార్ ఆధారంగా డాక్యుమెంటేషన్ పూర్తి చేసి కలెక్టర్ ఏర్పాటు చేసిన వాహనాల్లో ఆయా పశువులను లబ్ధిదారుల గ్రామాలకు తరలించే విధంగా జిల్లా పాలనా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంది. సింహాచలం గోశాల ఆవరణ లో లబ్ధిదారుల ఆధార్ ఆధారంగా వారికి సుమారు రూ.04. 50 కోట్ల విలువగల 150 పశువులను అందజేశారు. చింతలవీధి గ్రామానికి చెందిన 11 మంది లబ్ధి దారులు, ఇంజరి గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులు, జమదంగి గ్రామానికి చెందిన 13 మంది లబ్ధిదారులు, వనకొత్తూరు గ్రామానికి చెందినా ఐదుగురు లబ్ధిదారులు సింహాచలం దేవస్థానం గోశాల నుండి పశువులను పొందిన వారిలో ఉన్నారు. ఈ 33 మంది లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవు. వీరంతా కలక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సతీష్ కుమార్‌లకు రుణపడి ఉన్నామని వారి చొరవతోనే కోల్పోయిన పశు సంపద తిరిగి వచ్చిందని వారికి కృతజ్ఞతలు తెలిశారు. దేవస్థానం ట్రస్టీ దినేష్ రాజ్, ఇ.ఓలకు లబ్ధిదారులు ధన్యవా దాలు తెలిపారు. పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.రాజా రవికుమార్ బృందాన్ని, డిఎస్పీ వెంకటరావు బృందాన్ని జిల్లా కలక్టర్, ఎస్పీలు అభినందించారు. మంగళవారం సాయంత్రం రెండవ దఫాగా వ్యాన్‌లో పాడేరు మీదుగా పెదబయలు రవాణా చేస్తున్న వ్యాన్ అంబేద్కర్ జంక్షన్ వద్ద జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌పై ఆవులను పరిశీలించి లబ్ధిదారులతో కొంతసేపు మాట్లాడి వ్యాన్‌ను లబ్ధిదారుల గ్రామాలకు కలెక్టర్, ఎస్పీ పంపించారు.

## జిల్లా అత్యున్నత పదవిలో ఓ పీవీటీజీ మహిళ

### టీచర్‌గా ప్రారంభమై నేడు జెడ్పీ చైర్‌పర్సన్ స్థాయికి ఎదిగి జెడ్పీలో

### అఆ...ల నుంచే అధ్యాయం నేడు పాలనాదక్షకులంటూ ప్రశంసలు

ముంచంగిపుట్టు, మార్చి 7 ప్రభాతవార్త



ఒక ఇంటిని అత్యంత గొప్పగా తీర్చిదిద్దగలిగే వ్యక్తి ఓ జిల్లా అత్యు న్నత పదవిని అలంకరిస్తే... రేపటి అత్యద్భుత సమాజ నిర్మా తలను తయారు చేసే వ్యక్తికి గొప్ప పాలన బాధ్యతలు అప్పగిస్తే.. ఆ వ్యక్తి మహిళే అయితే ...ఆ ఫలితాలు ఎలా ఉంటాయో ఊహిం చవచ్చు... నవ సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైన మహిళ విద్యావంతురాలైతే ఆమెకు పరిపాలన బాధ్యతలు అప్పగిస్తే వాటి నుంచి వచ్చే సత్ఫలితాలను ఊహించడం కూడా అంత సులువు కాదు... నవ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలక మైంది అన్నది కేవలం వారు విద్యావంతులైనప్పుడు మాత్రమే అది సాధ్యం అవుతుందన్నది కూడా అంతే. అందుకే కుల, మత, వర్గ భాష్యాలు కాకుండా చదువు- మహిళా అనే రెండే రెండు అంశాలను ప్రధాన ప్రాధమ్యాలుగా తీసుకొని పెద్ద బాధ్యతలు అప్పగిస్తే ఎటువంటి ఫలితాలు ఆశించొచ్చో నేడు విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాలన చూస్తే అర్థమవుతోంది. అడవిలో కొండల్లో కోనల్లో పోడి వ్యవసాయం చేసుకుని బ్రతికే కుటుంబానికి రాజ కీయ పదవులు అలంకరించడం అనేది అందులోనూ మహిళ ఆ తరహా పదవులను పొందడం అన్నది అత్యంత అరుదైన విషయం. కానీ నేడు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఉన్న జల్లిపల్లి సుభద్ర అటువంటి అత్యున్నత స్థాయి పదవిని అలంకరించారు. నమ్మకంతో ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను అత్యంత దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు.

**సుభద్ర కుటుంబ నేపథ్యం ....**

సుభద్ర కుటుంబ నేపథ్యం ఒకసారి చూస్తే విశాఖ జిల్లాకు అత్యంత మారుమూల ప్రాంతం అల్లూరి సీతారామరాజు జిల్లా ఒడిశాకు బోర్డర్‌లో ఉన్న ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ఈ గ్రామంలో పీవీటీజీ తెగకు చెందిన మహిళ. ఆదిమానవుని కాలం నుంచి అడవిలో ఏ ప్రాంతానికి వెళ్తే ఆ ప్రాం తంలో అక్కడున్న భూమిని దున్నుకొని కొంతకాలం సాగు చేసుకొని దాని ద్వారా వచ్చే ఫలసాయాన్ని ఆహారంగా తీసుకొని మరో ప్రాంతానికి తరలి వెళ్లే కుటుంబానికి చెందినటువంటి తెగవారు రోజువారి జీవనం గడవడమే అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న తెగ ఏదైనా ఉందంటే అది పీవీటీసీగానే చెబుతారు. అటువంటి తెగకు చెందిన మహిళ జల్లిపల్లి సుభద్ర. జీవన విధానంలో సంపూర్ణమైన మార్పులు రావాలి... అది విద్యతోనే సాధ్యమని బలంగా తన కుటుంబం నమ్మడంతో ఈమెకు ఆమె తల్లిదండ్రులు సహకారం అందించారు. సుభద్ర ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాక తమ సమీప బంధువు మూర్తితో 2005లో వివాహం జరిగింది.

**పెళ్లయినా సరే చదువు ఆపలేదు**

సాధారణంగా వివాహం విద్యా నాశనం అంటారు కానీ... జల్లిపల్లి సుభద్రకి 2005లో పెళ్లయిన తర్వా త కూడా తను చదువుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నారు. దానికి తన భర్త సహకారం, అత్తమామల మద్దతు బలంగా ఉండటంతో ఈమె డిగ్రీ కూడా చదవ గలిగారు. ఆ తర్వాత ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చిన తనకు ఒక పక్క పరిచర్యలు చేస్తూనే మరోపక్క సుమారు 240 కిలోమీటర్లు ఒక రోజులో ప్రయాణం చేస్తూ బీఈడీ చదువుకోవడానికి చోడవరం వచ్చేవారు. ఆ తర్వాత తెలుగులో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు. ఆ తర్వాత తన కుటుంబాల్లో మెరుగైన జీవన విధానం కోసం పాడేరులోని సెయింటాన్స్ పాఠశాలలో టీచర్‌గా చేరారు. అక్కడ కూడా అత్యుత్తమ ఉపాధ్యాయు రాలుగా పేరు కూడా సంపాదించుకోగలిగారు.

**ఒకపక్క టీచర్‌గా మరోపక్క జెడ్పిటిసి అభ్యర్థిగా....**

ఇదే తరుణంలో సెయింటెన్స్ పాఠశాలలో ఒక పక్క టీచర్‌గా తన బాధ్యతలు నిర్వర్తించుకుంటూ రోజు వారి పనుల్లో నిమగ్నమైనటువంటి సుభద్రకి అనుకోని పరిస్థితుల్లో రాజకీయ అరంగేట్రం చేయాల్సిన టువంటి అవసరం ఏర్పడింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ముంచింగిపుట్టు మండలం నుంచి ఎవరు బరిలో నిలిస్తే గెలిచే అవకాశం ఉంటుందనే విషయం చర్చకొచ్చినప్పుడు అరబీరు జగబంధు పేరును అందరూ ప్రతిపాదించారు. పార్టీలో ఆయనకు మంచి పేరు ఉండడం ...మండలంలో ప్రతి గ్రా మంలోనూ ఆయనకు సంబంధాలు ఉండడం... పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడం... ఆయనై తేనే బాగుంటుందని కృతనిశ్చయాన్ని పార్టీ వ్యక్తం చేసింది. ఈ తరుణంలో జెడ్పిటిసి అభ్యర్థిగా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలని స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ కోరినప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీదారులకు ముగ్గురు పిల్లలు ఉండకూడదనే ఒకే ఒక్క నిబంధన వల్ల ఆయన ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేకుండా చేసింది. కానీ ఆయన మీద ఉన్న నమ్మకం మండలంలో ఆయనకు ఉన్నటువంటి ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకొని పాల్గుణ జగబంధుకు నచ్చినటువంటి వ్యక్తిని ఎన్నికల బరిలో నిలవాలని సూచించి ఆ స్థానాన్ని ఆయనకే వదిలేసి వెళ్ళిపోయారు. అనేక ఆలో చనలు సమాలోచన చేసిన తర్వాత చిట్ట చివరిగా సెయింటాన్స్‌లో టీచర్‌గా చేస్తున్న తన సోదరి సుభ ద్రని జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో నిలుచుకోవాలని ఆయన సూచించడం జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అంగీకరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిగా అణగారిన వర్గాలు, ఇప్పటికీ స్వతంత్ర ఫలాలు అందనటువంటి వారికి ఈ పదవిని ఇవ్వాలనే ఒక దృఢ సంకల్పంతో అందులోనూ మహిళ అయితే బాగుంటుందని అటువంటి సద్భావనతో సుభద్ర పేరుని మొదట్లోనే ఖరారు చేశారు.

**ఎన్నికల ఫలితాలు రాకముందే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర**

సాధారణంగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ పదవి అనేది చాలా సమర్థులకు విద్యావంతు లకు మాత్రమే ఇస్తేనే న్యాయం జరుగుతుందన్నది ఏ పార్టీలో నుంచి అయినా సరే వస్తుంది. ఆ మాదిరి గానే విద్యావంతురాలు నవసమాజ నిర్మాణంలో భాగస్వాములైన సుభద్రకు ఈ పదవీ బాధ్యతలు అప్ప గిస్తే ఖచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గట్టిగా నమ్మా రని అందుకే ఎన్నికల ఫలితాలు రాకముందే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి సుభద్రకి నిర్ణయించారు.

**20 కోట్లకు పైనే అభివృద్ధి పనులు**

సుభద్ర జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతా రామరాజు జిల్లాలో సుమారుగా ఏడాది కాలంలో 20 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టారు. అవ సరమైన చోట సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, తాగునీటి కోసం చేతిపంపులు ఏర్పాటు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు కృషి చేశారు. దీని కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లారు.

## సూరిబాబుకు అల్లూరి జిల్లా చేనేత విభాగ జిల్లా అధ్యక్షులు నరసింగరావు శుభాకాంక్షలు



అరకులోయ మార్చి 7, ప్రభాతవార్త


వైసిపి చేనేత విభాగ విశాఖ జోనల్ ఇన్‌చార్జిగా నియామకమైన సూరిశెట్టి సూరి బాబుకు మంగళవారం అల్లూరి జిల్లా చేనేత విభాగ (బిసి) జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగరావు (తేజ) శుభాకాంక్షలు తెలిపారు. నరసింగరావు మాట్లాడుతూ వైసిపి చేనేత విభాగ విశాఖ జోనల్ ఇన్‌చార్జిగా సూరిబాబు నియామకం కావడం ఆనం దంగా ఉందన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన సమస్యలను విశాఖ జోన్ ఇన్‌చార్జిగా నియామకమైన సూరిబాబు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. అదే విధంగా వైసిపి పార్టీని బలోపేతం చేసి, 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అఖండ విజయం సాధించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహిళల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

## ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### గిరిజన మహిళా సంఘం నాయకులు వివి జయ

అరకులోయ మార్చి 7, ప్రభాతవార్త




భారతదేశంలో మహిళల సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలము అయ్యా యని గిరిజన మహిళ సంఘం (ఐద్వా అనుబం ధం) రాష్ట్ర నాయ కురాలు వివి జయ అన్నారు. మంగళవారం అరకులో య గిరిజన సంఘం భవనంలో 113 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివి జయ మాట్లాడుతూ మహిళలు నేటికీ అనేక సమస్యలతో సతమతమవుతున్నరన్నారు. మహిళలు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చి 8న మహిళా దినోత్సవం రావడానికి 1910 అమెరికాలో క్లార జెట్కిన్ నాయకత్వంలో వీర ఉద్యమమే కారణమని ఆ రక్త తర్పణం నుండి పుట్టికొ చ్చిన రోజే మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని చెప్పారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్, ఆశావ్ బ్యాంక్ బోర్డు డైరెక్టరు జీ భగ్యవతి, మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. కాగా సమావేశం గిరిజన మహిళ సంఘం నాయకులు శశికళ అధ్యక్షన జరిగినది. మండల నాయుకులు మాలతి, నిర్మల, చంప, రాదీక, వసంత పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థి గెలుపుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం అంటున్న అవంతి

### భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం నారాయణ విద్యాసంస్థ రవీంద్ర భారతి విద్యా సంస్థ

భీమునిపట్నం, మార్చి 7 ప్రభాతవార్త



పాదయాత్ర తరువాత వైసిపి గెలి చాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు వెళ్ళి పాలన అందించే వాలంటీర్ ను పెడితే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి నేటి వరకు పార్టీ కోసం ప్రజలు కోసం నిరం తరం తిరిగ నిరంతర రాజకయ వాలంటిర అవంతి శ్రీనివాసరావు వైసిపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు ప్రైవేటు విద్యా సంస్థల్లో పర్యటించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన అవినీతి లేని సంక్షేమ పథకాలు అమలు పాలనను వివరిస్తూ అదే ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి ఓటు ఎందుకు వేసి గెలిపించాలని తద్వారా ఉత్తరాంధ్ర కరిగే ఉపయో గాలను ఒక్కొక్కటిగా వివరిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓటు అభ్యర్థన ప్రచారానికి వెళ్ళిన ప్రతిచోటా గ్రాడ్యుయేట్‌ల నుంచి విశేష స్పందన లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వారందరికి ధన్యవాదాలు తెలిపారు. వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి



హుకుంపేట, మార్చి 7 ప్రభాతవార్త
తీగలవలస పంచాయితీ తురకల మెట్ట గ్రామానికి చెందిన గొల్లూరు పుష్పా అనే గిరిజన మహిళ వివాహం చేసుకుంది. ఈమెకు ఏడు నెలల నిండి కాన్పునకు దగ్గరకాగ అప్పటికే ఈమె గత నెల నుండి తీవ్ర రక్తహీనతతో బాధపడుతూ ఉండగా పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. అయితే వైద్యులు ఈమెను విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించి రక్తం ఎక్కిస్తూ వైద్య సేవలు పొందుతూ ఉన్న ఈమె వైద్యులకు చెప్పకుండా తన సొంత గ్రామమైన తురకలమెట్ట తల్లిదండ్రుల వద్ద చేరుకుంది. ఆమె వచ్చిన నుండి ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆమె కుటుంబ సభ్యులు మరల పాడేరు జిల్లా కేంద్రం ఆసుపత్రికి చేర్పించారు. అయితే వైద్యులు పరిస్థితి మరింత విషమించిందని తక్షణమే విశాఖ తరలించాలని చెప్పడంతో ఆమెను తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతి పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో మునిగారు.

## బీజేపీతోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి
### మాధవ్‌కి మద్దతుగా గత్తుం, పట్టాం, సంతారిలో విస్తృత ప్రచారం



హుకుంపేట, మార్చి 7 ప్రభాతవార్త
బీజేపీతోనే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఎమ్మెల్సీ అభ్యరి పీవీఎన్ మాధవ్ గెలుపుకు పట్టభద్రుల మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జి రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు. హుకుంపేట మండలంలో బీజేపీ నాయకులు అందరూ విస్తృత ప్రచారం నిర్వహించారు. హుకుంపేట మండల ఇన్‌చార్జి, ఎస్సి మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి పెనుమాక రవికుమార్ మంగళవారం మండలం లోని ఓల్డా, పట్టం, గత్తుం, సంతారి, పాతూకోట పంచాయితీల్లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ హుకుంపేట మండల అధ్యక్షులు వంతల గాసన్నతో కలిసి అయన విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నిరుద్యోగ, ఉద్యోగ, గిరిజన సమస్యల పరిస్కారం కేవలం బీజేపీ అభ్యర్థి గెలుపుతోనే సాధ్యం అని పెనుమాక రవికుమార్ అన్నారు. కావున పట్టభద్రులందరు బీజేపీ అభ్యర్థి పీవీఎన్ మాధవ్‌కు మద్దత్తు తెలిపి, మెజారిటీతో గెలిపించాలనీ ఓటర్‌లను కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జన్ని సత్తిబాబు, మండల సోషల్ మీడియా కన్వీనర్ బీ.సింహాచలం, మండల నేత బీ.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభాను గెలిపించాలి



జి.మాడుగుల, మార్చి 7 ప్రభాతవార్త
జి.మాడుగుల మండల కేంద్రంలో గల జూనియర్ కళా శాల, గాంధీనగర్ బాలికల స్కూల్‌లో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమా ప్రభాను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజా రిటీతో గెలిపించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ సిఐటియు మండల కార్యదర్శి జగ్గం జర దీనబంధు తెలిపారు. వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిఆర్టిల సమస్యలు పరిష్కారం కోసం శాసనమండలిలో గళమెత్తెందుకు సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానం అమలు చేయుటకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం కోసం గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్ 3నో చట్టబద్ధత కోసం శాసన మండలిలో పోట్లాడటానికి పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు గిరిజన సంఘం నాయకులు సాగిన వీరన్ పడాల్ కోటేశ్వరరావు ధర్మారావు శ్రీకాంత్ దేవి నాయుడు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడంపై శిక్షణా కార్యక్రమం



జి.మాడుగుల, మార్చి 7 ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పుట్టిన బిడ్డలకు తల్లిపాలు తాగించడంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డిటిసీవో డా.టి.విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తల్లిపాలు అందించాలని, తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి టి.శశికాంత్, ఎంపీహెచ్‌ఈవో ఎన్.ప్రకాష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



జి.మాడుగుల, మార్చి 7 ప్రభాతవార్త
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముందుగానే స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా మహిళలు, ఎంఎంఎస్ సభ్యులు ఘనంగా జరిపారు. ఎపీఎం సుందరమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా కేక్ కట్ చేసి సందడి చేశారు. ఎపిఎం సుందరమ్మకు ఎంఎంఎస్ సభ్యులు, ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మహిళలు, ఉద్యోగులు ఒకరినొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నాటుసారా తయారీ, విక్రయాలు చేసే 27 మందిపై బైండోవర్ కేసులు



జి.మాడుగుల, మార్చి 7 ప్రభాతవార్త
నాటుసారా తయారీ, విక్రయాలు నిర్మూలనే పట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దార్ కె.అప్పలస్వామి, ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని దిగరపల్లి, కుంబిడిసింగి గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయిస్తున్న 27 మందిని పోలీసులు మంగళవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. నాటుసారా తయారీ విక్రయాలు చేసిన వారికి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వారు కౌన్సిలింగ్ నిర్వహించారు. సారా తయారీ, విక్రయాలకు ప్రజలు దూరంగా ఉండాలని వారు సూచించారు. నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తే పోలీసులు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.


## ఉత్తమ సేవలకు ఫలితం.. ఉన్నతుల చేతులతో ఘనమైన సత్కారం
### దారకొండ ప్రభుత్వ వైద్యాధికారిణి డీకే హిమబిందుకు దక్కిన గౌరవం




గూడెంకొత్తవీధి మార్చి 7 ప్రభాతవార్త
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందిస్తున్న దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందుని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఘనంగా సత్కరించారు. దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రోగులకు అన్నివేళల అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తున్నారు. ఆమె సేవలను అభినందిస్తూ గత ఏడాది రాష్ట్ర ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ నివాస్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. వైద్యాధికారి స్థానిక నివాసం ఉంటూ పీహెచ్‌సీ పరిధిలో పలు గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు క్రమంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఆదివాసీలకు ఆమె ఆత్మీయులు అయ్యారు. గ్రామాల్లో రోగాలతో బాధపడుతున్న గిరిజనులను ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఓపి కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ఆదివాసీలు, అధికారుల మనసులు పొందుతున్న వైద్యాధికారి డీకే హిమబిందుని అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాడేరులో మంగళవారం జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీవో సన్మానించి ఆమె సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యకుమారి, చింతపల్లి సిడిపిఓ రమ్య పాల్గొన్నారు.

## కొత్తపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం
### పరిశీలించిన ఉప విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్

యలమంచిలి, మార్చి 7 ప్రభాతవార్త
యలమంచిలి పట్టణంలో కొత్తపేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఉప విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో మూడు మండలాలకు సంబంధించిన లెక్కలు సైన్స్ సబ్జెక్టులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు తమ బోధనలో నిబంధనలు మేరకు బోధన చేయాలని విద్యార్థులతో మమేకమై వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. వారిపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వారికి సబ్జెక్టుల్లో మంచి ప్రగతిని సాధించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రాంబిల్లి ఎస్ రాయవరం యలమంచిలి మండలాలకు సంబంధించిన 120 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా పాఠశాలలోని ఆయాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్దండపురం ప్రధానోపాధ్యాయులు ఈ సూరకాయ స్టేషన్ రోడ్ పాఠశాల ఉపాధ్యాయులు వి నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు మూర్తి పాల్గొన్నారు.





## 10న ఏఐటియుసీ కార్మిక జెండాను ఆవిష్కరించాలి

జి.మాడుగుల, మార్చి 7 ప్రభాతవార్త
ఏజెన్సీ 11 మండలాల్లో జీసీసీ ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఈనెల 10న ఏఐటియుసీ కార్మిక జెండాను ఆవిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పండుబాబు తెలిపారు. అల్లూరి జిల్లా ఏర్పడిన సందర్భంగా ఈనెల 10న అన్ని మండల పాయింట్ల వద్ద మేస్త్రీలు, ఖలాసీలు, నాయకులు, కార్మికులు, హాజరై జెండాను ఎగురవేయాలన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం మార్చి 7 ప్రభాతవార్త
ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నర్సీపట్నంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని అభ్యర్థించారు. వైసిపి బలపర్చిన సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలుసు నరసింహ మూర్తి, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, వీరమాచినేని జగదీశ్వరి, వైసిపి యూత్ అధ్యక్షులు ధనిమిరెడ్డి ప్రసాద్, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, వికాస్ సతీష్, నాయకులు యాదగిరి శేషు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నర్సీపట్నం మార్చి 7 ప్రభాతవార్త
నర్సీపట్నం శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో కాముని పౌర్ణమి (హోలి పౌర్ణమి) సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచక్రపూజ చేసి కనకదుర్గ మల్లేశ్వరస్వామి ఇరువురిని ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పురోహితులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఈఓ సాంబశివరావు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం మార్చి 7 ప్రభాతవార్త
పట్టభద్రులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని మంగళవారం నర్సీపట్నంలోని కోర్టు సముదాయంతో పాటు పలు బ్యాంకుల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు పట్టభద్రులందరూ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని సూచించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మాజీ మంత్రి అయ్యన్న తనయుడు, అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు, 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ కూడా మున్సిపాలిటీలోని అమరావతి, శ్రీచైతన్య, శ్రీవిద్యాంజలి పాఠశాల, ప్రగతి కళాశాలల్లో ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వైసిపి సేవాదళ్ ఇన్‌చార్జ్‌గా సేనాపతి రమేష్



నర్సీపట్నం మార్చి 7 ప్రభాతవార్త
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం వైఎస్సార్ సేవాదళ్ గొలుగొండ మండల అధ్యక్షులు సేనాపతి రామ్మూర్తి రమేష్‌కు వైసిపి పార్టీలో సముచిత స్థానం లభించింది. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆశీస్సులతో మూడు జిల్లాలకు సేవాదళ్ ఇన్‌చార్జ్ నియమించారు. మంగళవారం నర్సీపట్నంలో ఎమ్మెల్యే గణేష్‌ని కలిసి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రమేష్‌ను శాలువతో సత్కరించారు. రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను పూర్తిస్థాయిలో క్రమశిక్షణతో పనిచేసే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విదంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్‌చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, వీరమాచినేని జగదీశ్వరి, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, నాయకులు వికాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం మార్చి 7 ప్రభాతవార్త
నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ (డబ్ల్యూఐసి) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి టి.లీలావతి మాట్లాడుతూ మహిళల హక్కులపై అవగాహన ఉండాలన్నారు. మరో ముఖ్య అతిధి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్.ప్రసన్న మాట్లాడుతూ స్త్రీ ప్రాముఖ్యతను కొనియాడారు. న్యాయవాదులు వాసవిదత్త, రామలక్ష్మి. కూడా మాట్లాడారు. సిస్టర్ అనిత వాల్తేరు మాట్లాడుతూ స్త్రీలో సేవా దృక్పదం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం సాంప్రదాయ వస్త్రధారణ, స్త్రీలపై పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్.కృష్ణ, ఉమెన్ ఎంపవర్మెంట్ సభ్యులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాలసదనం వసతి గృహాన్ని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్



నర్సీపట్నం మార్చి 7 ప్రభాతవార్త
అనకాపల్లి అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మంగళవారం సాయంత్రం నర్సీపట్నం బీసీ కాలనీలో గల బాల సదనం హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె పిల్లలతో మాట్లాడుతూ వారికి అందుతున్న సౌకర్యాలను, చదువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశీలించి పిల్లలకు పెడుతున్న ఆహారాన్ని పరిశీలించారు. టాయిలెట్స్‌ను ఆమె పరిశీలించారు. ఆమె విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## సంగివలస అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొన్న అవంతి



భీమునిపట్నం, మార్చి 7, ప్రభాతవార్త
అక్కరమాని వారి వంశీయులు సంగివలసలో ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకుని నిర్వహించే అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా వారి ఆహ్వానం మేరకు మంగళవారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై ఉత్సవాలను తిలకించారు. సంగివలసలో వెలసిన పైడితల్లిమ్మని మూడు గుళ్ళులో కొలువైన పోలమాంబ, మత్య మాంబ, మరిడిమాంబ అమ్మవార్లను దర్శించుకొని వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పద్మనాభం మార్చి 7 ప్రభాతవార్త
అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఒక మహిళ కుటుంబంలో ప్రధాన పాత్రధారి అని వెలుగు పీడీ శోభారాణి అన్నారు. వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిడి శోభారాణి పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఒక్కటిగా ఉంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని ఇప్పుడిప్పుడే మహిళలు అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతున్నారని వంట గది నుండి యుద్ధ రంగంలో కూడా తమ ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. మహిళలు అందరూ కలిసికట్టుగా ఉంటే సాధించలేనిదంటు ఏది లేదని అన్నారు. డ్యాన్స్ పోటీలు పాటల పోటీలు వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి సాటి మహిళలలో ఉత్తేజాన్ని నింపారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ఎంపీడీవో పి.రాధ ఏపిఎం ప్రభాకర్, కో-ఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి డోల మహోత్సవ మండప కార్యక్రమం



పద్మనాభం మార్చి 7 ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పద్మనాభం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి వార్షిక కళ్యాణోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఘనంగా స్వామివారి డోలా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేతుడై ఉన్న శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ప్రతిష్టించి గాలిగోపురం నుండి గ్రామపుర వీధిలో ఊరేగింపుగా వెళ్లి అనంత పద్మనాభ కొండ చుట్టూ ప్రదక్షిణం చేసి ఉత్తర దిశలో ఉన్న డోల మండపానికి దేవతామూర్తులు చేరుకుని ఆలయ పండితులు వేదమంత్రోచ్చారణ నిర్వహించి డోలా మండప ఉత్స వాన్ని నిర్వహించారు. ఎంపీపీ కే రాంబాబు దంపతులు, ఎంపీటీసీ కే.లక్ష్మి దంపతులు, గ్రామ పెద్దలు నాయకులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు. కో-ఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ నూకాలమ్మ అమ్మవారి వారి చాటింపు



భీమునిపట్నం, మార్చి 6, ప్రభాతవార్త
భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి చాటింపు ఉత్సవం బుధవారం జరుగునని కమిటి అధ్యక్షులు వాసుపల్లి ఎల్లాజీ రావు (రంగ) తెలిపారు. అలాగే అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 20న తోల్లేలు 21న అమ్మవారి అనుపు 22న ఉగాది జరుగునని తెలిపారు. అమ్మ వారి జాతర జరుగునున్న నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి 12 గంటల తరువాత అమ్మవారిని మేళ తాళాలతో దాసరి కాలతో ఊరేగించి చిన్న బజార్ మెయిన్ రోడ్ మీదుగా పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న చదునుపట్టు వద్ద పెడతారు. చాటింపు కార్యక్రమం ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, ట్రస్టు బోర్డు సభ్యులు, ఆలయ పూజారి చౌదరి సత్యరాజు ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ నాయుడు కాసారపు ఎల్లజి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నమ్మి శేషాద్రి, కో-ఆర్డినేటర్ ముమ్ముడిశెట్టి సునీల్, ఏర్పాట్లు చేశారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కార సాధకుడు వేపాడ చిరంజీవిరావు
### - ఓటేసి గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మార్చి 7, ప్రభాతవార్త
పట్టభద్రులు, నిరుద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనుక్షణం తపించే విద్యావేత్త, విద్యార్థుల పాలిట ఆదరణ డా.వేపాడ చిరంజీవిరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భవిష్యత్‌ను పదిలమైన స్థితిలో ఉంచగలిగే సామర్థ్యం ఉన్న విద్యావేత్త, తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి గెలిపించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రులకు గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు. సాధారణమైన కుటుంబంలో పుట్టి పెరిగిన చిరంజీవిరావు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయునిగా ప్రారంభమై, డిగ్రీ కళాశాల అర్ధశాస్త్ర లెక్చరర్‌గా చేస్తూ ప్రస్తుతం పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారం చేయాలన్న తపనతో ఎమ్మెల్సీగా పోటీ చేయుచున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వశాఖలో 12 ఏళ్ళు సర్వీస్ ఉండగా స్వచ్ఛందంగా పదవీవిరమణ చేసుకొని రాజకీయ రంగప్రవేశం చేస్తున్నారని గంటా నూకరాజు చెప్పారు. ఎకానమి చిరంజీవిరావుగా ప్రతీ విద్యార్థికి సుపరిచితులని, యూట్యూబ్ ద్వారా తన విద్యార్డులకు అవసరమైన పోటీ పరీక్షల సిలబస్‌ను ఎప్పటికప్పుడు పోస్టు చేస్తూ, పరోక్షంగా కొన్ని వేలమంది విద్యార్థులకు ఆపద్బాంధవుడు అయ్యారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు మమేకమై అన్నివిధాలుగా అందుబాటులో ఉండి, సహకారం అందించే ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు 1వేసి గెలిపించాలని ఓటరులకు గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.

## కౌమార విద్యా కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం



భీమునిపట్నం, మార్చి 7, ప్రభాతవార్త
కౌమార విద్యా కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం వర్చువల్ పద్ధతిలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని గవర్నమెంట్, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేసినటువంటి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రధానాచార్యులు యు.మాణిక్యం నాయుడు ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి ఈ కార్యక్రమంపై ప్రారంభోపన్యాసం చేశారు. కౌమార విద్య విద్యార్థులను బాల బాలికలను బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చి విద్దుటకు ఎంతో ఉపకరిస్తుందని, ఈ శిక్షణ కార్యక్రమం పాఠశాల స్థాయిలో పక్కగా అమలు చేయాలని కోరారు. మరింత అవగాహన కలిగించుట కొరకు స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి హరిణి పాల్గొని శిక్షణార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. రీసోర్స్ పర్సన్‌లుగా జి.నాగేశ్వరరావు, జి.రవి, అల్లావుద్దీన్, సి.హెచ్. సోమయాజులు నాగేశ్వరరావు వ్యవహరించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



భీమునిపట్నం, మార్చి 7, ప్రభాతవార్త
భీమునిపట్నం మండల మహిళా సమాఖ్య మీటింగ్ హాల్లో మంగళవారం ఉదయం 10గం.లకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల సమాఖ్య ఉపాధ్యక్షులు, ఎన్. రజిని అధ్యక్షతన ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఎ వారి సతీమణి ఎం.శోభారాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహిళలందరూ ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా అభివృద్ధి చెంది ఆడపిల్లలకు మంచి ఉన్నతమైన విద్యను అందించి వారికి సమాజంలో మంచి గౌరవాన్ని పెంపొందించాలని భావితరాల వారికి ఆదర్శంగా నిలవాలని సమావేశంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతల కు బహుమతులు అందజేసి, మహిళా సిబ్బందికి ఉత్తమ మహిళలకు ఆదర్శ మహిళలకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఏరియా కో-ఆర్డినేటర్ కే.సత్యం నాయుడు, డీపీఎం వైదేహి, హెచ్‌ఆర్, ఎపిఎం. రేణుక, భీమిలి ఏపీఎం రంగారావు, సిసిఎస్, వి.ఓ.ఎ. ఎస్, ఎమ్.ఎస్., ఇ.సి. సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరుని కళ్యాణం



ఏటపాక మార్చి 7 ప్రభాతవార్త
అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం వైభవంగా జరిగింది. తూర్పుగోదావరి జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డి పేట, గుండాల కాలనీ గ్రామాల్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో శుక్రవారం వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీనివాసుని కళ్యాణాన్ని కనులారా చూసి భక్తులు పరవశించి పోయారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆలయం నుంచి, అలివేలు మంగ, పద్మ సమేత వెంకటేశ్వర స్వామి వారిని పల్లకిలో ప్రత్యేకంగా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. రక్షణ కంకణం, యాహోనిత దారం, చేసి బెల్లం, పెరుగు, తేనె కలిపిన నైవేద్యంతో మధుపర్కం కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణంలో ముఖ్య ఘటమైన అలివేలు మంగ, పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి జీలకర్ర, బెల్లం పెట్టి అనంతరం మాంగళ్య ధారణ జరిపించారు. నూతన వధువువరులకు భక్తులు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణ వేడుకను ప్రధాన అర్చకులు గొట్టపుల్ల శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో బృందం నిర్వహించారు. భక్తుల కొరకు వెంకటరెడ్డి పేట వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భద్రాచలం కూరగాయల మార్కెట్, రైస్ మిల్ యజమాని వెంకన్న, వెంకట రెడ్డి పేటలో, గుండాల కాలనీ ఆలయం వద్ద ఏసుపాక వెంకటేశ్వర్లు, ఏసుపాక రాంబాబు, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటపాక ఎస్సై పార్థ సారథి ఆధ్వర్యంలో బారి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాదిరెడ్డి క్రిష్ణబాబు, మాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం.. 3వేల మంది అన్నదానం

ఆనందపురం మార్చి 7 ప్రభాతవార్త
వేములవలసలో శ్రీ మురళీకృష్ణ ఆలయం 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త స్వర్గీయ పతివాడ వెంకటరమణ సోదరుడు పతివాడ నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించారు. అనంతరం మధ్యాహ్నం మూడు వేల మందికి అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు.


## ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

భీమునిపట్నం, మార్చి 7, ప్రభాతవార్త
స్థానిక సౌమ్యగిరి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగింపుగా మంగళవారం భీమిలి సాగర సంగమ స్థలంలో నిర్వహించిన చక్ర తీర్థోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి డి.ఎస్. ఎస్.ఆర్.చంద్రమూర్తి, కోశాధికారి ముమ్మిడిశెట్టి సత్యనందరావు, గౌరవాధ్యక్షులు ఆదిమూలం నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కంటుభుక్త ముత్యాలరావు, రేలంగి వెంకట అప్పల నరసయ్య, గాడు సన్యాసి నాయుడు, గాడు ఆనంద్, బొండా బాలాజీ, మార్గన కుమార్, ఎచ్చర్లహరి, జి.సన్యాసి రావు, కొక్కిరి అప్పన్న, ఎ.శ్రీను, మైలపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో చక్రతీర్థోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నకుటోత్సవం భక్తులు దర్శనం చేసుకున్నారు. విచ్చేసిన భక్తులు అన్న సమారాధన స్వీకరించారు. సాయంత్రం అనేక రకాల పువ్వులతో నిర్వహించిన పుష్పయాగం కన్నుల పండుగా జరిగింది. రాత్రి కూచిపూడి నృత్య నిలయముచే నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. పీసపాటి రామానుజాచార్య స్వామి, ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

మాడుగుల, మార్చి 7 ప్రభాతవార్త
మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలంలోని అన్ని గ్రామాలలోని పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు చీడికాడ ఏరియా పశు వైద్యశాల డా.జిగాయత్రీ దేవి తెలిపారు. మండలంలోని చీడికాడ గ్రామంలో మంగళవారం ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని చీడికాడ, ఖండివరం గ్రామాలలోని డా.ఏసి హెచ్ గణేశ్వరరావు ఆధ్వర్యంలో కూడా నిర్వహిస్తున్నారు. మొత్తం 2 వేలు పశువులకు ఈ టీకాలు వేశారు.

## ధర్మశ్రీని సత్కరించిన దళిత సంఘాలు



చోడవరం మార్చి 7 ప్రభాతవార్త
అనకాపల్లి జిల్లా దళిత సంఘం నాయకులు మంగళవారం చోడవరం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీని కలసి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా తన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రతినిధులు పాల్గొన్నారు.

# సల్మాన్ మూవీలో మెగా పవర్‌స్టార్



టాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్ హీరోగా, పూజాహెగ్డే హీరోయిన్‌గా 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. తెలుగులో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన కాటమ రాయుడు సినిమాకు ఇది హిందీ రీమేక్ అనే టాక్ విన్పిస్తోంది.. ఇపుడు అదేసినిమాను హిందీలో సల్మాన్‌ఖాన్ ఫిలింస్‌బ్యానర్‌పై సల్మాన్ స్వయంగా నిర్మిస్తూ హీరోగానటిస్తున్నారు. ఫర్హాద్ సమీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఈసినిమాలో వెంకటేష్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఏప్రిల్4న విడుదల కానున్న ఈచిత్రానికి సంబంధించి ఒక వార్త తెరపైకొచ్చింది.. ఈసినిమాలో రామ్‌చరణ్ కన్పించనున్నారు. ఇదిలా ఉండగా, సల్మాన్‌ఖాన్ కూడ మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్' చిత్రంలో ఆయన ముఖ్యఅనుచరుడి పాత్రలో కన్పించారు. గాడ్‌ఫాదర్ సినిమా సూపర్‌హిట్ అయిన సమయంలో రామ్‌చరణ్ కూడ తన రుణం తీర్చుకుంటానంటూ అప్పట్లో సల్మాన్‌కు మాటిచ్చారు. ఈ తరుణంలోనే సల్మాన్ సినిమాలో రామ్‌చరణ్ ఒకస్పెషల్ సాంగ్‌లో కన్పించబోతున్నట్టు సమాచారం..

# సందడిచేసిన రానా నాయుడు యూనిట్

బాబాయ్ అబ్బాయ్ వెంకటేష్ రానా తండ్రీకొడుకులుగా తొలిసారి కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'రానా నాయుడు' ఇందులో వెంకటేష్ నాగ నాయుడు, రానా రానా నాయుడు పాత్రల్లో నటిస్తున్నారు. సుందర్ ఆరోన్ లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించగా, కరణ్ అన్షుమాన్ , సువర్ణ్ ఎస్.వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే ఈప్రాజెక్టుపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. మార్చి 10న రానా నాయుడు నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో యూనిట్




మీడియాతో మాట్లాడింది.. వెంకటేష్ మాట్లాడుతూ, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ఇప్పటి వరకు మమ్మల్ని ఆదరించిన మా అభిమానులకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు.. రానా నాయుడు నాకు కొత్త ప్రపంచం అన్నారు. ఇది నా మొదటి లాంగ్ ఫార్మాట్ ప్రాజెక్టు అన్నారు. చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు.. ఎంతో ప్రతిభగల రానాతో స్క్రీన్ పంచుకోవటం హైలెట్ అన్నారు. మేం ఈసిరీస్‌లో ఇలా కలిసిపనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రానా దగ్గుబాటి మాట్లాడారు. ఈ సిరీస్ హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో మార్చి 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుందని తెలిపారు.



న్యూఈవెంట్ లుక్ : డబ్ల్యుపిఎల్ ప్రారంభ వేడుకలో కృతికర్బంద, కియారా అద్వానీ

# రియల్ ఫైటర్

కెమెరా ముందు నేను ఎపుడూ లోన్లీగా ఫీలవలేదు.. సెట్స్‌పైకి రావటం గొప్ప ఉత్సాహాన్నిస్తుంది.. నేను ఇంతకు మునుపుకంటే బలంగా, మరింత శక్తివంతంగా ఉన్నాను...'

హీరోయిన్ హంసానందిని ..మహిళా దినోత్సవం సందర్భంగా బ్రెస్ట్‌క్యాన్సర్‌తో తనుచేసిన స్ఫూర్తిదాయకమైన పోరాటాన్ని ప్రయాణాన్ని పంచుకున్నారు.. లాక్‌డౌన్ తర్వాత తన సినిమా షూటింగ్‌ను తిరిగి ప్రారంభించిన సమయంలో 2020 జూలైలో తనకు గ్రేడ్3 కార్సినోమా ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందని చెప్పారు.. ఆమె తల్లి కూడ 18 ఏళ్లక్రితం రొమ్ము క్యాన్సర్‌తో పోరాడారు.అయితే దురదృష్టవ శాత్తూ ఓడిపోయారు. రోగనిర్ధారణ తర్వాత భయం, గందరగోళం, ఆందోళన ఆవహిం చాయని గతాన్ని గుర్తుచేసుకున్నారు. వరుస స్కాన్లు, పరీక్షల తర్వాత ఆమె ధైర్యంగా శస్త్రచికిత్స చేయించుకుని ట్యూమర్ ను తొలగించారు. క్యాన్సర్ వ్యాప్తిని అరికట్టటానికి అవసరమైన 16 సైకిల్స్ కిమోథెరపీని కూడ ధైర్యంగా ఎదుర్కొన్నారు..కష్టకాలం ముగిసిందని భావిస్తున్న సమయంలో ఆమెకు బిఆర్‌సిఎ1 (వంశపారంపర్య రొమ్ము క్యాన్సర్) పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.. దీని అర్థం ఆమెజీవిత కాలంలో మరో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం దాదాపు 70శాతం ఉందని తెలిసింది.. ఈ రిస్క్‌ను ఎదుర్కోవటానికి ఏకైక మార్గమైన ఇంటన్సివ్ ఇన్వానిస్ ప్రొఫిలాక్టిక్ సర్జరీని ఆమె గత ఏడాది చేయించు కున్నారు. కఠినమైన చికిత్సలు, సవాలుతోకూడిన రోగనిర్ధారణ ఉన్నప్పటికీ వ్యాధి తనజీవితాన్ని నిర్దేశించకూడదని, చిరునవ్వుతో పోరాడుతూ, తిరిగి తెరపైకి రావాలని, ఇతరులకు అవగాహన కల్పించటానికి స్ఫూర్తిని నింపేలా తన కథను చెప్పాలని హంసానందిని తనకు తానుగా వాగ్దానం చేసుకున్నారు. ఆమె రోగనిర్ధారణ చేసి ఏడాదిన్నర అయ్యింది. ఆమె తనవాగ్దానాలకు కట్టుబడి ఉన్నారు. ముందస్తు రోగనిర్ధారణ, సమర్థులైన వైద్యులు సహాయక నెట్‌వర్క్ , ఆమె కుటుంబం సానుకూల మనస్తత్వం వలన తిరిగి ఆరోగ్యకరమైన స్థితికి వచ్చానని చెప్పారామె.. గత ఏడాది నవంబర్‌లో సినిమా షూటింగ్ కోసంమళ్లీ సెట్‌లోకి అడుగుపెట్టారు.. ఆమె చేతిలో చాలాప్రాజెక్టులు ఉన్నాయి.. త్వరలో బిగ్‌స్క్రీన్ పైకి రావాలని ఎదురుచూ స్తున్నారామె. ట్రీట్మెంట్ తర్వాత సెట్స్‌లో తన అనుభవం గురించి అడిగినపుడు ఆమె ఇలా అన్నారు. కెమెరా ముందు నేను ఎపుడూ లోన్లీగా ఫీలవలేదు.. సెట్స్ పైకి రావటం గొప్ప ఉత్సాహాన్నిస్తుంది.. నేను ఇంతకు మునుపుకంటే బలంగా, మరింత శక్తివంతంగా ఉన్నాను...' అని అన్నారామె. కాగా ఈ భయంకర వ్యాధికి వ్యతిరేకంగా హంసాచేసిన సాహసోపేతమైన పోరాటం ఆమెకు అభిమానులు, సహచరులు , సెట్‌లో వారియర్, ఫైటర్ అనే మారుపేర్లను సంపాదించిపెట్టాయి.. సెల్ఫ్ చెకప్‌లు, రెగ్యులర్ మమోగ్రఫీ, జన్యు పరీక్షల ద్వారా ముందస్తున రోగనిర్ధారణ గురించి ఇతరులకు అవగాహన కల్పించటానికి తనను తాను అంకితం చేసుకోవాలని హంసానందిని నిర్ణయించుకున్నారు..



నేను జీవించి ఉన్నందుకు విశ్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా కీమోథెరపీ సమయంలో నేను ప్రతి క్షణాన్ని నా చివరిదాకా జీవిస్తానని, మెరుగైన స్థితి కోసం ప్రయత్నిస్తానని నాకు నేను ప్రామిస్ చేసుకున్నాను..' దానికి తగ్గట్టుగానే రొమ్ము క్యాన్సర్ బారిన పడి మరణించిన నా తల్లిపేరు మీద 'యామినీ క్యాన్సర్ ఫౌండేషన్'ను నెలకొల్పుతున్నానని చెప్పటానికి సంతోషిస్తున్నాను..

# సుధీర్‌బాబు విభిన్న లుక్స్



నైట్రోస్టార్ సుధీర్‌బాబు వరుస సర్‌ప్రైజ్‌లతో వస్తున్నారు. శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు నిర్మించిన, నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ దర్శకత్వం వహించిన మామా మశ్చీంద్ర లో సుధీర్‌బాబు మూడు విభిన్న లుక్స్‌లో కన్పించనున్నారు.. ఊబకాయం ఉన్న దుర్గ, ఓల్డ్ డాన్ పరశురామ్, క్యారెక్టర్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చిది. డిజె క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేయటం ద్వారా మూడవ సర్‌ప్రైజ్‌తో వచ్చారు.. టీషర్ట్, రిప్డ్ జీన్స్ ధరించి హెడ్‌సెట్‌తో పూర్తిగా పారవశ్యలోకన్పిస్తున్నారు. మొదటి రెండు గెటప్‌ల్లో డీగ్లామ్ లుక్స్ లో కన్పించగా, మూడో లుక్‌లో డీజేగా తన రిథమ్‌తో మనసుల్ని దోచుకునేలా కన్పించారు.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతునన ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టిసెల్యూ లాయిడ్ పోసాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు. వినూత్నమైనకాన్సెప్ట్‌తోయాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్న ఈచిత్రం లో కొంతమంది ప్రముఖ నటీనటులు నటించారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.


# 'కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా'

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రూపొందిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కల్యాణ్‌రామ్, సుధీకర్‌రెడ్డి, జయరామ్, మురళీధర్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించారు. దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత నిర్మిం చారు. ఈనెల 3న ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది.. హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివావాసయాదవ్ ఈచిత్రాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈసినిమాలో కమెడియన్‌గా మెప్పించటమే కాకుండా పలు టివి షోస్‌లో నటించి ఆకట్టకున్న వేణు



గారు బలగం సినిమాతో దర్శకుడిగా మారారని అన్నారు. దిల్‌రాజుగారు ఎపుడూ మంచి చిత్రాలను అందించాలని ఆలోచిస్తుంటారని పేర్కొన్నారు ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఈసినిమాలో గ్రామస్తులు మనసంస్కృతులను ఇప్పటికీ పాటిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఏం జరుగుతాయనే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈసినిమాను అద్భుతంగా చిత్రీకరించారని అభినందించారు. తెలంగాణ ప్రజలు, తెలుగు రపజలు ఈసినిమాను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమన్నారు.

# 'జస్ట్ ఏ మినిట్' మోషన్ పోస్టర్‌కు స్పందన



రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో కార్తీక్ ధర్మపురి సహకారంతో పూర్ణస్ యస్వంత్ దర్శకత్వం వహిస్తున్నచిత్రం 'జస్ట్ ఏ మినిట్'.. అర్షద్ తన్వీర్ స్టోరీ, సీ క్రీన్‌ప్లే అందిస్తున్నారు.. ఈసినిమాకు అభిషేక్‌రెడ్డి పచ్చిపాలా, నాజియా, జబర్దస్త్ ఫణి నటిస్తున్నారు.. ఏడు చాపల కథ సినిమాతో మంచి గుర్తింపు పొందిన అభిషేక్ రెడ్డి ఇప్పటికే వాక్చాతుర్యంతో జెన్యూన్ స్టార్‌గా ప్రేక్షకాదరణ పొందారు. ఈచిత్రం క్లీన్ కామెడీ కంటెంట్‌తో మళ్లీ మన ముందుకు రానున్నారు.. ప్రేక్షకులు బాగా ఆదరించిన బులెట్ బండి సాంగ్ సంగీత దర్శకుడు ఎస్‌కె బాజీ ఈచిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తు న్నారు.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది..

# ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నా:

ఎంఎం శ్రీలేఖ.. ఆ పేరు వినగానే సంగీత ప్రియుల మనసు పులకించి పోతుంది.. తను పాడే చక్కని పాటలతో సంగీత ప్రేమికుల మనసు గెలుచుకుంది..తన 9వ ఏట నే పద్యగానం చేసి ఆతర్వాత 12 సంవత్సరాల వయసులో 1994లో దాసరి నారాయణరావు దర్శకత్వంలో వచ్చిన నాన్నగారు చిత్రంతో సంగీత దర్శకురాలిగా పరిచయం అయ్యిది. తన జర్నీలో సురేష్ ప్రొడక్షన్స్‌లో వచ్చిన తాజ్‌మహల్ మూవీ తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది.. ఆ తర్వాత ఒక్క సురేష్ ప్రొడక్షన్స్‌లోనే అత్యధికంగా 13 మ్యూజికల్ హిట్ సినిమాలను సంగీతం అందించటం జరిగింది.. రీసెంట్‌గా వచ్చిన హిట్ 2లో ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించిన ఉరికే ఉరికే అనే రొమాంటిక్ సాంగ్‌కు సిద్‌శ్రీరామ్ అద్భుతమైన గొంతుతో పాడి ప్రేక్షకులను మైమరపింపజేశారు... ఇలా ఇప్పటి వరకు తను 5 భాషల్లో 80 సినిమాలకుపైగా సంగీతం అందించిన ఏకైక




మహిళా సంగీత దర్శకురాలు అని బుక్ ఆఫ్ స్టేట్ రికార్డు పేర్కొంది.. ఇప్పటికే 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా నైజీరియా, యుఎస్‌ఎ,, కెనడా, సింగపూర్, మలేసియా, హాంగ్‌కాంగ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జర్మనీ, ఫ్రాన్స్, స్వీడెన్ మొదలగు 25 దేశాల్లో 25 సింగర్స్‌తో ఈనెల 17 నుంచి వరల్డ్ మ్యూజిక్ టూర్ ప్రోగ్రామ్ స్టార్ చేయనున్నారు. అయితే గత నెలలోనే దర్శకుడు రాజమౌళి శ్రీలేఖ వరల్డ్ టూర్ పోస్టర్‌ను విడుదల ఏశారు.. ఈనెల 17న బయలుదేరుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎఫ్‌ఎన్‌సిసి కల్చరల్ సెంటర్‌లో సెలబ్రేషన్స్ జరిపారు.. ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ నంద, ప్రముఖ దర్శకుడు విజయేంద్రప్రసాద్ , కమెడియన్ ఆలీ, భాస్కరభట్ల, లక్ష్మీభూపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎం శ్రీలేఖ మాట్లాడారు.. నా 12 ఏళ్ల సెలబ్రేషన్స్ కార్యక్రమానికి వచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు అన్నారు. నేను ఇంత సక్సెస్‌ఫుల్‌గా ఉన్నానంటే కారణం తల్లిదండ్రులు, మా చిన్నాన్న విజయేంద్రప్రసాద్, డాక్టర్ రామకృష్ణగార్లే ముఖ్యకారణం అన్నారు.. ఈ ప్రయాణంలో నన్ను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నాకు తోడుగా ఉన్న నా మ్యూజిషన్స్, సింగర్స్, లిరిక్ రైటర్స్ అందరి కష్టం ఉందన్నారు. వారికి కృతజ్ఞతలు అని అన్నారు. దాసరిగారు, రామానాయుడుగారు,ముప్పలనేని శివ, చంద్రమహేష్ గార్లు అవకాశం ఇవ్వటం వల్లే నా జర్నీ విజయవంతంగా సాగుతోందన్నారు.. తన ద్వారా చంద్రబోస్‌గారు ఇండస్ట్రీకి పరిచయం అవ్వటం, తనిపుడు ఆస్కార్ లెవల్లో మంచి గుర్తింపు సాధించటం చాలా హ్యాపీగా ఉందన్నారు. అయితే అందరూ అనుకున్నట్టు నా ప్రయాణం సాఫీగా సాగలేదని, అందరిలాగే నేను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అన్నారు. నేను ఇప్పటి వరకు డబ్బుల కోసం ఆస్తులు, కూడబెట్టటం కోసం పనిచేయలేదని, నా ఆత్మ సంతృప్తి కోసమే పనిచేశానని అన్నారు.. కొన్ని సందర్భాల్లో నా సొంత డబ్బులు పెట్టి అవసరమైన మేరకు ఎక్విప్‌మెంట్ కొన్నానని అన్నారు. ఇప్పటిప నేను రెంటెడ్ హౌస్‌లోనే ఉన్నానని అన్నారు.అంటే మీరు అర్థం చేసుకోవచ్చని అన్నారు. అయితేనేను ఆస్తులు సంపాదించకపోయినా నా పాటలతో ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# కవ్వించే కన్నెపిల్ల...



హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా 'బెదురులంక-2012'... లౌక్య ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ, ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈ చిత్రానికి యువరాజ్ సమర్పకులు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇందులో కార్తికేయ సరసన 'డీజే టిల్లు' ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం నుంచి మంగళవారం 'వెన్నెల్లో ఆడపిల్ల,, కవ్వించే కనె న్నపిల్ల.. అనే సాంగ్‌ను విడుదల చేశారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో కార్తికేయ-నేహాశెట్టిల కెమిస్ట్రీ చాలా అందంగా ఉంది.. ప్రేమికుల మధ్య రొమాంటిక్ మూమెంట్స్, ఫీలింగ్స్ చక్కగా ఆవిష్కరించారు.. చిత్ర నిర్మాత బెన్నీ మాట్లాడారు. మణిశర్మగారు అద్భుతమైన సంగీతం అందించారని పేర్కొన్నారు. ప్రేమ కథలోని కీలకమైన సందర్భంలో ఈపాట వసుత ందని మేకర్స్ తెలిపారు. ఇది హిలేరియస్ ఎంటర్ టైనర్ గా మేకర్స్ తెలిపారు.. నిర్మాణానంతర కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు.

# మిలిటరీ ఔట్‌ఫిట్‌లో వరుణ్‌తేజ్ లుక్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశారు. ఆయన నటిస్తున్న గాండీవదారి అర్జున సినిమా కొత్త షెడ్యూల్ యుఎస్‌లోజరుగుతోంది.. గరుడవేగ ఫేం స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు.. ఇటీవల మేకర్స్ విడుదల చేసిన స్లైకింగ్ గ్లింప్స్‌కు, టైటిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈసినిమాపై అంచనాలు పెరిగాయి.. అక్టోబర్ నుంచి శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఇటీవల యూరోపియన్ కంట్రీస్‌లో భారీ షెడ్యూల్స్‌ను పూర్తిచేశారు. యాక్షన్ సీక్వెన్స్ కోసం ఫారిన్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. యుఎస్‌ఏలోని ముసోరిలో పిక్చర్ స్క్వేర్ లొకేషన్లలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించారు.. ఈ షెడ్యూల్‌లో అత్యంత భారీ యాక్షన్



ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు.. అద్భుతమైన ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. బివిఎస్‌ఎన్ ప్రసాద్, బాపినీడు, ఎస్వీసీసీ పతాకంపై తెరకెక్కుతోంది.. వరుణ్‌తేజ్ ఈచిత్రంలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి ప్రజలను అతను ఎలా కాపాడాడు అతని స్ట్రాటజీస్ ఏంటి.. అనేది ఆసక్తికరంగా మారాయి. వరుణ్‌తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రమిది.. మిలిటరీ ఔట్‌ఫిట్‌లో వరుణ్‌తేజ్ లుక్ చూసినవారు అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'లాల్ సలాం' రెగ్యులర్ షూటింగ్



పాన్ ఇండియా ఆశ్చర్యపోయేలా భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలే కాదు. వెరైటీ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించటానికి ఎపుడూ ఆసక్తి చూపించే నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్.. ఇపుడు ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో లాల్ సలాం అనే చిత్రాన్ని రూపొందిస్తోంది.. ఇటీవల పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ హోలీ సందర్భంగా సోమవారం ప్రారంభమైంది.. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగానటిస్తున్నారు.. ఈ చిత్రంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ కీలకపాత్రలో కన్పించబోతున్నారు.. లైకా ప్రతినిధులు మాట్లాడుతూ, విభిన్న మైన చిత్రాలకు లైకా ఎపుడూ ఆదరణ ఇస్తుందన్నారు. అందులో భాగంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామన్నారు.. ఇందులో ఓ పవర్‌ఫుల్ పాత్ర ఉందని దాన్ని చేయటానికి సూపర్ స్టార్ రజనీకాంత్‌గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ఈచిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.

# 'కన్యాకుమారి'తో వస్తున్న దామోదర

ఆనంద్ దేవరకొండ హీరోగా గతంలో పుష్పక విమానం అనేపుల్ లెంగ్త్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ తీసి ఆకట్టుకున్న దర్శకుడు దామోదర మొదటి సినిమాతోనే విషయం ఉన్నవాడిగా గుర్తింపు తెచ్చుకు న్నారు.. ఈసారి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు.. దామోదర స్వీయదర్శకత్వంలో ర్యాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి కన్యా కుమారి అనే టైటిల్‌ను ఫిక్స్ చేసి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్ ఆకట్టుకుం టోంది.. పుష్పక విమానంలో హీరోయిన్‌గా నటించిన గీతా శైనీ, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్నారు.. మొదటి చిత్రాన్ని తెలంగాణ ప్రాంతం నేపథ్యంలో చూపించిన దామోదర ఈ కథను శ్రీకాకుళం నేపథ్యంలో గ్రామీణ ప్రేమకథగా తెరకెక్కిస్తున్నారు.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపు కుంటున్న ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



## వైసీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్‌గా పాణికుమార్



రణస్థలం, మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైసీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్‌గా వడ్డాది పాణికుమార్ నియమితులయ్యారు. ఈయన పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి లభించింది. తనను ఈ పదవికి ఎంపిక చేసినందుకు గాను ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, టీటీడీ చైర్మన్, పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీలేళ్ళ అప్పిరెడ్డి, మూడు జిల్లాల అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పుష్ప శ్రీవాణి, ధర్మాన కృష్ణదాసు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య, రాష్ట్ర మాజీ ఎస్సీసెల్ అధ్యయన కమిటీ సభ్యులు సోమికమల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతల నిర్వహణ పట్ల చిత్తశుద్ధితో ఉంటూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పాణికుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే కిరణ్‌ను కలిసిన వైసీపీ సేవాదళ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ గౌరినాయుడు



రణస్థలం, మార్చి 7 ప్రభాతవార్త

మండల కేంద్రం జెఆర్‌పురంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైసీపీ సేవాదళ్ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పిన్నింటి గౌరినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరినాయుడును ఎమ్మెల్యే కిరణ్ అభినందించారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతసక్రమంగా నిర్వర్తిస్తానని గౌరినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రణస్థలం వైస్ ఎంపిపి రాయపురెడ్డి భుజంగరావు (బుజ్జి), జెఆర్‌పురం ఎంపిటిసీ-1 ప్రతినిధి పచ్చిగుళ్ల సాయిరాం, నాయకులు పిన్నింటి లక్ష్మునాయుడు, జెఆర్‌పురం గ్రామ సచివాలయం కన్వీనర్లు దన్నాన సీతారాం, టేకి బ్రహ్మజి తదతరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

సోంపేట, మార్చి 7 ప్రభాతవార్త

మార్చి 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఉపాధ్యాయులను, పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోంపేట పట్టణంలో గల ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కృష్ణసాయి విద్యాసంస్థలు, సంస్కారభారతి విద్యాసంస్థలు, శ్రీకుమార్ జూనియర్ కళాశాలతో పాటుగా పలు విద్యాలయాలను మాజీ ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, సోంపేట ఎంపీపీ ప్రముఖ వైద్యులు డాక్టర్ నిమ్మన దాసుతో పాటుగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులుతో కలిసి మండలంలో పర్యటిస్తూ వైఎస్సార్‌సీపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించి సహకరించాలని పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు కోరారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, జెడ్పీటిసి తడక యశోద, సుంకిడి సర్పంచ్, ప్రముఖ న్యాయవాది శిలగాన భాస్కరరావు, జోగారావు, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, సోంపేట పంచాయతీ వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, పాపారావు, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మినారాయణతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీలలో విజేతలు వీరే



సంతబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త

శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయం 23వ వార్షికోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి యువజన సేవా సంఘం సౌజన్యంతో నిర్వహించిన హనుమాన్ చిత్రలేఖనం పోటీలలో పలువురు విజేతలుగా నిలిచారు. ప్రథమ బహుమతి డి.కిశోర్, ద్వితీయ బహుమతి ఎ.శివ, తృతీయ బహుమతి టి.వర్షిణి దక్కించుకున్నారు. ఈ బహుమతులు ఆలయ ధర్మకర్త పప్పు రాజు, సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీఅప్పారావు, ఎంపీటీసీ దూబ వేణులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ ప్రతినిధులు కూచెట్టి భానుప్రకాష్, అట్టాడ సాయికుమార్, మన్మధ, జి.కె.సింహాచలం, కామేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పంచముఖ ఆంజనేయస్వామి ఉత్సవాలు





సంతబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. గత మూడు రోజులు పాటు జరిగిన ఈ ఉత్సవాలు తిరువీధితో ఆరంభమై స్వామి వారికి పంచామృత అభిషేకాలు, సింధూరాభిషేకాలు, తమలా అర్చనలు, నిమ్మార్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితులు ఆధ్వర్యంలో చండీ, మృత్యుంజయ, హనుమాన్ హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించి మహాహారతులు చేపట్టారు. ఈ సందర్భంగా కోలాటం, శ్రీమహంకాళి నృత్య ప్రదర్శనలు బాగా ఆకట్టుకున్నాయి. చివరి రోజు మంగళవారం మహాన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, ఎంపీటీసీలు దూబ లక్ష్మి, కెమ్మ రమణమ్మ, ఉపసర్పంచ్ అట్టాడ ఇందుమతి, గ్రామ పెద్దలు, యువజన సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని సహకారం అందించారు.

## వైభవంగా పడియ ఉత్సవం



గార, మార్చి 7 ప్రభాతవార్త

శ్రీకూర్మనాథుని డోలోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం పడియ ఉత్సవం ఘనంగా జరిగింది. వేకువజాము నుండి భక్తులు సముద్ర స్నానాలు చేసి ఆ తర్వాత శ్వేత పుష్కరిణిలో స్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఇఒ జి.గురునాధరావు ఏర్పాట్లు చేశారు. అలాగే యాత్రకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా గార ఎస్సై మధుసూధనరావు భారీ బందోబస్తు నిర్వహించారు. కొంత మంది ఉచితంగా మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు సరఫరా చేశారు.

## మహిళలే ఆదర్శం



గార, మార్చి 7 ప్రభాతవార్త

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళింగపట్నం బుద్ధా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. సర్పంచ్ బి.లలిత ఎర్రన్నరెడ్డి మాట్లాడుతూ ఈనాడు దేశంలో అన్ని రంగాల్లో మహిళలు చూపుతున్న ప్రతిభ గొప్పదన్నారు. అలాగే అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం సూర్య నమస్కారాలు



కవిటి, మార్చి 7 ప్రభాతవార్త

కవిటి మండలం వర్ధిజల్లుపుట్టుగ గ్రామంలో శ్రీలలితాదేవి పీఠం వ్యవస్థాపకులు ప్రముఖ శ్రీవిద్యోపాసకులు బ్రహ్మశ్రీ ఆరవెల్లి భాస్కరశర్మ ఆధ్వర్యంలో శ్రీసిద్ధి వినాయక సేవా సంఘం సమక్షంలో 15 మంది ఋత్వికులతో శ్రీలక్ష్మీ గణపతి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవములో భాగంగా మంగళవారం ప్రాతః కాల పూజలు, విశేష హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవెల్లి భాస్కరశర్మ మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా రెండవ రోజు ఉదయం నుంచి ప్రాతఃకాల పూజలు నిర్వహించి శ్రీరామనవమి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రత్యేక సూర్యనమస్కారాలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సూర్య నమస్కారాల కార్యక్రమం అనంతరం విశేష హోమాలు నిర్వహించారు. సాయంత్రం పంచ సయ్యాధివాసం, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీసిద్ధి వినాయక సేవా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు మరియు తదితరుల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధివినాయక సేవా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు, భక్తులు, 15 మంది ఋత్వికులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఓటు ద్వారా విశాఖ రాజధానికి మద్దతు తెలియజేయండి



ఆమదాలవలస, మార్చి 7 ప్రభాతవార్త

విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన వైఎస్సార్‌పార్టీ అభ్యర్థికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి రాజధానికి మద్దతు తెలియజేయండని తమ్మినేని వాణి సీతారాం అన్నారు. మంగళవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారంలో సీతంరాజు సుధాకర్ తరుపున తమ్మినేని వాణి సీతారాం పాల్గొన్నారు. ఆమదాలవలసలో స్కూళ్లు, కళాశాలలు, బ్యాంకులు, కోర్టు, సచివాలయాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలనే చట్టం తీసుకొచ్చి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మద్దతు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మున్సిపల్ సచివాలయాల కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, జెజె.వెంకటేశ్వరరావు, దుంపల చిరంజీవి, పొదిలాపు తిరుపతి, కుప్పిలి సత్యన్నారాయణ, కోన రామకృష్ణ, అనిల్, విజయ్, బిట్టుపాపు చిరంజీవి తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరంజీవిరావుకు ఒక అవకాశం కల్పించండి



పాతపట్నం, మార్చి 7 ప్రభాతవార్త

విద్యావేత్త, అర్థశాస్త్రంపై పూర్తి అవగాహన కలిగి, సున్నిత మనస్తత్వం కలిగినటువంటి ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు పట్టభద్రులందరూ ఏకతాటిపై తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పేరుకుపోయిందని, నిరుద్యోగుల గళం విప్పే నాయకుడు మనకు కావాలని అందుకు అన్ని అర్హతలు కలిగిన వ్యక్తి చిరంజీవిరావుకు మనం శాసనమండలికి పంపిస్తే మన సమస్యలపై మండలిలో ప్రస్తావించి ప్రభుత్వంపై పోరాడి నిరుద్యోగ సమస్యలను కొంత మేర పరిష్కరించగలరని ఎంజీఆర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని మెళియాపుట్టి మండలంలో పలు గ్రామాలకు చెందిన పట్టభద్రులను కలిసి టీడీపీ బలపర్చిన అభ్యర్థి వేపాడకు మద్ధతుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు 5 మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



సంతబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆయుర్వేద వైద్యాధికారిణి ఫణి మాధవి అన్నారు. మండలంలో నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ప్రాంగణంలో మంగళవారం విద్యార్థులకు యోగాపై సాధారణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి యోగా శిక్షకుడు చంద్రశేఖర్ అవగాహన కల్పిస్తూ యోగా మన ప్రాచీన కాలం నుంచి పూర్వీకులు యోగాని ఎంతగానో ఆదరించడంతో ఆరోగ్యంగా ఉన్నారని చెప్పవచ్చన్నారు. నేటి యువతరానికి యోగాపై అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుతుందని ఆరోగ్యవంతమైన జీవనాన్ని పెంపొందించడంలో ఈ యోగా ఎంతోగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు నిత్యం యోగాను ఆచరించాలని సూచించారు. వైద్యాధికారి ఫణి మాధవి మాట్లాడుతూ నౌపడ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఆయుర్వేద మందులు అందుబాటులో ఉన్నాయని పరిసర ప్రాంత ప్రజలు విరివిగా వాడాలని ఆమె కోరారు. ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గాలు ఉన్నాయని తెలిపారు.

## లబ్బలో పదిహేనో వారం వైఎస్సార్ పొలంబడి



కొత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లబ్బలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ రైతులకు పదిహేనో వారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ఈ మేరకు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధాన పొలంలో రైతు వరి, రాగి, తట్టెలుమరియు కూరగాయలు పండించారన్నారు. ప్రధాన పంట కోతకు వారం రోజులు ముందుగా విత్తనాలను విత్తన గుళికలు తయారు చేసి పిఎండిఎస్ వేసుకోవాలని రైతులకు సూచించారు. పెరుగుతున్న ఎండలకు అలాగే వర్షాలు లేనందున భూమిలో తేమశాతం లేక ఏ పంట వేసినా మొలకలు రాకుండా పోయి రైతుకు నష్టం కలుగుతుందన్నారు. కావున విత్తన గుళికలు తయారు చేసుకుని ప్రధాన పొలంలో వేసుకున్నట్లయితే విత్తనాలు పాడవకుండా ఉంటాయన్నారు. అలాగే విత్తనాలనికి కావల్సిన తేమ దొరికే వరకు విత్తనం యొక్క అంకురం (బీజం) ఉంటుందన్నారు. కావున విత్తన గుళికలు ప్రతి యొక్క రైతు తయారు చేసుకోవాలని ఎంటి సూర్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డిఎ బాబాజి, విఎఎ సుధాకర్‌లతో పాటు ఎపి సిఎన్ఎఫ్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం



కొత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని గూనభద్ర ఆర్‌అండ్ఆర్ కాలనీ, ఒంద్రుజోల, గులివిందలపేట, లబ్బ ఆశ్రమ పాఠశాలకు వెళ్లి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు పొత్రఖండ మోహనరావు, చింతాడ కోటేశ్వరరావులు మంగళవారం గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ నిరుద్యోగులుమరియు ప్రజా సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తికి మీ సంపూర్ణ మద్ధతును ప్రకటించి గెలిపించుకుని పెద్దల సభకు పంపిస్తారని ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ పొత్రకొండ మోహనరావు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు చింతాడ కోటేశ్వరరావు, గెడ్డవలస కమలాకర్, మునుకోటి సీతారాం మాస్టారు, సోమేశ్వరరావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ స్టడీ మెటీరియల్ పంపిణీ



కంచిలి, మార్చి 7 ప్రభాతవార్త

మండలం పెద్దశ్రీరాంపుం ఎంపీపీ పాఠశాలలో మంగళవారం నవోదయ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జైభీమ్ సేన, జిల్లా కోశాధికారి మర్రిపాటి పూర్ణ, కంచిలి మండల అధ్యక్షులు జె.భగవత్, హెచ్ఎం వై.మురళీకృష్ణ, మల్లేశ్వరరావు, సుమతి, అశ్విన్ పాల్గొన్నారు.

## సామూహిక లక్ష కుంకుమార్చన పూజలు



కొత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామమైన గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో జరుగుతున శ్రీవనమహాలక్ష్మి సమేత లక్ష్మీనారాయణస్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సామూహిక లక్ష కంకుమార్చన పూజలు స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక విలేకర్లకు తెలియజేశరు. అలాగే ఈనెల 9 గురువారం ప్రతిష్టా కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం జరగనుందన్నారు. కావున పాడలి, దిమిలి, చట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు.

## పిడిఎఫ్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ విజ్ఞప్తి



కొత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న ప్రోగ్రసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) బలపర్చిన అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాసంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు 250 ప్రజా సంఘాలు మద్ధతుతో ఆమె పోటీ చేస్తున్నారని ఉత్తరాంధ్ర అభివృద్ధికి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, హక్కుల పరిరక్షణ కోసం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరంతరం పని చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభాను విద్యావంతులైన పట్టభద్రులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపాలని ఆయన గ్రాడ్యుయేట్ ఓటర్లును కోరారు. అనంతరం ప్రచార పోస్టర్ ఆవిష్కరణ గావించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మక అప్పన్న కూడా పాల్గొన్నారు.

## బీరువా బద్దలుకొట్టి బంగారం చోరీ

జలుమూరు, మార్చి 7 ప్రభాతవార్త:

మండలంలోని రాణా గ్రామానికి చెందిన కొంగరాపు పుణ్యావతి భర్త చిన్నబాబు (27) భర్త కూడా కూలీ పనులకు వెళ్లిపోయినట్లు పుణ్యావతి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదురాలు ఉపాధి పనులకు వెళ్లి తిరిగి ఉదయం 11 గంటలకు ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు తీసి బీరువాను బద్దలు కొట్టి అందులో ఉన్న మూడున్నర తులాల బంగారం గొలుసు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో తెలిపారు. ఈ విషయంపై ఎస్సై పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తలిపారు

## విజయానికి సభ్యులు కృషి చేయాలి



కోటబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ పార్టీ నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నర్తు రామారావును సభ్యులంతా ఓటు వేసి గెలిపించుకుందామని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావులు కోరారు. మంగళవారం మండలంలోని జర్జంగి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థిని సాదర స్వాగతం పలికి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నర్తు మాట్లాడుతూ సభ్యులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేసి నా విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. నంబాళ్ల రాజశేఖర్, తర్ర అప్పలనాయుడు, బగాది దివాకర్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. 13 మంది ఓటర్లును కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలోని సచివాలయ సిబ్బందికి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసీపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, ఎంపిటిసిలు బొడ్డు అప్పన్న, హనుమంతు గోవిందరావు, శ్రీనివాస్‌రెడ్డి, చెంచుడు, పంకు లక్ష్మిరాము, అసిరినాయుడు, మెండ జగన్, ఎస్.వినోద్, తదితరులు ఉన్నారు.

కురుడు పంచాయతీలో..:

కురుడు పంచాయతీలోని పాతివలస గ్రామంలో వైసీపీ బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీటీసీ దుక్క లోకనాథం, దండాసి సింహాచలం, శ్రీరాములు తదితరులు కోరారు.

# శ్రీకాకుళం వార్త



## ఆకలితో అలమటిస్తున్న ఉద్దానం ప్రాజెక్టు సిబ్బంది

-కవిటిలో సమ్మెబాటలో సిబ్బంది-27నెలలుగా అందని జీతాలు-దాహంతో ఉద్దానం ప్రజలు

కవిటి, మార్చి7ప్రభాతవార్త:





ఉద్దానం ప్రజల దాహార్తిని గత 27సంవత్సరాలుగా తీర్చుతున్న సిబ్బందికి 27నెలలు కాలంగా జీతాలు అందక వారంతా కుటుంబాల సైతం ఆకలితో అలమటిస్తున్న వైనం. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజకవర్గం కవిటి, ఇచ్చాపురం, కంచిలి మండలాల్లో గత 27సంవత్సరాలుగా ఉద్ధానం ప్రజల దాహార్తిని తీర్చుతున్న సుమారు80మంది ఉద్యోగుల దీనగాద. ఇచ్చాపురం నియోజక వర్గంలో అప్పటిలో ప్రజల దాహార్తిని తీర్చేది ఉద్ధానం ప్రాజెక్టు. అప్పటిలో ఈ ప్రాజెక్టులో పనిచేసే ఉద్యోగులకు ప్రతినెల జీతాలు అందించేవి అప్పటి ప్రభుత్వాలు. కాని ఇటీవల కాలంలో ఈ ప్రాజెక్టులో పనిచేసే ఉద్యోగులకు గత 27నెలలు కాలంగా జీతాలు అందకపోయినప్పటికీ వారంతా కుటుంబాల సైతం ఆకలితో అలమటిస్తూ ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం సంబందిత ఉన్నతాధికారులు ఈ విషయంలో సలించక పోవడంతో వారంతా నేడు సమ్మె బాట పట్టారు. ఈమేరకు సోమవారంనుంచి కవిటి శ్రీకృష్ణుణి దేవాలయం సమీపంలోగల ఉద్ధానం ప్రాజెక్టువద్ద వారంతా సమ్మెబాట పట్టారు. ఈ సందర్భముగా ఉద్ధానం ప్రాజెక్టు సిబ్బంది అధ్యక్షులు బెందాళం రమణమూర్తి, ఉపాధ్యక్షులు జోగారావు, అలానే ఇతర ప్రతినిధులు అనంత్ , మోగి, ఈశ్వరరావు, అప్పలరాజు, నారాయణ, వైకుంటరావులు ప్రభాతవార్తతో మాట్లాడుతూ మేమంతా గత 27మేల్సుగా ఎంతో శ్రద్ధతో ఉదో ్యగ బాధ్యతులు చేపడుతూ ప్రజల దాహార్తిని తీర్చుతున్నామని అయినప్పటికీ ప్రభుతవం మాకు 27నెలలు కాలంగా జీతాలు అందించికపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని తక్షణమే జీతాలు అంందించి మాకు మాకుటుంబాలకు జీవనోపాది కల్పించాలని కోరారు. లేకుంటే మా సమ్మె మరింత ఉదృతం చేస్తామని ఘంటాపధంగా తెతియజేసారు. వీరంతా సమ్మె బాట పట్టడంతో ఉద్ధానంలో పలు గ్రామాలకు నీరు అందక వారంతా దాహంతో అలమటిస్తున్నారు.

## పట్టభద్రుల ఓటర్లు జాగ్రత్తలు పాటించాలి



ఇచ్ఛాపురం, మార్చి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13న జరగనున్న పోలింగ్ సమయంలో కొన్ని సూచనలు పాటించాలని చెప్పారు. ఓటరు గుర్తింపు కార్డు తీసుకుని ఇచ్చిన బ్యాలెట్ పేపర్‌పై నచ్చిన అభ్యర్థికి ఎదురుగా 1 అంకె వేయాలని చెప్పారు. అక్షరాలతో రాయకూడదని, గుర్తులు పెట్టకూడదని, సంతకాలు చేయకూడదని జిల్లా బిజెపి కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు జి.సాయికామేష్ చెప్పారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన తర్వాత మిగిలిన వారికి నచ్చిన విధంగా క్రమ సంఖ్యలు పాటిస్తూ ఓట్లు వేయాలని, 1వ ఓటు వేయకుండా మిగిలిన అంకెలు వేస్తే ఓటు చెల్లదని, ఇద్దరు అభ్యర్థులకు 1 అంకె వేసినా రెండు పేర్ల మధ్యలో అంకె వేసినా ఓటు చెల్లదని చెప్పారు. అనంతరం ప్రస్తుత సిటింగ్ఎమ్మెల్సీ, బిజెపి అభ్యర్థి పివిఎన్ మాధవ్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి, లక్ష్మి, మార్కండేయులు, ధర్మరాజు, బెహరా, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యం



ఇచ్ఛాపురం, మార్చి 7 ప్రభాతవార్త

ప్రభుత్వాలు అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తాను బిటెక్ చదివి డాక్టర్ ఉలాల శేషుయాదవ్ సతీమణిగా రాజకీయ నేపథ్యం ఉన్న మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఉలాల బాలయ్య కోడలిగా, గృహిణిగా రాణిస్తూనే భర్త కుటుంబ సభ్యుల సహకారంతో న్యాయవాదిగా వృత్తివిద్యను పూర్తి చేసి ప్రస్తుతం మాస్టర్ న్యాయవాద డిగ్రీ చేస్తూ వ్యాపార రంగంలో పిహెచ్‌డి చేస్తూ వైస్‌చైర్‌పర్సన్‌గా సేవలందిస్తున్నానని చెప్పారు. ప్రతిభ ఆధారంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.

## ఆదిత్య కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం



మందస, మార్చి 7 ప్రభాతవార్త

మందస మండలం ఆదిత్య కళాశాల బాలిగాంలో వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసాద్ మరియు బొంగి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన తర్వాత ఉన్నతమైన లక్ష్యాలు నిర్ణయించుకుని డాక్టర్, ఇంజనీర్ వంటి పెద్దపెద్ద చదువులు చదవాలంటే ఇంటర్మీడియెట్ విద్య చాలా కీలకమైనదని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలకు ఇంటర్మీడియెట్‌లో అత్యధిక మార్కులు సాధించాలని ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని తల్లిదండ్రులకు, కళాశాలకుమంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులు మొబైల్ ఫోన్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు.

## ముగిసిన శ్రీరాధాకాంత స్వామి డోలోమహోత్సవం

కోటబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం నుంచి ప్రారంభమైన శ్రీరాధాకాంత స్వామి డోలోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. మూడు రోజుల పాటు స్వామి వారికి పూజలు, తిరువీధి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని సజావుగా జరిగినందుకు సహకరించిన ప్రజలకు జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు తెలిపారు.

## వేపాడ చిరంజీవిరావు లాంటి వారు శాసనమండలిలో ఉండాలి



మందస, మార్చి 7 ప్రభాతవార్త

మందస మండలం భోగాపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారం గౌతు శిరీష చేశారు. ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిరావు ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్య నేర్పిన మంచి వ్యక్తి. రాష్ట్ర పేరును దేశ నలు మూలల వ్యాప్తి చేసిన మంచి విద్యావేత్త అని, సమస్యలపై పోరాడే శక్తి అని చిరంజీవిరావును గెలిపించుకోవాలని అందుకు ప్రతీఒక్కరు ఓటు వేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు గౌతు శిరీష కోరారు. పట్టభద్రులకు చిరంజీవిరావు ఎన్నిక అవశ్యకతను వివరించారు. చదువుకున్న వారు వివేకంతో ఓటు వేయాలని, మేధావివర్గమైన చిరంజీవిరావును ఎన్నుకుని పెద్దల సభకు పంపే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రంలో భావన దుర్యోధన, కర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్సంగ కార్యక్రమం



సారవకోట, మార్చి 7 ప్రభాతవార్త

కిన్నెరవాడ శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు కె.సిద్ధయ్య స్వామి ఆధ్వర్యంలో సత్సంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, బి.వి.రమణ రామదాసు, వి.కనకయ్య, లక్ష్మణస్వామి, గురయ్య, హరిబాబు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## డిఎఫ్‌పిసిఎల్ సిఎస్ఆర్ నివేదిక వెల్లడి

సరుబుజ్జిలి, మార్చి 7 ప్రభాతవార్త

దీపక్ ఫర్టిలైజర్స్ పెట్రో కెమికల్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిఎఫ్‌పిసిఎల్) తన తాజా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నివేదికను విడుదల చేసింది. ఇందులో సుస్థిరమైన జీవనోపాధులను ప్రోత్సహించుటకు లక్ష్యంగా కలిగిన ఆరోగ్యం, విద్య, మహిళ, యువత సాధికారత కార్యక్రమాలకు తన సహకారాన్ని ప్రధాన్యీకరించింది. ఈ నివేదిక వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అమలును మరియు కంపెనీ పని చేసే ప్రాంతాల పరిసరాల్లో నివశించే సంఘాల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసిన సుస్థిరమైన అభివృద్ధి ప్రాజెక్ట్స్ గురించి తెలియజేస్తుంది. డిఎఫ్‌పిసిఎల్‌తో అనుబంధించబడిన లాభాపేక్ష లేని సంస్థ ఇషాన్య ఫౌండేషన్ (ఇస్ఫాన్) ద్వారా సంపూర్ణ గ్రామీణ అభివృద్ధికి సహకరిస్తూ స్మార్ట్ కార్యక్రమాల ద్వారా సంఘాల సాధికారతకు కృషి చేస్తూ కంపెనీ ముంబై మరియు రాయఘడ్‌లో అనేక సిఎస్ఆర్ ప్రాజెక్ట్స్‌ను పూర్తి చేసింది. ఈ సిఎస్ఆర్ కార్యకలాపాలు 19527 పైగా స్థానిక లబ్ధిదారుల జీవితాలను ప్రభావితం చేసింది. అందరికీ మెరుగైన, సమానమైన భవిష్యత్తును సృష్టించుటలో తన నిబద్ధతను డిఎఫ్‌పిసిఎల్ యొక్క సమగ్ర సిఎస్ఆర్ నివేదిక పునరుద్ఘాటించిందని డిఎఫ్‌పిసిఎల్ సిఎస్ఆర్ విధానాల గురించి కంపెనీ ప్రతినిధి వివరాలు వెల్లడించారు.




## మొతేరా వేదికగా చివరిటెస్ట్‌పైనే
# టీమిండియా ఫోకస్
## ఆసీస్ వర్సెస్ భారత్ మెగా ఫైనల్ టెస్ట్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటికే మూడు టెస్టులు ముగిస్తే చివరిదైన నాలుగోటెస్టు ఈనెల 9న అహ్మదాబాద్‌వేదికగా మోతేరా స్టేడియంలోప్రారంభం అవుతోంది. తొలి రెండు టెస్టుల్లో గెలిచి ఉత్సాహం మీదున్న భారత్‌కు ఇండోర్‌లో ఆస్ట్రేలియా షాకిచ్చింది. టీమిండియా బ్యాటర్లు స్పిన్ ఉచ్చులో విలవిల్లాడారు. పర్యాటక జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో మ్యాచ్‌లో గెలిచింది. దీనితోప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరాలంటే చివరిటెస్టులోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి. దీనితో చివరి టెస్టుకోసం భారత జట్టులో మార్పులుచేసే అవకాశం కనిపిస్తోంది. టీమిండియా తుదిజట్టులో రెండులేదా మూడు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. మహ్మద్‌సిరాజ్‌స్థానంలో మహ్మద్ షమీని ఆడించే అవకాశం ఉంది. మూడో టస్టులో రాణించిన ఉమేశ్‌ఆదవ్‌ను చివరిటెస్టులోనూ కొనసాగించే ఛాన్స్ ఉంది. మొదటి రెండు టెస్టులు ఆడిన షమీ ఏడు వికెట్లు తీసాడు.

తెలుగుయువకుడు వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటివరకూ వవికెట్లవెనుక మంచి ప్రదర్శనేచేసాడు. క్యాచ్‌లు అందుకోడంలో స్టంపింగ్‌చేయడంలో చురుగ్గా వ్యాహరించాడు. బ్యాటింగ్‌పరంగా మాత్రం భరత్ ఇబ్బందిపడ్డాడు. ఢిల్లీ టెస్టులో పర్వాలేదనిపించినా ఇండోర్‌లోమాత్రం ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్‌ను బరిలోకి దింపే అవకాశం లేకపోలేదు. జార్ఖండ్ తరపున దేశవాళీ క్రికెట్‌లో ఆడిన ఇషాన్‌కు స్పిన్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. బ్యాటింగ్‌పరంగా శ్రేయస్ అయ్యర్ నాలుగు ఇన్నింగ్‌ల్లో 42 పరుగులు మాత్రమేచేసాడు. అందులో ఒక ఇన్నింగ్స్‌లోచేసిన పరుగులే 26. దీనితో చివరి టెస్టులో ఆతడిని తప్పించి సూర్యకుమార్‌యాదవ్‌ను ఆడించే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఒక్కటెస్టు మ్యాచ్ మాత్రమే ఆడినా సూర్య మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇండోర్‌వేదికగా జరిగిన మూడో టెస్టులో మహ్మద్ సిరాజ్‌కు పెద్దగా ఛాన్స్‌రాలేదు. నాలుగోటెస్టులో ఒక్కపేసర్‌నుమాత్రమే బరిలోకి దించితే సిరాజ్‌స్థానంలో కుల్దీప్‌యాదవ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. గత ఏడాది డిసెంబరులో కుల్దీప్ యాదవ్ ఎనిమిది వికెట్లతో సత్తా చాటాడు. ఒకవేళ ఇద్దరు పేసర్లను ఆడించాలని భావిస్తేమాత్రం ఈ సిరీస్ బౌలింగ్‌లో పెద్దగా ప్రభావంచూపలేకపోయిన అక్షర్‌పటేల్ స్తానంలో కుల్దీప్‌యాదవ్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.

# ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి 'డిఆర్‌ఎస్' పరిధి పెంపు!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ జట్లకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఐపిఎల్ 16వ సీజన్‌నుంచి డిఆర్‌ఎస్‌ను మరింత విస్తరిస్తున్నారు. ఔట్, నాటౌట్‌కే కాకుండా ఇకపై నోబాల్, వైడ్‌బాల్‌లకు కూడా ఆటగాళ్లు సమీక్ష కోరేలా నిబంధనలు మార్చారు. ఇప్పటికే వుమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఉపయోగిస్తున్నారు. వుమన్‌ప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్,ముంబయి ఇండియన్స్‌మధ్య మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రనీత్ వైడ్‌బాల్ పరంగా డిఆర్‌ఎస్‌కోరింది. పలితం హర్మన్‌కు అనుకూలంగా వచ్చింది. ఢిల్లీ కేపిటల్స్, ఆర్సీబి పోరులో కూడా ఈ రూల్‌ను వాడారు. మేఘన్ షూట్ ఫుల్‌టాస్‌గా వేసిన డెలివరీని అంపైర్ నోబాల్‌గా ప్రకటించలేదు. దాంతో బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ సమీక్ష కోరింది. సఫలం కాలేదు. యుపి వారియర్స్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ల్లోను ఇలాంటి సమీక్షలే కోరారు. ఒక్కోసారి అంపైర్‌తీసుకునే ఒక తప్పుడు నిర్ణయంతో మ్యాచ్ దమనమే మారిపోతున్నది. కొన్నిసార్లు గెలవాల్సిన మ్యాచ్‌లు ఓడిపోవాల్సి వస్తోంది. గతంలో ఇన్నింగ్స్ చివరి బంతులో నోబాల్ అయినా అంపైర్లు ఇవ్వకపోవడంతో భారీ విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు ఆటగాళ్లు ఔట్ అయి పెవిలియన్‌కు చేరారు. ఇకపై ఇలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు ఆటగాళ్లకు మరో అవకాశం ఇవ్వాలని బిసిసిఐ నిర్ణయించింది. ప్రస్తుతం జరుగుతున్న వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోనోబాల్, వైడ్‌బాల్‌కోసం సమీక్ష కోరేలా సిబంధనలు సవరించింది. గ్రౌండ్‌లో అంపైర్లు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించాలని క్రికెటర్లు కోరేఛాన్స్‌ఉంది. బ్యాటర్ ఔట్ అయ్యారోలేదో తెలుసుకోవచ్చు. వైడ్‌బాల్, నోబాల్ పరంగాను ఆన్‌ఫీల్డ్ అంపైర్‌నిర్ణయంపై సమీక్ష కోరవచ్చు అని డబ్ల్యుపిఎల్ నిబంధనల్లోనే చేర్చారు. రానున్న ఐపిఎల్ 2023సీజన్‌లోనూ ఈ రూల్ వర్తించనుంది.




# నవగిరేబ్యాట్‌పై ఎంఎస్‌డి07!



**ముంబయి:** భారత్‌లోప్రారంభం అయిన విమన్స్ ప్రీమియర్‌లీగ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్లేయర్లు ఒకరితో మరొకరు పోటీపడుతూ మంచి ఆటతీరు చూపుతున్నారు. ప్రతిమ్యాచ్‌కూడా ఆసక్తికరంగానే సాగుతోంది. తొలి డబుల్ హీడర్‌లోనే ఆర్సీబిపై ఢిల్లీ కేపిటల్స్ 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యూపి వారియర్స్ 3 వికెట్లతేడాతో గెలిచింది. యుపికి చెందిన కిరణ్ నవగిరే ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో అర్ధసెంచరీతో సత్తాచాటింది. ఐదుఫోర్లు, రెండు సిక్స్‌లు బాదిన ఆమె 43 బంతుల్లో 53 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఆమె బ్యాటింగ్‌తో పాటు బ్యాట్‌మీద రాసిన అక్షరాలు కూడా ఆకట్టుకున్నాయి. కిరణ్ బ్యాట్‌పై స్పాన్సర్ లేబుళ్లు లేవు. దీనితో ఆమె తన బ్యాట్‌పై ఎంఎస్‌డి 07 అని స్కెచ్‌తో రాసుకుంది. గుజరాత్ జెయింట్స్ బౌలర్లపై నవగిరే ఎదురుదాడి చేస్తున్నపుడు వ్యాఖ్యాత ఆమె బ్యాట్‌పై ఉన్న అక్షరాలను గుర్తించారు. తన బ్యాట్‌పై ధోనీపేరు, ఆతడి జెర్సీ నంబర్ 07ను రాసుకున్న ఈ మహారాష్ట్రక్రికెటర్ తాను ధోనీకి ఏకలవ్య శిష్యురాలినని చెప్పకనే చెప్పింది. తాను దోనీని ఫాలో అవుతానని ఆతడిలా మ్యాచ్‌ఫినిష్‌చేయడమంటే ఇష్టమని చెప్పింది. అత్యంత నిరుపేదకుటుంబంనుంచి వచ్చిన కిరణ్ నవగిరే డబ్ల్యుపిఎల్‌లో బ్యాటింగ్‌చేస్తుండగా ఆమె తల్లితండ్రులు చిన్న ఎంట్లో అరుగుమీద నేలపై కూర్చుని ఫోన్లో ఆటను వీక్షించారు. కిరణ్‌బ్యాట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఆమెపై ధోనీ ఫ్యాన్స్‌తోపాటు నెటిజన్లు ప్రశంసల వర్షంకురిపించారు.

## పరిస్థితిని బట్టి స్ట్రైక్‌రేట్ మారుతుంది!
### టీమిండియా సీనియర్‌బ్యాటర్ రాహుల్



**ముంబయి:** టీమిండియా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో నాలుగు టెస్టుల సిరీస్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. టి20 ఫార్మాట్‌లో స్ట్రైక్‌రేట్‌పై సోషల్‌మీడియాలో తీవ్రస్థాయిలో కొనసాగుతున్న చర్చలపై టీమిండియా స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ స్పందించాడు. స్ట్రైక్‌రేట్‌పై అతిగా అంచనావేస్తున్నారని వ్యాఖ్యానించాడు. లఖ్‌నవూ కెప్టెన్ అయిన రాహుల్ గతసీజన్‌లో మెరుగ్గానే రాణించాడు.

లక్నో జట్టు కొత్త జెర్సీ లాంచ్ సందర్భంగా రాహుల్ గౌతమ్ గంభీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెఎల్‌రాహుల్‌మాట్లాడుతూ ఫార్మాట్ ఏదైనాసరే స్ట్రైక్‌రేట్ కీలకమే కానీ దానిని అతిగా అంచనావేసి చెప్పడం సరైనపద్ధతికాదన్నాడు. ఇదేమాట గతంలోకూడా చెప్పానని, మళ్లీ అదే చెపుతున్నట్లు పేర్కొన్నాడు. పరిస్థితిని బట్టి స్ట్రైక్‌రేట్ మారుతుందని, మీరు మ్యాచ్‌లో 140 పరుగులనే ఛేదించాల్సి వస్తే అప్పుడు స్ట్రైక్‌రేట్ 200 అవసరం లేదు. అందుకే మ్యాచ్‌ను బట్టి బ్యాటింగ్ దూకుడుగా చేయాల్సి ఉంటుందని తెలిపాడు. గడచిన కొన్నేళ్లుగా భారత్ తరపున గొప్పగా రాణించలేకపోతున్న కెఎల్‌రాహుల్‌పై ఆసీస్‌తో మూడో టెస్టులో వేటుపడింది. అయితే ఆతడిస్థానంలో వచ్చిన గిల్‌కూడా గొప్పగా ఏమీ ఆడలేదు. దీనితో నాలుగోటస్టులో రాహుల్‌కు చోటు కల్పించాలన్న డిమాండ్‌కూడా భారీ ఎత్తున వినవస్తోంది.

# పిఎస్‌ఎల్‌లో ఆఫ్రిది జట్టుకు తప్పని ఓటమి


**కరాచి:** పాకిస్తాన్ సూపర్‌లీగ్ 2023లో డిఫెండింగ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలండర్స్‌కు తొలి ఓటమి ఎదురైంది. మంగళవారం పెషావర్ జాల్మీతోజరిగిన మ్యాచ్‌లో లాహోర్ ఖ్వాలండర్స్ 35 పరుగుల తేడాతో ఓటమి పాలయింది.

జట్టు కెప్టెన్ షాహీన్ ఆఫ్రిది 36 బంతుల్లో మూడుఫోర్లు ఐదు సిక్సులతో 52పరుగులుచేసాడు. హుస్సేన్ తలత్ 37 బంతుల్లో నాలుగు ఫోర్లు ఐదు సిక్సర్లతో 63 పరుగులుచేసి చితక్కొట్టినా ఓటమినుంచి తప్పించలేకపోయారు. పెషావర్ జాల్మీ బౌలింగ్‌లో అర్షద్ ఇక్బాల్, వహాబ్ రియాజ్‌లు చెరో మూడు వికెట్లు తీయగా అజ్మతుల్లా రెండు వికెట్లు తీసాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పెషావర్ జాల్మీ 19.3 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు నయీమ్ అయూబ్ 36 బంతుల్లో 68 పరుగులుచేసాడు. కెప్టెన్ బాబర్ ఆజమ్ 41 బంతుల్లో 50 పరుగులతో రాణించారు. ఇక కొహ్లార్ కాడ్‌మోర్ 16 బంతుల్లో 36 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. లాహోర్ ఖలండర్స్ బౌలర్లలో షాహిన్ ఆఫ్రిది నాలుగు వికెట్లు తీయగా హ్యారిస్ రవూఫ్, జమాన్‌ఖాన్; రషీద్‌ఖాన్‌లు తలా రెండు వికెట్లు తీసారు.

# పెట్టుబడులకు ఈ స్టాక్స్ అనుకూలం: యాక్సిస్ సెక్యూరిటీస్

**ముంబై, మార్చి 7:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువగా ఆసక్తి చూపుతు న్నాయి. అయితే చాలా మందికి ఉన్న సమస్య ఏమిటంటే ఎలాంటి కంపెనీలను, షేర్లను ఎంచుకుని ఇన్వెస్ట్ చేయాలనే అవగాహన తక్కువగా ఉంటుంది. ఇలాంటి కారణాల వల్ల చాలా మంది నష్టా లను పొందుతున్నారు. దేశంలోని ప్రఖ్యాత బ్రోకరేజ్ యాక్సిస్ సెక్యూరిటీస్ కొన్ని కంపెనీల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలను గుర్తించింది. దీర్ఘకాలంలో ఆ కంపెనీల్లో వృద్ధికి అవకాశం ఉన్నట్లు విశ్వసిస్తోంది. మొత్తం మార్కెట్‌కు మధ్యస్థ, దీర్ఘకాలిక దృక్పథం సానుకూలంగా ఉన్నప్పటికీ, స్వల్పకాలంలో మార్కెట్ అస్థిరత కనిపించవచ్చని బ్రోకరేజ్ హౌస్ పేర్కొంది. మంచి కంపెనీల షేర్లను బై ఆన్ డిప్స్ కింద కొనుగోలు చేయవచ్చని బ్రోకరేజ్ అభిప్రాయపడింది. ఈ నెలలో పెట్టుబడులు పెట్టేందుకు యాక్సిస్ బ్రోకరేజ్ అన్ని కంపెనీల షేర్లను ఇన్వెస్టర్లకు సూచిస్తోంది. ఇందుకోసం టాప్ కంపెనీలను పిక్ చేయడంతో పాటు వాటికి టార్గెట్ ధరలను కూడా బ్రోకరేజ్ వెల్లడించింది. ఐసిఐసిఐబ్యాంకు టార్గెట్ ప్రైస్ రూ.1,150, టెక్ మహీంద్రా టార్గెట్ ధర రూ.1,300, మారుతి సుజుకి ఇండియా టార్గెట్ ధర రూ.9,760, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టార్గెట్ ధర రూ.750, దాల్మియా భారత్ టార్గెట్ ధర రూ.2,120, ఫెడరల్ బ్యాంకు టార్గెట్ ధర రూ.170గా యాక్సిస్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. యాక్సిస్ సెక్యూరిటీస్ తన ఇన్వెస్టర్ల కోసం మొత్తం 16 షేర్లను కొను గోలు కోసం సిఫార్సు చేసింది. ఇందులో వరుణ్‌బెవరేజెస్ టార్గెట్‌ధర రూ.1,500, అశోక్‌లేలాండ్ టార్గెట్‌ధర రూ.175, ఇన్ఫోసిస్ టార్గెట్‌ధర రూ.1,800, పిఎన్‌జి ఇన్‌ఫ్రా టార్గెట్ ధర రూ.390, ఐటిసి టార్గెట్ ధర రూ.377, హెల్త్ కేర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ధర రూ.330, ప్రజ్ ఇండస్ట్రీస్ టార్గెట్ ధర రూ.550, సిసిఎల్ ప్రోడక్ట్స్ టార్గెట్ ధర రూ.650, పాలిక్యాబ్ ఇండి యా టార్గెట్ ధర రూ.3,390, బజాజ్ ఫైనాన్స్ టార్గెట్ ధర రూ.7,400గా సిఫార్సు చేసింది.

# మెటాలో మరోసారి ఉద్యోగాల కోత!




**వాషింగ్టన్, మార్చి 7:** ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా మరింత మంది ఉద్యోగులను తొలగించే యోచనలో ఉన్నట్లు సమాచారం. బహుశా వచ్చే వారంలోనే సదరు ఉద్యోగులకు సమాచారాన్ని అందచేసే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. నవంబరులోనే మెటా 11వేల మందిని తొలగించిన విషయం విదితమే. భారీ ఎత్తున సిబ్బందిని తగ్గించుకునే యోచనలో మెటా ఉన్నట్లు తెలుస్తోంది. అవసరం లేని బృందాలన్నింటినీ తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఫలితంగా మరోసారి వేలాది మంది ఉద్యోగులు ఇంటిబాట పట్టకతప్పదని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మెటాకు వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గింది. దీంతో ఆర్థిక లక్ష్యాలను చేసుకోవడం కష్టతరంగా మారింది. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు అనివార్యమయ్యాయి. అందులో భాగంగానే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటోంది. మరోవైపు వర్చువల్ రియాలిటీ వేదిక మెటావర్స్‌పై మెటా భారీ ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఆర్థిక వనరులను వెచ్చిస్తోంది. దీని నుంచి ఆదాయం రాబట్టుకోవడానికి ఇంకా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత వనరులను జాగ్రత్తగా వినినియోగించుకొనేందుకు ఖర్చులను తగ్గించుకుంటోంది.

# బ్యూటీ వ్యాపారంలో రిలయన్స్ దూకుడు!

**న్యూఢిల్లీ, మార్చి 7:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ వేగంగా విస్తరిస్తోంది. అయితే అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ వ్యాపారం కుమార్తె ఇషాఅంబానీచేతికి వెళ్లిన తర్వాత గతంలో ఎన్నడూ చూడనివేగంతో దూసుకుపోతోంది. తాజాగా రిలయన్స్ రిటైల్ తన ఇ-కామర్స్ బ్యూటీ ప్లాట్‌ఫారమ్ తీరాను ప్రారంభించేందుకు సిద్ధమైంది. దీనికి తోడు త్వరలో తన ఆఫ్‌లైన్ స్టోర్లను విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి స్టోర్‌ను ముంబై నగరంలో ఏప్రిల్‌లో ఓపెన్ చేస్తోంది. రానున్న కాలంలో స్టోర్లను దేశం లోని తర నగరాలకూ విస్తరించేందుకు రిలయన్స్ గ్రూప్ సిద్ధంగా ఉంది. వీటిని 'షాప్-ఇన్-షాప్' , స్వతంత్ర ఫార్మాట్‌లలో ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ అధికారి ఒకరు వెల్లడించారు. కంపెనీ తన తీరా స్టోర్స్ ద్వారా మేకప్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, బాతింగ్, సువాసన లు, మెన్స్ బ్యూటీ, లగ్జరీ ఉత్పత్తులను అందించ నుంది. ప్రస్తుతం ప్లాట్ ఫారమ్ రిలయన్స్ ఉద్యోగులందరికీ అందుబాటులో ఉంది. అయితే త్వరలో సాధారణ ప్రజల కోసం తెరవబడుతుందని రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ వెల్లడించారు. తీరా స్టోర్‌లు వర్చువల్ ట్రై-ఆన్స్, కస్టమైజ్డ్ సిఫార్సుల వంటి అనేక సాంకేతిక సౌకర్యాలను కలిగి ఉంది. లగ్జరీ ఉత్పత్తులు తీరా రెడ్ అనే ప్రత్యేక వర్గం కింద రిటైల్ చేయబడతాయి. గత సంవత్సరం రిలయన్స్ రిటైల్ మేకప్ అండ్ పర్సనల్ కేర్ బ్రాండ్ ఇన్‌సైట్ కాస్మటిక్స్‌లో నియంత్రణ వాటాను కొనుగోలు చేసిన విషయం విదితమే.

# అకస్మాత్తుగా పనిచేయని ట్విట్టర్ లింక్స్

**వాషింగ్టన్, మార్చి 7:** సోమవారం రాత్రి ట్విట్టర్ అకస్మాత్తుగా కొన్నిగంటల పాటు నిలిచిపోయింది. ట్విట్టర్‌లో లింక్స్ పనిచేయక కొందరు ఇబ్బంది పడితే, మరికొందరికి తమ ఫీడ్‌లో ఇతరుల ట్వీట్స్ కనబడలేదు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈలోపు ట్విట్టర్ సిబ్బంది రంగంలోకి దిగడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ట్విట్టర్ ఎపిఐలో తప్పుడు ఆర్పులతో ఈ పరిస్థితి తలెత్తినట్లు ప్లాట్‌ఫార్మర్ అనే టెక్ రంగ విశ్లేషణ సంస్థ తాజాగా వెల్లడించింది. ఈ సమయంలో విధుల్లో ఒక్కరే ఇంజినీర్ ఉన్నారని, ఆయన చేసిన పొరపాటు ఫలితంగానే ట్విట్టర్ కొన్ని గంటల పాటు స్తంభించిపోయిందని పేర్కొంది. ఎపిఐ మార్పులతో ట్విట్టర్ స్తంభించిపోవడమే కాకుండా అంతర్గత వ్యవస్థల్లోనూ సమస్యలు తలెత్తినట్లు సమాచారం. దీంతో ఇతర విభాగాల్లోని ఇంజినీర్లు రంగంలోకి పరిస్థితిని చక్కదిద్దారు. ఘటనపై ఎలాన్ మస్క్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా ఈ విషయమై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎపిఐ కోడ్‌మొత్తం టచ్ చేసే కుప్పకూలేలా తయారైందని వ్యాఖ్యానించారు. కోడ్ మొత్తాన్ని మార్చాల్సి వస్తుందేమోనని కూడా అనుమానం వ్యక్తం చేశారు. ఖర్చుల తగ్గింపు పేరిట మస్క్ ట్విట్టర్‌లో ఉద్యోగుల తొలగింపునకు దిగాక సాంకేతిక సమస్యలు పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు.



G20 భారత్ 2023 INDIA

Har Payment Digital

"డిజిటల్ చెల్లింపులు సులభమైనవి ఎవరైనా... ఇంకా ఎవరిచేతనైనా వాడవచ్చు!"



ఆర్‌బిఐ అంటుంది... డిజిటల్ చెల్లింపు చేయండి, ఇతరులకు కూడా నేర్పించండి!

- తక్షణ హెచ్చరికలు పొందేందుకు మీ మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్‌ని మీ బ్యాంక్‌లో రిజిష్టర్ చేసుకోండి
- ముఖ్యమైన బ్యాంకింగ్ డేటాని మొబైల్, ఇమెయిల్ ఇంకా వాలెట్‌లలో దాచకండి
- బ్యాంకింగ్ పాస్‌వర్డ్ మరియు పిన్‌ని తరుచుగా మార్చుతూ ఉండండి
- మీ డిబిట్/క్రెడిట్ కార్డ్‌లు ఒకవేళ దొంగిలించబడిన లేదా పోగుట్టుకున్న వెంటనే బ్లాక్ చేయండి

#HarPaymentDigital

మరిన్ని వివరాల కొరకు, www.rbi.org.in సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.in కి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

డిజిసేస్తం, డిజిటల్ చెల్లింపు సంబంధిత సమాచారానికి ఆటోమేటెడ్ ప్రతిస్పందనల కోసం 24/7 హెల్ప్‌లైన్: టోల్-ఫ్రీ నంబర్: 1800-891-3333; షార్ట్ కోడ్: 14431; వెబ్‌సైట్: www.digisaathi.info

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.